302648

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd. No. H: 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO పంపుటం 53, సంచిక 311

విజయవాడ మంగళవారం 14-2 1967 THE ANDHRA PATRIKA MORNING ** 6 పుటలు: 12 పైసలు

ఆంధ్రపత్రిక చందా వివరాలు

			విమానం ద్వారా
దినపత్రిక	0—12	—	0—16
ఆదివారం సంచిక	0—15	—	0—20
	పోస్టుద్వారా	—	ఏజెంటుద్వారా
1 సంవత్సరము	51—00	—	44—00
6 నెలలు	25—50	—	22—00
3 నెలలు	12—75	—	11 00
1 నెల	4—25	—	3—75

గమనిక :— మనీ ఆర్డర్ ఏజెంటు పద్దు చందాలు ముందుగా చెల్లించువారికి పైగేటు పరించును.

అందరు సంతోషముగా ప్రశంసిస్తున్నారు!
సర్వసంహారలేహ్యం — ఇనుమడించునట్లు కొత్త బలమునుతమరింపజేయుటకు బలమును కర్మశక్తిని, ధాతువృద్ధిని కలిగించును. 1 డబ్బా 4-50
రోజా పుష్పలేహ్యం — ఆడవారికు గర్భవాయువు, తుల్యబుద్ధికును పొరిదీని కాలమరచకను తప్పక కలిగించును. 1 డబ్బా 1-75
గంధకరసాయనం — ఉత్తమస్థితిని తయారు చేయబడినది. దీనియందు అనేకమైన పరిశోధనల ఫలితములు మనకు లభించుచున్నవి. 1 డబ్బా 3-50
అన్నిటికి సాధారణ అనేకము - పథ్యపాలన ఉచితము. ప్రత్యేకించి పోస్టు పంపబడును.
ఏ.కె.ఏ. అండుకో ఆయుర్వేద సమాజం పిందేపి :: నెల్లూరుజిల్లా.

దేశరక్షణ, సుస్థిర ప్రభుత్వ స్థాపనకై కాంగ్రెసుకే ఓటు

ఓటర్లకు శ్రీ కామరాజ్ విజ్ఞప్తి

మద్రాసు, ఫిబ్రవరి 13

పరస్పర విరుద్ధమైన ఆశయాలు, అభిప్రాయాలు గల ప్రతిపక్షాలు సుస్థిర ప్రభుత్వాన్ని ఏర్పరచటం అసాధ్యం అందుచేతనే దేశపురోగతి కొనసాగటానికై, ప్రజల జీవనప్రమాణం అభివృద్ధి చేయటానికై ప్రజలు కాంగ్రెసును బలపర్చాలి అని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నేడు ఆస్పత్రిలో తమ శయ్య నుండి ఒక సందేశంలో ఉద్బోధించారు

ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఉండగా ఫిబ్రవరి 8వ కారు ప్రమాదం జరిగి శ్రీ కామరాజుకు పెదవిపైనా, మోకాలిపైనా గాయాలు తగిలాయి. ఆయన ఇప్పుడు మద్రాసు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్సపొందుతున్నారు.

ప్రస్తుత క్లిష్టస్థితిలో కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ సుస్థిర ప్రభుత్వాలుఏర్పాటు కావాలి. అప్పుడే ప్రజలకు రక్షణ ఇవ్వటమనే ప్రధానాంశాన్నినిర్వహించటానికిలోకులకుసాధ్యమవుతుందని కాంగ్రెసు అధ్యక్షుడు తమ సందేశంలో పేర్కొన్నారు.

సందేశం పూర్తి పాఠం

శ్రీ కామరాజ సందేశం పూర్తి పాఠం ఇది: "ఏమ్మలందరికి, ముఖ్యంగా మద్రాసు నివాసులకు వ్యక్తిగతంగా కనుకుని కాంగ్రెసుకే మీ పవిత్రమైన వోట్లు వేయవలసినదిగా అభ్యర్థించాలని నేను ఎంతో ఆదుర్దాతో ఉన్నాను. అయితే దురదృష్టవశాత్తు ఒక చిన్న ప్రమాదంలో చిక్కుకొన్నందున నేను ఆ విధంగా చేయలేకపోతున్నాను. అందుచేత నేను మీకు ఈ విజ్ఞప్తి చేస్తున్నాను.

"దేశంలో సుస్థిర ప్రభుత్వం కొనసాగటం ఎంతో అవసరం. రాగల ఎన్నికలలో ఈ విషయం మనసులో పెట్టుకుని వోటు చేయవలసినదిగా నేను కోరుతున్నాను. దిశ పరిపాలనను రాష్ట్రపతి స్వీకరించి పరిపాలన జరిపితే ఇక దేశ లో ఎన్నికలే అవసరం. ఎన్నికలలో ఏ ఒక్క పక్షానికి మెజారిటీ లభ్యంకాక, రాష్ట్రపతి పరిపాలనే ఏర్పడితే దేశములో ప్రజాస్వామ్యం వోడిపోయినట్లే భావించవచ్చు. అయితే మన భవిష్యత్తు ఆలోచనా?'

"మూడు ఎన్నికల ఫలితంగా దేశంలో ప్రజాస్వామ్య ప్రభుత్వం బాగా వేళ్లుతన్నుకు పోయింది. ప్రజాస్వామ్య పద్ధతులద్వారా ఎన్నికలలో తాము నెగ్గలేమని ప్రతిపక్షాలు భావిస్తున్నాయి. అందుచేతనే ప్రజాస్వామ్య సిద్ధాంతాన్ని ప్రజలు మరిపింపజేయాలని వారు కోరుతున్నారు. అదే బాటలోనే చెబుతున్నారు"

"ప్రస్తుత పరిస్థితిలో కేంద్రంలోను రాష్ట్రాలలోను సుస్థిర ప్రభుత్వాలు ఏర్పడటం అతి ముఖ్యం. అప్పుడే దేశ రక్షణ, ప్రజా రక్షణవంటి ప్రాథమిక కార్యక్రమాలు నిర్వహించేందుకు వీలుకలుగుతుంది. పరస్పరవిరుద్ధమైన ఆశయాలు, సిద్ధాంతాలుకల పక్షాలు సుస్థిర ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయటం అసంభవం"

"ఈ పరిస్థితిని గమనించి మీరు కాంగ్రెసుకు వోటుచేసి తద్వారా దేశంలో సుస్థిర ప్రభుత్వము ఏర్పాటుకలిగేటానికి తోడ్పడవలసినదని మీకు విజ్ఞప్తి చేస్తున్నాను. తమిళనాడుకు సంబంధించినంతవరకు 15 సంవత్సరాలుగా మనకు సుస్థిరప్రభుత్వము ఉన్నది. అందుచేతనే సమాజం విద్య, పారిశ్రామిక వ్యవసాయం విద్యుత్, అతితర రంగాలలో పురోగతి సాధించాము"

"అందుచేత సుస్థిర ప్రభుత్వస్థాపనకు పురోగతి కొనసాగటానికి కాంగ్రెసునే వోటు వేయాలని నేను మరొకసారి మీకు విజ్ఞప్తి చేస్తున్నాను"

ఢిల్లీ నుంచి శ్రీ కామరాజ తమ సందేశం పంపారు.

'కాంగ్రెస్ కేవోటు:' గ్రామఫోన్ రికార్డులు బ్లాక్ మార్కెట్

భోపాల్, ఫిబ్రవరి 13 'కాంగ్రెస్ కేవోట్‌దే' అన్న గ్రామఫోన్ రికార్డులను ఇండోర్‌లోని వర్తకులు బ్లాక్ మార్కెట్‌లో విక్రయిస్తున్నారు.

శంకర్, జైకిషన్లు సంగీతం సమకూర్చగా, మహమ్మదు రఫీపాడిన ఈ పాటగల రికార్డు అసలు వెల అయిదు రూపాయలు కాగా, బ్లాక్‌మార్కెటులో 16 రూపాయలకు అమ్ముతున్నారు.

కాంగ్రెసు పరిపాలనలో బ్లాక్ మార్కెటు సర్వసామాన్యమే కాబట్టి కాంగ్రెసుకు వోటు చేయవద్దని ప్రతిపక్ష నాయకులు ప్రచారం చేస్తున్నారు. (యు. ఎన్. ఐ.)

ఎన్నికలకు పోలీసు వైర్లెస్

దేశీయాంగశాఖ అనుమతి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13 : తేలంతపాలా శాఖ ఏర్పాట్లు లేచోట, పోలీస్ వైర్లెస్‌ను ఎన్నికలకు ఉపయోగించేందుకు దేశీయాంగ శాఖ అనుమతి ఇచ్చింది.

ఎన్నికల వార్తలను త్వరగా అందజేయడానికి తంతి తపాలాశాఖ కొన్ని ప్రత్యేక ఏర్పాట్లు చేసింది.

శ్రీ మధులిమాయేపై దౌర్జన్యం

ప్రధాని ఇందిర ఖండన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13 : ఎస్. ఎస్. పి. నాయకుడు శ్రీ మధులిమాయేపై దాడి చేసి హత్య చేసేందుకు నేడు మాంగీర్‌లో జరిగిన సంఘటనను ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నిశితంగా ఖండించారు.

ప్రధాన మంత్రి ఒక ప్రకటనలో ఇలా తెలియజేశారు:—

"శ్రీ మధులిమాయేపై దాడి జరగడం పట్ల నేనెంతో విచారిస్తున్నాను. హింసాత్మక చర్యలు ప్రజాస్వామ్యానికి పూర్తిగా విరుద్ధం శ్రీ లిమాయే త్వరగా కోలుకుంటారని నమ్ముతున్నాను."

——:o:——

ప్రధానమంత్రి ఆరోగ్యం: రాష్ట్రపతి పరామర్శ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13 : రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నేడు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి గృహానికి వెళ్లి ఆమె ఆరోగ్యాన్ని పరామర్శించారు.

సిక్కిం మహారాణి కూడా నేడు ప్రధాని ఆరోగ్యాన్ని పరామర్శించారు.

విన్న వెల్లింగ్టన్ వర్కింగ్ హోం నుంచి విడుదలై ఇంటికి తిరిగి వచ్చిన శ్రీమతి ఇందిరాగాంధి నేడుపూర్తి విశ్రాంతి తీసుకున్నారు. అయినా ముఖ్యమైన ప్రభుత్వ కార్యకలాపాలను కూడా చూచారు.

మధులిమాయేపై హత్యాప్రయత్నం

మాంఘీర్‌లోసంఘటన;తీవ్రంగాగాయాలు

పాట్నా, ఫిబ్రవరి 13

పార్లమెంటు సభ్యుడు శ్రీ మధులిమాయే (ఎస్. ఎస్. పి.) ప్రయాణం చేస్తున్న జీపును కొంతమంది సాయుధ వ్యక్తులు ఆపుచేసి, ఆయనను లాఠీలతోను, బళ్లేములతోను ఎదుర్కొన్నారు ఇందువల్ల శ్రీ లిమాయే, ఆయనతో ఉన్న ఏలుగురు తీవ్రంగా గాయపడ్డారు.

శ్రీ మధులిమాయే మాంఘీర్ పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నారు. శ్రీ లిమాయే ఎన్నికల ప్రచారం నిమిత్తం నేడు తుండగా ఆయనతో గ్రైవర్‌తో మరో ఏలుగురు కూడా వున్నారు. వీరి జీపు మాంఘీర్ జిల్లాలోని అలీనగర్ గ్రామం దగ్గర ఆగింది. శ్రీ లిమాయే సభలో మాట్లాడుతుండగా, కొంతమంది సాయుధ వ్యక్తులు జీపును ఆపుచేసి లాఠీలతోను బళ్లేములతోను ఎదుర్కొన్నారు. అందువల్ల శ్రీ లిమాయే తీవ్రంగా గాయపడ్డారు.

శ్రీ లిమాయేను మాంఘీర్ సదర్ ఆసుపత్రిలో చేర్చారు.

శ్రీ లిమాయే పి. టి. ఐ. విలేకరితో మాట్లాడుతూ, ఆ చర్య ముందుగా ఆలోచించి చేసినదేనని, తమపై హత్యా ప్రయత్నం జరిగిందని ఒకరోజు ముందు తమను హెచ్చరించారని అన్నారు. సరిగ్గా ఆ సమయంలో కొంత మంది స్థానిక ప్రజలు వచ్చి, తమను కాపాడి, ప్రథమ చికిత్స చేశారన్నారు.

శ్రీ లిమాయేకు కుడిచేతి మీద, నుదురు పైన గాయాలు తగిలాయి. కుడిచెవికి సరిగా క్రింద కూడా గాయమైంది.

శ్రీ లిమాయే పరిస్థితి ప్రమాదకరంగా లేదని వారుమమ్మరి పరీక్షించిన వైద్యులుచెప్పారు.

ఈ సంఘటనపై శ్రీ లిమాయే పద్ద పోలీసులు వాంగ్మూలాన్ని తీసుకున్నారు.

శ్రీ లిమాయే పై దాడి విషయంపట్టణంలో వ్యాపించగానే, అనేక వేలమంది ఆసుపత్రి ఆవరణలో గుమి కూడారు, పట్టణంలో పరిస్థితి ఉద్రేక పూరితమైంది. మాంఘీర్ పట్టణంలో పోలీసు కాపలాను కట్టుదిట్టం చేశారు.

ఈ హత్యాప్రయత్నం వెనుక ఉన్న శక్తులు తమకు తెలుసునని, కాని ఈ విషయంపై తాము కోర్టుకు వెళ్ళదలచుకోలేదని కూడా శ్రీ లిమాయే తెలిపారు.

గదిలోకొన్ని అడుగులు నడిచారు. అప్పుడు ఆయన మోకాలికి కట్టు ఉన్నది.

తాము వోటు వేయ నాకి విరుదునగర్‌కు వెళ్లటంలేదని ఆయన పి.టి.ఐ. విలేకరికి తెలియజేశారు. విరుద్ధనగర్‌లో 15వ తేదీన పోలింగ్ జరుగుతుంది.

కేరళ, బొంబాయికూడా తాము వెళ్లడం లేదనీ, డాక్టర్లు అనుమతిస్తే పటనాకైనా వెళ్లగలమనీ, శ్రీ కామరాజ చెప్పారు. మరు రోజే 21వ తేదీన పోలింగ్ జరుగుతుంది.

మద్రాసు గవర్నరు శ్రీ ఉజ్జాల్‌సింగ్ శ్రీ కామరాజును ఆయన స్వగృహంలో కలుసుకొని ఆయన ఆరోగ్యం గురించి వాకబు చేశారు.



వివిధ పార్టీల ఎన్నికల చిహ్నాలు

కేంద్ర ఎన్నికల సంఘం ఈసారి ఎన్నికలకు గాను 23 ఎన్నికల చిహ్నాలను నిర్ణయించింది. ఇందులో 16 చిహ్నాలను నిర్దిష్టమైన రాజకీయ పార్టీలకు కేటాయించారు. మిగిలిన ఏడు చిహ్నాలను ఇండిపెండెంట్లకు కేటాయించారు.

అఖిలభారతపార్టీలుగా పరిగణన పొందిన ఎనిమిది పార్టీలకు ఈ క్రింది గుర్తులను కేటాయించారు.

1. కాంగ్రెసు— కాడి, జోడెద్దులు, 2. భారత కమ్యూనిస్టుపార్టీ — కంకి, కొడవలి. 3. భారత కమ్యూనిస్టుపార్టీ (మార్క్సిస్టు)— సుత్తి— కొడవలి, నక్షత్రం, 4. స్వతంత్రపార్టీ— నక్షత్రం, 5. భారతీయ జనసంఘం — దీపం, 6. ప్రజా సోషలిస్టు పార్టీ — గుడిసె, 7. సంయుక్త సోషలిస్టు పార్టీ—చెట్టు. 8. రిపబ్లికన్ పార్టీ—ఏనుగు.

రాష్ట్ర స్థాయిగా పార్టీలుగా గుర్తించబడిన వాటి 9 గుర్తులను రిజర్వుచేశారు. (ఉదా మద్రాసులో ద్రవిడ మున్నేట్ర కజగం— ఉదయిస్తున్న సూర్యుడు, కేరళలో ముస్లిం లీగ్—నిచ్చెన, పంజాబ్‌లో శిరోమణి అకాలీదల్ — (ఫతేసింగ్ వర్గం) — తాసు) మహారాష్ట్రలో రాష్ట్ర స్థాయిగా పార్టీలు ఏవీ లేనందువల్ల ఈ గుర్తులను ఇండిపెండెంట్ అభ్యర్థులకు కేటాయించారు. ఇండిపెండెంట్‌లకు కేటాయించిన గుర్తులు ఇవి: 1. నిచ్చెన, 2. గుర్రం, 3. ఉదయిస్తున్న సూర్యుడు. 4. బండి, 5. పాన్పు, 6. సింహం, 7. పుస్తకం, 8. తాసు, 9. నాగలి.

కాంగ్రెసును బలపరచండి

క్రైస్తవులకు లూథరన్ చర్చి అధ్యక్షుని విజ్ఞప్తి

గుంటూరు, ఫిబ్రవరి 13 : ఆంధ్రభారత జెలికల్‌లూథరన్‌చర్చి (గుంటూరు) అధ్యక్షుడు శ్రీ కె. దేవసహాయం ఒక ప్రకటన చేస్తూ రాస్తూ, ఎన్నికలలో కాంగ్రెసును బలపరచవలసిందిగా క్రైస్తవుల కందరికీ విజ్ఞప్తి చేశారు.

స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి కూడా క్రైస్తవ జనాభా కాంగ్రెసును బలపరుస్తూ వస్తున్నదనీ, ఈ సారి కూడా ఆయా నియోజక వర్గాలలో కాంగ్రెసు అభ్యర్థులను బలపరచాలనీ, ఆంధ్రభారతజెలికల్‌లూథరన్ చర్చి సభ్యులు 3 లక్షల మంది ఇతర పౌర క్రైస్తవులు తమవిజ్ఞప్తిని మన్నించాలనీ ఆయన తన ప్రకటనలో కోరారు.

——:o:——

నంబూద్రిపాద్‌కు కారు ప్రమాదం

అలెప్పీ, ఫిబ్రవరి 13 : అతివాద కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్ ప్రయాణం చేస్తున్న కారు ఇక్కడకు 25 మైళ్ల దూరంలో ఉన్న ఎజవుప్పు వద్ద మొన్న శనివారం నాడు ఒక విద్యుత్ స్తంభంతో ఢీకొన్న ఫలితంగా శ్రీ నంబూద్రిపాద్ నుదుటికి గాయాలు తగిలాయి.

కళ్లజోడు తునకలై పోయింది. ఈమధ్య చారం వేడెక్కడకు ఆలస్యంగా చేరింది.

అలెప్పీ జిల్లాలో తన ఎన్నికల పర్యటనలో ఈ సంఘటన జరిగినందువల్ల విరమించుకుని శ్రీ నంబూద్రిపాద్ మళ్లీ కారులో ఎర్నాకులం వెళ్లారు. ఆయనకు స్థానిక ప్రజలు ప్రథమ చికిత్స చేశారు. గాయపడిన కారు డ్రైవరును ఆసుపత్రిలో చేర్చారు.

——:o:——

ప్రధానికి తగిలిన రాయి

భువనేశ్వర్, ఫిబ్రవరి 13 : ప్రధాన మంత్రికి ఇటీవల యిక్కడ ఒక బహిరంగ సభలో తగిలినరాయి ఇదేనని అనేక బహిరంగ సభలలో భువనేశ్వర్‌నుంచి లోక్‌సభకు పోటీ చేస్తున్న కాంగ్రెసు అభ్యర్థి శ్రీ చింతామణి పాణిగ్రాహి ఒక రాయిని ప్రదర్శిస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో తొలిరోజుపోలింగ్: కొన్నికీలకనియోజకవర్గాలవివరాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 13:

1967 ఫిబ్రవరి 15వ తేదీన ఆంధ్రప్రదేశ్‌లో 111 శాసన సభ నియోజకవర్గాలలోను 16 పార్లమెంటరీ నియోజకవర్గాలలోను పోలింగ్ జరుగుతుంది. రాష్ట్రంలోని ప్రస్తుతం రాజకీయ పరిస్థితిని దృష్టిలోకి తీసుకొన్నట్లయితే, ఆనాటి పోలింగ్‌కు ఎంతో ప్రాముఖ్యం వున్నదని చెప్పక తప్పదు. ఎందుచేత నంటే ఇటు రాష్ట్ర కాంగ్రెసులోని ఉభయ పక్షాల వారు అటు ప్రతిపక్షాలవారు వేటినిట్లయితే తమప్రతిష్ఠకు సంబంధించిన స్థానాలుగా భావిస్తున్నారో ఆస్థానాలలో చాలా వాటికి ఫిబ్రవరి 15న పోలింగ్ జరుగుతోంది.

16 పార్లమెంటరీ నియోజక వర్గాలలో మొత్తం 68 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. ఇందులో అధిక సంఖ్యాకులు ఇండిపెండెంట్లు వారు మొత్తం 25 మంది. వున్నారు. కాంగ్రెస్ అభ్యర్థులు 16 మంది స్వతంత్ర పార్టీ అభ్యర్థులు ఏడుగురు, రిపబ్లికన్ పార్టీ అభ్యర్థులు ఇద్దరు, ఎస్. ఎస్. పి. అభ్యర్థులు ఇద్దరు. మితవాద కమ్యూనిస్టు అభ్యర్థులు ఎనమండుగురు, అతివాద కమ్యూనిస్టు అభ్యర్థులు ఆరుగురు, జనసంఘం అభ్యర్థులు ఇద్దరు వున్నారు.

షెడ్యూల్డు తరగతులకు కేటాయించిన హన్మకొండ పార్లమెంటరీ నియోజకవర్గంలో మాత్రం కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ బద్దిక సత్యనారాయణకు స్వతంత్ర పార్టీ అభ్యర్థి శ్రీ విశ్వనరాయి నరసింహారావుకు మధ్య ముఖాముఖి పోటీ వున్నది.

కామారెడ్డి పార్లమెంటరీ నియోజక వర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ రేచాల దశరథరామిరెడ్డికి, స్వతంత్ర పార్టీ అభ్యర్థి శ్రీ దివికొండయ్య నాయుడికి, ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ బిన్నూ పుహబూబ్‌ఖానికు మధ్య త్రిముఖ మైన పోటీ ఏర్పడింది. హైదరాబాద్ లోక్ సభ నియోజకవర్గంలోనూ కాంగ్రెస్ అభ్యర్థులు శ్రీ జి. ఎస్. మెల్కోటే, ఇండిపెండెంట్ అభ్యర్థులు శ్రీ అహ్మద్‌హుస్సేన్, శ్రీ వి. రామచంద్రరావుల మధ్య ముక్కోణపు పోటీ సంభవించింది.

పోతే ఈ 16 లోక్ సభ సీట్లలో హిందూపూర్, కర్నూలు, అనంతపురం, ఒంగోలు, సీట్లు పార్టీల ప్రతిష్ఠలకు సంబంధించి పట్టేవి. హిందూపురంలో కేంద్ర రవాణా పనుల నిమ్నాయకుడు శాఖామంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, స్వతంత్ర పార్టీ ప్రముఖుడు శ్రీ కె. వి. శ్రీనివాసరెడ్డి ఇండిపెండెంటు అభ్యర్థులు శ్రీ కె. ఎరుకలప్ప, శ్రీ జి. ఎస్. కృష్ణారావు పోటీ చేస్తున్నారు.

కర్నూలులో కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య, స్వతంత్ర పార్టీ ప్రముఖుడు శ్రీ గాడి లింగన్నగౌడ్, ఇండిపెండెంటు శ్రీ అబ్దుల్‌హమీద్, శ్రీ బి. శేషయ్య పోటీ చేస్తున్నారు. అనంతపురంలో శ్రీ బి. ఎస్. మూర్తి (కాంగ్రెస్) శ్రీ దేవదానం (మితవాద కమ్యూనిస్టు) శ్రీ కాలేటి మోహన్‌రావు (అతివాద కమ్యూనిస్టు) శ్రీ బి. వి. రమణయ్య (రిపబ్లికన్) పోటీ చేస్తున్నారు.

ఒంగోలు లోక్‌సభ సీటుకు ప్రముఖ సినిమా నటుడు శ్రీ కొంగర జగ్గయ్య (కాంగ్రెస్) అతివాద కమ్యూనిస్టునాయకుడు శ్రీ మాదల నారాయణస్వామి, శ్రీ జాగర్లమూడి లక్ష్మీ నారాయణచౌదరి (మితవాద కమ్యూనిస్టు) శ్రీ మల్లాది వెంకట రామమూర్తి (ఇండిపెండెంటు), పోటీ చేస్తున్నారు.

భద్రాచలం లోక్‌సభ సీటుకు అయిదుగురు రాజంపేటసీటుకు పల్లురు, నగర్ కర్నూలు సీటుకు పలుగురు, పిఠాపురం సీటుకు ఆరుగురు మెదక్‌సీటుకు ఏడుగురు, కరీంనగర్ సీటుకు అయిదుగురు, ఖమ్మం సీటుకు పలు

(మిగతా 5 వ పేజీలో)

ఓటర్ల సంఖ్య

ఫిబ్రవరి 15న మొత్తం 80,963,18 మంది ఓటర్లు పోలింగ్‌లో పాల్గొంటారు.

జంట నగరాలలో కాంగ్రెసుకు గడ్డుస్థితి

అయినా మెజారిటీ సీట్లు రావడం తథ్యమని పరిశీలకుల అంచనా

హైదరాబాద్, ఫిబ్రవరి 13 జంట నగరాల రాజకీయ చరిత్రలో కాంగ్రెసు మొదటిసారిగా ఈ ఎన్నికలలో కొంత గడ్డు పరిస్థితిని ఎదుర్కొనవలసివస్తున్నది.

ఇంతవరకు జరిగిన మూడు ఎన్నికల్లోను ఒకటి, రెండు నియోజక వర్గాలు తప్పించి కాంగ్రెసు సులభంగా జయం సంపాదించగల్గింది.

ఎన్నికలలో కొన్ని ఎటూ నిర్ధారించుటకు వీలులేని విషయాలు ఉన్న జంట నగరాలలో కాంగ్రెసు ఆత్యధిక స్థానాలను గెల్చుకో గలదని తేలికగా చెప్పవచ్చును.

పోటరులలో ఎన్నికలంటే ఉత్సాహం లేకపోవటం వివిధ రాజకీయ పక్షాలకు విరుత్సాహ కారణంగా ఉంది.

రవాణామంత్రి, శ్రీ బి. వి. గురుమూర్తి హైదరాబాద్ నియోజక వర్గంలో చతుర్కోణపు పోటీ ఎదుర్కొంటున్నారు. కొంత కష్టం మీద అయినా శ్రీ గురుమూర్తి ఎన్నిక కాగలరని తెల స్తోంది.

వార్మిపార్ నియోజక వర్గం నుంచిపోటీ చేస్తున్న రాష్ట్ర హోం మంత్రి శ్రీ మీర్ అహ్మదాలీఖాన్ నల్గురు ప్రత్యర్థులతో పోటీలో ఉన్నారు. కాని, ముఖ్యంగా చెప్పదగిన పోటీ, హోం మంత్రి, జనసంఘం అభ్యర్థి శ్రీ చాగన్‌లాల్ మేఘులాల్‌కు, సోషలిస్టు నాయకుడు శ్రీ ఎస్. ఎస్. ఒరైసీకిమధ్య జరుగుతోంది. వీరి పోటీలో ఫలితం ఎలా ఉండబోయేదీ

(మిగతా 2 వ పేజీలో)

నేడే ఆవిష్కరణోత్సవము

యువ సందేశ్

యువజనుల ఉజ్జ్వల జాతీయ వారపత్రిక

ప్రథమ సంచిక ఆవిష్కరణోత్సవమును కేంద్ర జల విద్యుచ్ఛక్తి శాఖామాత్యులు గౌ॥ Dr కె. ఎల్. రావుగారు ది. 14-2 1967 సా. 7 గంటలకు విజయవాడ, సత్యనారాయణపురంలోని మా కార్యాలయమునందు ప్రథమ సంచిక ఆవిష్కరింపబడునని తెలుపుటకు సంతసించుచున్నాము.

పురాణపండ రంగనాథ్, కుమారి ఉషా, శీతంరాజు కథలతో, పెద్దిరాజు, రామారావు, భాస్కర, స్వర్ణాంబల గేయములతోనూ, "ఎన్నికల సందడిలో— యువకుల పాత్ర", రసాయనిక ఎరువులు— కొకన రైతులకుఅందజేయబడుచున్నవి? అనే వ్యాసములతోనూ, చిరుగూమిళ్ల, శ్రీబాబుల కార్టూనులతో చక్కగా మీరు రంగుల ముఖచిత్రంతో వెలువడనున్నది.

—: చందా వివరములు :—

సాలు చందా రు.19—00 6 నెలలు రు. 10—00 విడి ప్రతి 35 పై.

అన్ని ముఖ్య కేంద్రములలోనూ ధరావతు కట్టగల ఏజంట్లు కావలయును.

వివరములకు వ్రాయండి.

యువ సందేశ్ కార్యాలయము,

సత్యనారాయణపురం, విజయవాడ— 3

VIJAYA

విజ్ఞప్తి

రాజోలు ఎన్నికలలో ఒంగోలు పార్లమెంటరీ నియోజకవర్గము నుండి ప్రముఖ సినిమా నటులు శ్రీ కొంగర జగ్గయ్య గారు లోకసభకు పోటీ చేస్తున్న సంగతి మీ అందరికి తెలిసిందే! భారతదేశంలో ప్రత్యక్ష ఎన్నికలలో లోకసభకు పోటీ చేస్తున్న మొట్టమొదటి సినిమా వ్యక్తి జగ్గయ్యగారు - అన్ని అర్హతలూ వున్నవారు. కాబట్టి - ఒంగోలు పార్లమెంటరీ నియోజకవర్గానికి చెందిన - ఒంగోలు...సంతనూతలపాడు. అద్దంకి...పరుచూరు...చీరాల...బాపట్లు...పొన్నూరు శాసన సభానియోజకవర్గాలలోని వోటరు మహాశయులందరూ ఆయా అసెంబ్లీ అభ్యర్థులతోపాటు తమ పార్లమెంటు వోట్లన్నీ శ్రీ జగ్గయ్య గారికే ఇచ్చి - వారికి అఖండ విజయం చేకూర్చాలని మీకు వినయపూర్వకంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

అక్కినేని నాగేశ్వరరావు



మెడికల్ రిజిస్ట్రేషన్

హోమియోపతిక్ డాక్టర్లుగా రిజిస్ట్రేషనుకై హిందీ లేక ఇంగ్లీషులో మాకు వ్రాయండి
Board of Homeopathic Practitioners Punjab. Fazilka (Punjab)

ఏజెంట్లు కావలెను

ఈ క్రింది పూళ్ళలో ఆంధ్రపత్రికకు పత్రికవారపత్రిక మరియు భారతుల వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు న్యూస్ వెండర్లు కావలెను.

పూళ్ళు :		జిల్లా :
యర్రుపాలెం	—	పశ్చిమగోదావరి
ఆలేరు	—	నల్గొండ
నార్కెట్‌పల్లి	—	నల్గొండ
పర్నిక్రాసింగ్	—	నిజామాబాదు

మేనేజరు, ఆంధ్రపత్రిక

మెషినరీ

మీఅవసరములన్నింటికి మిక్కిలి న్యాయమైన ధరలలో ప్రింటింగు మెషినరీ మరియు సంక్రిప్టర్లర్ కాంపోషిషన్ (వజరం) పొందుటకు హెచ్. ఎమ్.సి. వారితో సంప్రదించండి. హిందూస్థాన్ మెషీన్ క్రాఫ్ట్, 159/160, మూర్ స్ట్రీట్, మద్రాసు—1.

తణుకు పంచాయితి

ప్రకటన

పశ్చిమ గోదావరిజిల్లా తణుకు పంచాయితీ పరిధిలో నదరు పంచాయితీ క్షేత్రం అవరణలో గల షెడ్డురూములలో 1—4—1967 నేటి నుండి 3నెం. రములు వ్యాపారములు చేసుకోవుటకు 23—2—1967 నేటి లక్ష్మీవారం ఉ12.00గంటలకువంచాయితీకార్యాలయంలో నదరు పంచాయితీ స్పెషలాఫీసరువారిచేగాని వారి అనుమతిపొందిన మరియొకరిచేగాని బహిరంగముగా వేలం వేయబడును. గత పాట షరతులకు లోబడి వలయువారు పాటలో పాల్గొనవచ్చును. వివరములు ఆఫీసువందు పని చేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

(సం) మంతెన పుల్లంరాజు
స్పెషలాఫీసరు,
పంచాయితీకార్యాలయం, తణుకు, 9.2.67.

పుత్తూరు గ్రామ పంచాయితీ—టెండరునోటీసు

Roc No 106/67

పుత్తూరు గ్రామపంచాయితీవంతుల క్రింద మదపాలించిన సమలు చేయుటకు సీలువేసిన టెండర్లు 22—2—67 తేది ఉదయం 11 గంటలకు తీసుకొనబడును. అదే రోజున మధ్యాహ్నం 3½ గంటలకు తెరువబడును. పరాలములోనిది, దరావత్తులేని టెండర్లు అంగీకరించబడవు. మరియు పీల్చిన కవరులపై ఏ పనికి టెండరు వేయునది ఏవరు వేయునది వ్రాయవలెను.

1. ధర్మరాజుల గుడివీధికి సిమెంటు కాలువ పడమటి వైపు కట్టుట. రూ. 1720 రూ. 86
2. పాకలపేట వీధికి సిమెంటు కాలువ దక్షిణ వైపు కట్టుట. రూ. 3000 రూ. 150
3. అనంభట్టు రోడ్డు వీధికి సిమెంటు కాలువ తూర్పు వైపు కట్టుట. రూ. 5000 రూ. 250
4. గుండ్లపుత్తూరు వీధికి సిమెంటు కాలువ ఉత్తరవైపున కట్టుటకు. రూ. 2700 రూ. 135
5. తాటితోప వీధికి సిమెంటు కాలువ ఉత్తర వైపున కట్టుటకు. రూ. 3450 రూ. 177½
6. తాటితోప వీధికి సిమెంటు కాలువ దక్షిణ వైపున కట్టుటకు రూ. 3400 రూ. 177½
7. తిరువతి—అరకోణం రోడ్డుపందు పడమటి వైపున పోలీసుస్టేషన్ వద్దనుండి రామారావు కాలి రోడ్డు వరకు సిమెంటు డ్రయిను కట్టుటకు. రూ. 4800 రూ. 240
8. ఆఫీసు బిల్డింగు వద్దలమును లెవలుచేయుట. రూ. 1000 రూ. 50
9. బలజీపండు వీధికి సిమెంటు డ్రయిన్ ఉత్తర వైపున కాలువ కట్టుట. రూ. 980 రూ. 49
10. క్రొత్తవీధినుండి అనంభట్టు రోడ్డువరకు రోడ్డు వేయుటకు. రూ. 870 రూ. 4½

షరాతు : మిగత వివరములు ఆఫీసు పనివేళలందు తెలుసుకొనవచ్చును.
స్థలము: పుత్తూరు,
తేది 9—2—1967
సి. నారాయ్యా
కార్యనిర్వాహణాధికారి, పుత్తూరు

ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చరల్ యూనివర్శిటి

క్యాంపు ఆఫీసు "దిల్ కుష్", హైదరాబాద్

టెండరు నోటీసు No 14/APAU UE/41 Dt 4—2—67

ఈ క్రింది పనులు చేయుటకై భారీ భవనముల నిర్మాణపు పనులు అనుభవం కలిగియుండి భారతప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, లేక ఇతర రాష్ట్రప్రభుత్వములు, భారత రైల్వేలు లేక ఎం.ఇ.ఎస్. వారు ఆమోదించిన కంట్రాక్టర్ల పట్టులో తమ పేర్లు కలిగియున్న సుస్థిరులైన కంట్రాక్టర్లనుండి, నిర్ణీతఫారములో, సీలువేసిన టెండర్లు యూనివర్శిటీ ఇంజనీరువారిచే కోరడమైనది. ఈ టెండర్లను 'దిల్‌కుష్', సోమాజిగూడ, హైదరాబాద్—4 నందలి యూనివర్శిటీ ఇంజనీరువారి ఆఫీసునకు 27—2—1967తేదీన, సా. 3 గంటలకు లేక అంతకుముందుగా చేరునట్లు పంపగోరడమైనది. టెండర్లను 27—2—1967తేది సా. 3—30 గంటలకు యూనివర్శిటీ ఇంజనీరువారిచే తెరువబడును.

వ. నెం.	పనిపేరు	పనిమొత్తము విలువ & కంట్రాక్టు పారం	డిపాజిట్‌చేయ వలసినధరావత్తు మొత్తము	టెండరు డాక్యుమెంట్ ఖరీదు.	పనిపూర్తి అవలసిన కాలము
		రు.	రు.	రు.పై.	
1.	బాపట్ల, అగ్రికల్చరల్ కాలేజి వద్ద, ప్రిన్సిపాలు నకు నివాస గృహము కట్టుట.	46000	1150	5—15 (రాళ్ళంగా లేక ఎం. నెలలు ఒ.గా చెల్లించవలెను)	6
2.	బాపట్ల, అగ్రికల్చరల్ కాలేజిలో వార్డన్/ ఫారమ్ సూపరింటెండెంటుకు నివాస గృహం కట్టుట.	43000	1075	5—15 (రాళ్ళంగా లేక ఎం. నెలలు ఒ.గా చెల్లించవలెను.	6

గమనిక :

1. టెండరు డాక్యుమెంట్లు అమ్మకమునకు తేది 18-2-67నుండి 25-2-67 వరకు పనిదినములలో, పని వేళలలో హైదరాబాద్‌వద్దగల యూనివర్శిటి ఇంజనీరువారి ఆఫీసు నందుగాని లేక బాపట్ల, అగ్రికల్చరల్ కాలేజి అసిస్టెంట్ ఇంజనీరు (వర్క్స్) వారివద్దగాని లభించును.

2. పనులకు సంబంధించిన పూర్తి వివరములు మరియు డ్రాయింగులు హైదరాబాద్/ బాపట్ల యందలి పై ఆఫీసులలో 18—2—67 మరియు 20—2—67వరకు పనిదినములలో ఏనాడైనను పనివేళలలో చూచుకొనవచ్చును.

3. టెండరు ఫారములు పోస్టులో పొందగోరువారు, టెండరు ఫారముల ఖరీదు పాటు పెట్టి ఒకటికి రు. 3 చొప్పున అదనముగా పంపబడును.

తంతి : AGRIVERSITY
ఫోన్ : 36326.

అర్ యస్ మార్తాండం,
యూనివర్శిటీ ఇంజనీరు.

లచ్చన్న పతీవ్రతపై అపహాస్యం

న్యాయవిచారణకు ప్రముఖుల విజ్ఞప్తి

(స్వకీయ విలేఖరి)

శ్రీకాకుళం, ఫిబ్రవరి 13 : సోంపేట మండలిపంచాయితీకి కారులోవచ్చుతున్న సమితి పార్టీ నాయకుడు శ్రీ గౌతులచ్చన్న సమీపాన శ్రీకాకుళం రోడ్డుపై కొంతమంది దుండగులు అపహాస్యం జరిపిన సంఘటనపట్ల తీవ్రంగా నిరసన తెలుపుతూ సమితి పార్టీ నాయకుడు శ్రీ ఎమ్. వి. శాస్త్రి (కాకినాడ), శ్రీకాకుళం జిల్లా జనసంఘం కార్యదర్శి శ్రీ పై. వి. హనుమంతరావులు నేడు ప్రకటనలు చేశారు.

ప్రతి పక్షాల వారు దవుర్జన్య చర్యలకు అల్లర్లకు తలపడడం అసంతృప్తిని ప్రధాన మంత్రి నందినాయకులు మిమర్శిస్తున్నారనీ, కాని ప్రతి పక్షాలనాయకులను, వారి కుటుంబ సభ్యులను అధికార పార్టీవారు దారుణంగా కొట్టారని చెప్పడానికి శ్రీ గౌతులచ్చన్న పతీవ్రతపై జరిగిన అపహాస్యాత్యం నిదర్శనమని శ్రీ శాస్త్రి ఖండించారు.

శ్రీమతి యశోదాదేవిపై జరిగిన దవుర్జన్య సంఘటనను తమ పార్టీ ఖండిస్తున్నదనీ దీనిపై సమగ్రమైన విచారణ జరిపి నేరస్తులను శిక్షించాలని కూడా తమపార్టీ కోరుతున్నదని జనసంఘం నాయకుడు శ్రీ హనుమంతరావు తన ప్రకటనలో తెలియజేశారు.

—— ౦:౦ ——

అగ్ని ప్రమాదంలో 5 గురి మరణం

తొమ్మిదిమందికి గాయాలు

బోరోపేట్, (నెల్లినాయన్) ఫిబ్రవరి 12 : నేడు ఇక్కడి ఒకహోటల్‌లో అగ్నిప్రమాదం సంభవించి ఐదుగురు వ్యక్తులు మరణించారు. మరో తొమ్మిది మంది గాయపడ్డారు. గాయపడిన వారిలో ముగ్గురి పరిస్థితి ప్రమాదంగా వున్నది.

ప్రధాని నియోజకవర్గంలో 3000 మంది ప్రచారకులు

70% ఓట్లుపోలయ్యేసూచన: మాలవీయా

త్యాగి, సుచేత కృపలానీలకు గట్టి పోటీ

లక్నో, ఫిబ్రవరి 13 : ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి పోటీచేస్తున్న రాయ్‌బరేలీ పార్లమెంటరీ నియోజకవర్గంలో ప్రచారం చేయడానికి సుమారు మూడు వేలమంది ప్రముఖ కాంగ్రెసువారు లను ఇతర ప్రాంతాల నుంచి పంపారు

ఈ నియోజకవర్గంలో మొత్తము 250 పోలింగ్ స్టేషనులుఉన్నాయి. ఒక్కొక్కపోలింగ్ ప్రాంతానికి 12 మంది వంతున కార్యకర్తలను కేటాయించారు. వీరికి తోడుగా ఇంకాఅనేక మంది కార్యకర్తలు ఉంటారు.

రాబరేలీలోని ప్రధాని ఎన్నికల కార్యాలయం ప్రతినిధి ఒకరు యు.ఎన్.ఐ. విలేకరితో మాట్లాడుతూ, ఇకపోలింగ్‌కు మూడురోజులు మాత్రమే ఉన్నదనీ, ఈ వ్యవధిలో ప్రచారం తీవ్రం చేయదలచామనీ అన్నారు. ఎన్నికల ప్రచారానికై ఇక కాంగ్రెసు పెద్దలు ఎవ్వరూ ఈ నియోజకవర్గానికి రారు. సారన్‌లో 15న, దాల్మియాలో 17న రాబరేలీలో 19న, సోలోడ్‌లో 21న పోలింగ్ జరుగుతుంది.

నియోజకవర్గంలోని వోటర్లలో 60 నుంచి 70 శాతంవరకు పోలు కాగలవని అంచనా. ఇక్కడ మొత్తము వోటర్ల సంఖ్య 4,79,000.

శ్రీమతి గాంధిని సమర్థించాలంటూ అఖిలభారత ముస్లిం మజ్లిస్. ఇ—తేజ్‌పూర్

మిగతా 5 వ పేజీలో

భారత్‌లో ఎన్నికలు

చెస్టర్ బౌల్స్ వ్యాఖ్య

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13 : 1967లో భారతదేశంలో ప్రజాస్వామ్య పద్ధతిలో జరిగే ఎన్నికలలో పరస్పరం సహకరించుకోవడంలో కటినమైన ఆరోపణలు గోవరిస్తున్నదని "అమెరికన్ రిపోర్టర్"లో భారతదేశంలోని అమెరికా రాయబారి చెస్టర్ బవుల్స్ వ్రాశారు.

ప్రజాస్వామ్యం పనిచేయడం మనికడు గోరిస్తుంది. అన్ని రాజకీయ విధానాలలోకి ఇది ఒకరణియమైంది. ప్రజానీకానికి మంచి అవకాశాలు కల్పిస్తుందనీ అన్నారు.

ప్రజలు తెలివితేటలపై విశ్వాసం ప్రతి పదికగా ఈ రాజకీయవిధానం భారతీయులకు ఎక్కువగా ఉపకరించగలదని తాను విశ్వసిస్తున్నానన్నారు. తమ దేశంలోవలెనే ఇక్కడ కూడా ప్రజలకు ఈ విధానం ఉపకరించగలదన్నారు.

కొత్త నాయకత్వాన్ని ఎన్నుకోవడంగాని, లేదా పాత నాయకత్వం స్థిరపడడానికిగాని శాంతియుత విధానాన్ని ప్రజాస్వామ్యం సమకూరుస్తుందన్నారు.

త్వరితంగా ఆర్థిక, సాంఘికాభివృద్ధి చెందుతున్న ఏదశలోనైనా ప్రజలు అసంతృప్తిని వెలిబుచ్చడానికి ఇది అవకాశం కలుగచేస్తుందన్నారు.

ప్రజలను కలవరపెట్టే అంశాలను వెలికి తీసే విధానంలో మార్పుకు ప్రాతిపదికను ఏర్పరచడానికికూడా ఉపకరిస్తుందన్నారు.

191 సంవత్సరాల అమెరికా స్వాతంత్ర్య జీవితంలోను 42 ఎన్నికలను జరుపుకున్నామని, తాము ప్రజాస్వామ్య ఎన్నికలను కావాలని కోరుతున్నామని ఆయన అన్నారు.

శ్రీకామరాజ్ ఆరోగ్యం మెరుగుదల

మద్రాసు, ఫిబ్రవరి 12: ఇక్కడి ఆసుపత్రిలో మోకాలుపై తగిలిన గాయానికి స్వల్పంగా శస్త్ర చికిత్స పొందిన కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ వైద్యుల సలహా మేరకు నేడు పూర్తి విశ్రాంతి తీసుకున్నారు.

ఆయన నేడురెండుబహిరంగసభలలో ప్రసంగించవలసివున్నది. కానివైద్యుల సలహా మన్నించి ఆయన ఈ కార్యక్రమాలను రద్దు చేసుకున్నారు.

శ్రీ కామరాజ్ ఇప్పుడు నిలబడి అడుగులు వేయగలుగుతున్నారని ఆయనకు సన్నిహితంగా వుండేవర్గాలవారు చెప్పారు. శ్రీ సంజీవరెడ్డి నేడు శ్రీ కామరాజును కలుసుకుని ఆయన ఆరోగ్యాన్ని పరామర్శించారు.

— — ౦:౦ — —

సైగాన్‌లో గెరిల్లాల కాల్పులు

14 మంది మృతి

సైగాన్, ఫిబ్రవరి 13 : నేడు సైగాన్‌లో ఒక గృహంపండి వియత్కాంగ్ గెరిల్లాలు అమెరికా సైనిక ప్రధాన కార్యాలయముపై శతఘ్నికాల్పుల జరిపారు. ఈ సంఘటనలో ఒక బాలికతోసహా 14 మంది వియత్నామీలు మరణించారు. 38 మంది గాయపడ్డారు. గెరిల్లాలు అమెరికా ప్రధాన కార్యాలయంపై కనీసం మూడు గోలాలు (షెల్స్) ప్రయోగించారుకానీ అవి లక్ష్యానికి పంద గజాల దూరంలో పడినవి. కాని వియత్నాం గారిసు సైన్యం దళాలు వేడుతున్న ఒక లారీ ఈ కాల్పులకు గురి అయ్యి 11 మంది మరణించారు. ఎనిమిది మంది గాయపడ్డారు.

జంట నగరాలలో కాంగ్రెసు పరిస్థితి

(13వ పేజీ తరువాయి)

వ్యక్తులూ చెప్పలేరు.

ఆఫీస్‌నగర్‌లో మొదటిసారిగా పాటికి దిగిన జన సంఘంతో కాంగ్రెసు తీవ్రమైన పోటి ఎదుర్కొంటున్నది. కాంగ్రెసుఅభ్యర్థి శ్రీ ఎం. ఎం. హషిమ్, నియోజక వర్గంలో పలుకుబడి ఉన్నవారు.

జన సంఘం అభ్యర్థి శ్రీ హరి ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేసుకుంటున్నారు. గోవధ నిషేధ సమస్య నినాదం చేసుకుని ఆయన ప్రచారం జరుపుకొంటున్నారు.

పజిల్స్ కూడా ఈ నియోజక వర్గంలో "పతి పరిపాత ప్రజాస్వామ్యం" అనే నినాదంతో పోటి చేస్తున్నది. స్వతంత్ర పార్టీ పోటిలో నాయకు ఉన్నది.

మెజారిటీ తగ్గినా కాంగ్రెసు స్థానాన్ని నిలబెట్టుకొనగలదని చెప్పవచ్చు.

మహారాజగంజిలో, కాంగ్రెసు అభ్యర్థి శ్రీ కొత్తూరి సీతయ్యగుప్త, సోషలిస్టు నాయకుడు శ్రీ బదరీ విశాలపిట్టితో పోటిలో వున్నారు.

జనసంఘ అభ్యర్థిగా శ్రీ మొయ్యా పాండురంగారావు పోటి చేస్తున్నారు.

బాగా కష్టంగానే అయినా శ్రీ సీతయ్యగుప్తా స్వల్ప మెజారిటితో గెలవ గలరని భావిస్తున్నారు.

గోరఖపూర్ నియోజక వర్గంలో కాంగ్రెసు అభ్యర్థిగా శ్రీ వాసుదేవనాయక్ పోటి చేస్తున్నారు.

పీకరుగాక ఇంకా పలువురు అభ్యర్థులు ఈ నియోజకవర్గంలో పోటి చేస్తున్నారు కాని శ్రీ వాసుదేవ్ పోటీలో నిలుస్తారని చెప్పడం.

ఓట్ల కోసం అభ్యర్థుల పాట్లు

మద్రాసు నగరంలో

మద్రాసు, ఫిబ్రవరి 13 : పోలింగ్‌దగ్గర పడుతున్నకొద్దీ నగరంలోని మురికివాడలలోని వోటర్లు, తమ ప్రాంతాలనుండి పోటీచేస్తున్న అభ్యర్థులను కోరే కోర్కెలు పెక్కువ అవుతున్నాయి.

ఒకమురికివాడలోని పాలనూరు జేవాలయానికి ఇనుప పూవులు ఉటుపును విరాళంగా ఇవ్వమని కొందరు అడిగారని ఒక ముస్లిం అభ్యర్థి తెలిపారు. మురికివాడ నివాసుల సంఘం ప్రతినిధి భార్యను అనుచరులు. చేర్చడానికి మరొక అభ్యర్థి తన అందమైన కారును ఇవ్వవలసి వచ్చింది. ఒక ప్రముఖ సినిమాతార నటించిన సినిమా చూడడానికి తమకు ఉచితంగా టిక్కెట్లు కావాలని, ఇటీవల జరిగిన అగ్నిప్రమాదాలలో తగులబడిపోయిన తమ గుడిసెలను తిరిగి నిర్మించాలని. వీధి దీపాలను లేదా కుళాయిలను ఎక్కువచేయాలని వోటర్లు కోరుతున్నారు.

నగరంలోని వోటర్లలో అయిదింట ఒక వంతుమంది 400 పైగా మురికివాడలలో నివసిస్తున్నారు. దీనితో వారి న్యాయమైన కోర్కెలను నిరాకరించడానికి ఇష్టపడడం లేదు.

మురికివాడలలో నివసించే ప్రజల మూడ విశ్వాసాలనుకూడా అభ్యర్థులు తమకు అనుకూలంగా ఉపయోగించుకుంటున్నారు. తమకు ఉన్నదాన్ని ఇవ్వని వ్యక్తిని మౌనం చేస్తాపమని ఈ ప్రజల నమ్మిక దానిని అభ్యర్థులు ఉపయోగించుకుంటున్నారు.

ఒక అభ్యర్థి తనకు వోటు చేస్తానన్న ప్రతి కుటుంబానికి, ఒక గ్లాసుడు ఉప్పును ఇస్తున్నారు.

నిన్న సాయంకాలం, రాత్రి కలసి నగరంలో 200 ఎన్నికల సభలు జరిగాయి. కాంగ్రెసు లోటుపాట్లను డి.ఎం.కె. ప్రతిపక్ష నాయకులు నిశితంగా విమర్శించారు.

రక్షణ మంత్రితో మాజీ ఐ. జి. పోటీ

జలంధర్, ఫిబ్రవరి 11 : జలంధర్ పార్లమెంటరీ నియోజకవర్గం నుండి లోక్‌సభకు పోటీ చేస్తున్న రక్షణమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ మాజీ పోలీస్ ఇన్‌స్పెక్టర్‌జనరల్ సంత్ ప్రకాశ్ సింగ్‌ల మధ్య తీవ్రమైన పోటీ జరుగనున్నది.

సంత్ ప్రకాశ్‌సింగ్‌ను అకాలిదల్, అతివాద మితవాద కమ్యూనిస్టుపార్టీలు, జన సంఘం పార్టీలు కలిసిన సంయుక్త ప్రతిపక్ష మండలి బలపరుస్తున్నది.

నామినేషన్ దాఖలు చేసిన శ్రీ లభాసింగ్ అనే ఇండిపెండెంటు అభ్యర్థి తమ అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకొంటూ సంత్ ప్రకాశ్ సింగ్‌కే వోటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

* * ఆకాశవాణి * *

(తెలుగులో వార్తలు : ఉ॥ 7: మ॥ 1 50 సా॥ 7:)
ఆంగ్లంలో వార్తలు ఉ॥8 మ॥ 1.30: సా॥ 6: రా॥ 9

బుధవారం, ఫిబ్రవరి 15

హైదరాబాద్ -ఎ

(405.4 మీ)

ఉ : 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తి ముక్తావళి 6.50 వాద్యగోష్ఠి 7.15 వాసుపద్మనాభం 7.45 శాస్త్రీయ సంగీత 8.30 ఎ. హుస్సేన్

మ : 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 మహిళా సమాజం 1.40 చిత్రపటీ 2.00 లలిత సంగీతం.

సా : 5.30 స్థానిక ప్రకటనలు 5.35 ఆర్. బాలసరస్వతిదేవి 5.50 పద్య పఠనం 6.05 ప్రాంతీయ వార్తలు 6.30 వ్యావసాయిక విషయాలు 7.15 దీక్ష 7.35 చిత్రసీమ 7.45 ప్రసంగం 8.00 నాటిక 8.30 చిత్రసీమ 10.40 జనగణమన.

హైదరాబాద్ -బి

(కదమ : 333.3 మీ)
(వికాశవాణి:322.6 మీ)

సా. 5.50 నుండి రా. 10.40 వరకు

(89.42 మీ)

ఉ : 6.00 ఎ వరకు 11.45 క్లారినెట్ మ. 12.30 ఎ వరకు 2.10 వాద్య సంగీతం 2.20 ఎ వరకు.

సా : 5.30 ఎ వరకు 7.15 ఎ వరకు 9.45 వాసా పద్మనాభం 10.40 జనగణమన.

విజయవాడ

(357.1 మీ)

ఉ : 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తిముక్తావళి 7.45 హిందీ పాటలు 8.30 హైదరాబాద్ ఎ వరకు : 11.45 పాటలకు 12.30 కార్మికుల కార్యక్రమము: 1.00 మహిళా సమాజం.

సా : 5.30 స్థానిక ప్రకటనలు 5.35 లలిత సంగీతం 6.05 ప్రాంతీయ వార్తలు 6.25 ముఖ్య ప్రకటనలు 6.30 సంగీతం 7.15 హైదరాబాద్ వరకు 7.30 క్రీడారంగ సమీక్ష 7.40 ఈ నెల పాటలు 7.45 ఎం. జోగులాంబ 8.00 "అత్తగారి కథ" 8.30 తరంగిణి 9.30 ఢిల్లీ నుండి రిలే 9.45 టి. కె. రంగాచారి 10.35 జనగణమన.

మద్రాసు—ఎ

(416.7 మీ)

ఉ : 6.00 వందేమాతరం 6.55 వాద్య గోష్ఠి 7.35 పాటశాల 8.45 చిత్రగానం 8.15 నెల్లికుప్పం పి. జి. రత్నప్ప 9.15 పయోలిన్ 9.45 పిలాయుగళం 10.00 ఆర్. ఎం. సుందరం.

మ : 12.30 పాటశాలలకు 1.00 స్త్రీలకు 1 30 వాద్య గోష్ఠి 1 45 చిత్రగానం.

సా : 5.30 ఎం. ఎస్. రాజేశ్వరి 6.20 చిత్రగానం 6.45 పయోలిన్ 9.15 ప్రసంగం 9.45 వాద్య సంగీతం 10.00 సంగీత రూపకం 10.30 చిత్రగానం 11.00 నారి కుప్పుస్వామి 12.00 జనగణమన.

మద్రాసు—బి

(211.3 మీ)

ఉ : 6.00 ఎ వరకు 6.45 ఎ వరకు 7.15 సంగీత వాద్యజరి 7.30 ఎ వరకు.

మ : 11.45 ఎ వరకు 1.00 పాశ్చాత్య సంగీతం.

సా : 5.30 పాశ్చాత్య సంగీతం 6.05 ఎ వరకు 6.20 వాణిజ్య వార్తలు 6.45ఎవరకు 7.15 చిత్రగానం 8.00 "అత్తగారి కథ" 8.20 వాద్య గోష్ఠి 9.45 ఎ వరకు 10.35 జనగణమన.

రాజధానిలో ఎన్నికల ప్రచారం ఉధృతి

వివిధ పక్షాలవారిచే పెద్దయెత్తున సభలు, ఊరేగింపులు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాదు, ఫిబ్రవరి 13 :

శాసనసభకు, లోక్‌సభకు జరిగే ఎన్నికల ముహూర్తం దగ్గర పడకపోకొద్దీ నిన్న ఇవ్వాళ జంట నగరాలలోని వివిధ రాజకీయ పక్షాల అభ్యర్థుల ఊరేగింపులు, సభలు జరుపడంతో బలప్రదర్శనకు అహమహమికి చూపించారు.

కాంగ్రెసు అభ్యర్థులు కాడెద్దులు, కార్లు, సైకిళ్లు, లారీలు ఉపయోగించగా, కమ్యూనిస్టు అభ్యర్థులు తమ అభ్యర్థుల చిహ్నాన్ని ప్రదర్శిస్తూ సైకిళ్లపైన పూరేగింపు జరిపారు.

మలక్‌పేటలో శాసన సభకు పోటీచేస్తున్న మజ్లిస్ అభ్యర్థి తన పార్టీ చిహ్నాన్నైన పెద్ద త్రాసుని రిక్షాలో పెట్టుకుని, తామ మెళ్లో దండలు వేసుకుని, తాంబోలాలతో పూరేగింపు చేశారు. రెండాకుల చిహ్నం గల స్వతంత్ర అభ్యర్థులు తమ పార్టీ చిహ్నాన్ని ప్రదర్శిస్తూ పూరేగింపులు జరిపారు. జన సంఘం వారు ఒక పెద్ద ప్రదర్శనలో దీపారాధన చేసి పాతబస్తీలో పెద్ద పూరేగింపు జరిపారు.

బడి పిల్లలు జట్లు జట్లుగా 'కాంగ్రెసుకే మీ వోటు' అని 'రెండాకులకే మీ వోటు' అని కేకలు పెట్టుకుంటూ చిన్న చిన్న పూరేగింపులు చేశారు.

సికిందరాబాద్ కాంగ్రెసు అభ్యర్థి శ్రీ కె. ఎస్. నారాయణ, స్వతంత్ర అభ్యర్థి శ్రీ మహదేవ్‌సింగ్ పెద్ద పూరేగింపులు జరిపారు. తమ ప్రచార కార్యాలయంపై కాంగ్రెసు వారు రాళ్లు రువ్వగా అయిదు (పిరంత లోక్‌సభ సభ్యులే) ఎన్నికలలో పోటీచేస్తున్నారు.

వీరుకాక రాజ్యసభ సభ్యులైన ప్రధాని ఇందిరాగాంధి ఒక సహాయమంత్రి, ఒక ఉప మంత్రి ఎన్నికలలో పోటీచేస్తున్నారు.

కేంద్రంలోని ఇద్దరు కేబినెట్ మంత్రులు ఇద్దరు సహాయమంత్రులు, ముగ్గురు ఉపమంత్రులు—వీరంతా రాజ్యసభ సభ్యులు—ఎన్నికలలో పోటీచేయడంలేదు. కేంద్రమంత్రులలోపాటు తొమ్మిదిమంది రాష్ట్రమంత్రులు ఈసారి ఎన్నికలలో లోక్‌సభకు నిలబడ్డారు. వీరిలో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీమతి సుచేతకృపలానీకూడా ఉన్నారు.

మిగతా 14 మంది ముఖ్యమంత్రులలో మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప పోటీలేకుండా అసెంబ్లీకి ఎన్నికైనారు. మిగిలిన 13 మంది తమతమ రాష్ట్ర అసెంబ్లీ సీట్లకు పోటీచేస్తున్నారు.

అసెంబ్లీ సీట్లకు 125 మంది రాష్ట్ర కేబినెట్ మంత్రులు, 28 మంది సహాయ మంత్రులు, 40 మంది ఉపమంత్రులు పోటీచేస్తున్నారు.

మరి అయిదుగురు కేబినెట్ మంత్రులు, ఇద్దరు ఉపమంత్రులు ఎం.ఎల్.సి. లుగా తమ పదవులు కొనసాగిస్తారు.

—— ౦:౦ ——

ఎన్నికలలో 266 మంది కేంద్ర, రాష్ట్ర మంత్రుల పోటీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13 : కేంద్రంలోను, 15 రాష్ట్రాలలోనుగల మంత్రివర్గాలలో ఉన్న 298 మంది సభ్యులలో 13 మంది మాత్రమే ఈ ఏడాదినుంచి పార్లమెంటరీ కార్యకలాపాలనువిరమించుకుంటున్నట్లు ఇప్పటికి లభించిన అభ్యర్థుల అధికార జాబితాలను పరిశీలించినపిదట వెల్లడైంది.

ఈ 13 మందిలో కేంద్రమంత్రివర్గంలోని సభ్యులెవరూ లేరు.

ఇకపోతే మరి 14 మంత మంత్రులు ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలలో పోటీ చేయడంలేదు. కాని రాజ్యసభ సభ్యులుగాను, రాష్ట్రాలలో ఎం.ఎల్.సి.లు గాను ఉంటారు.

కేంద్రంలో ఒక సహాయమంత్రి, మరొక ఉపమంత్రి, ఒక రాష్ట్రంలో ఉపమంత్రి ఈ ఎన్నికలలో లోక్‌సభకు పోటీలేకుండా ఎన్నికైనారు. మరి ఇద్దరు రాష్ట్రమంత్రులు అసెంబ్లీలకు పోటీలేకుండా ఎన్నికైనారు.

మిగతా 266 మంది మంత్రులు, సహాయ మంత్రులు, ఉపమంత్రులు లోక్‌సభకుగాని లేదా అసెంబ్లీలకుగాని ఈ ఎన్నికలలో పోటీ చేస్తున్నారు.

కేంద్రంలోని మొత్తం 12 మందికి కేబినెట్ మంత్రులు, 13 మంది సహాయ మంత్రులు 14 మంది ఉపమంత్రులు

విద్యుత్ కార్మికుల సమ్మెకు హైద్రాబాద్ సంఘం పద్దతు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 12 : యూనిసారం, బోనస్, కరువుభత్యం విషయమై రాష్ట్ర విద్యుత్ కార్మికులు కొనసాగిస్తున్న సమ్మెను ఫిబ్రవరి 6వ తేదీన సమాచేశమైన హైదరాబాద్ విద్యుత్ శాఖ కార్మికుల కార్యవర్గం జరిపిన అత్యవసర సమావేశంలో పరిశీలించారు. కార్మికుల కోర్కెలను కార్యవర్గం పూర్తిగా బలపరుస్తూ వారి సమ్మెను సమర్థించింది. వారి కోర్కెలను తీర్చవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కార్యవర్గం కోరింది.

విద్యుత్ కార్మికుల కోర్కెలను ప్రభుత్వం తీర్చక పోతే ఫిబ్రవరి 25వ తేదీ, తరువాత ఏదో ఒక తేదీ నుండి నిరవధిక సమ్మె చేయగల మని వారు ప్రభుత్వానికి వోటీను జారీచేశారు.

తిచూర్ సమీపంలో కాంగ్రెస్ వ్యాన్‌పై దాడి

ఇద్దరికి గాయాలు

త్రిచూర్, [illegible] 13: కాంగ్రెసు పార్టీకి చెందిన [illegible] ప్రచారం కారును ప్రతిపక్షాలకు [illegible] కొంతమంది కార్యకర్తలు ఇక్కడకు సమీపంలోని చూండిల్ వద్ద ఆపి, డ్రైవరును, ఎసిస్టెంట్‌ను నిన్న రాత్రి కొట్టారని పేడిక్కడకు సమాచారం చేరింది.

ఐక్యసంఘటన పూరేగింపు జరుగుతున్న తోవలో కాంగ్రెసు వ్యాన్ వెళుతున్నదని అప్పుడు ప్రధాన కార్యకర్తలు కారును ఆపి కొట్టారనీ గాయపడి వారిలో ఒకరిని కున్నాంకులమ్ ఆసుపత్రిలో చేర్చారని పై వార్తలు తెలుపుతున్నవి.

ఎన్నికల సిబ్బందిపై సాయుధనాగాల దాడి

మణిపూర్‌లో జరిగిన సంఘటన

ఇంఫాల్, ఫిబ్రవరి 13 : మణిపూర్‌లోని తెంగ్‌నోపాల్ జిల్లా డివిజన్‌లో పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఎన్నికల సిబ్బందిపై ఆధునిక ఆయుధాలతో నాగ వేర్పాటువాదుల మూక ఒకటి (బాక్ పికరాంగ్ వద్ద) దాడి చేసినట్టు నేడిక్కడ అందిన సమాచారంబట్టి తెలుస్తోంది.

సిబ్బంది వెంట వెడుతున్న మణిపూర్ రైఫిల్స్‌కు చెందిన సైనికులు, ఎదురు కాల్పులు జరిపినట్లు కాల్పులు చాల సేపటివరకు కొనసాగినట్లు తెలిసింది. అనంతరం ఎన్నికల సిబ్బంది పాక్‌పికరాంగ్ చేరుకొన్నది.

ఇంఫాల్ నుంచి అదనపు దళాలు పాక్‌పికరాంగ్‌కు తరలించబడి ఆ సైనికుల వెంట ఎన్నికల సిబ్బంది గమ్యస్థానం చేరటం జరిగింది.

కాల్పులలో గాయాలు, నష్టాలు ఏవి జరిగినట్లు తెలియరాలేదు.

—— ౦:౦ ——

ఎన్నికల సిబ్బంది ప్రయాణంచేసే జీప

కాంగ్రెసు విజయం జాతి సమైక్యతకు ముప్పు

మధోక్,మసానీ,లోహియాల అభిప్రాయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12:

వచ్చే సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెసు పార్టికి విజయం లభించినట్లయితే జాతి సమైక్యతకు ముప్పు ఏర్పడుతుందని ముగ్గురు ప్రతిపక్ష నాయకులు అభిప్రాయపడుతున్నారు

జనసంఘం అధ్యక్షుడు శ్రీ బలరాజ్ మధోక్, సంయుక్త సోషలిస్టు పార్టీ వారు డా. రామ్ మనోహర్ లోహియా, స్వతంత్ర పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. ఆర్. మసానీ యు. ఎస్. ఐ. నిలయానికి విడివిడిగా ఇచ్చిన ఇంటర్వ్యూలలో ఈ అభిప్రాయం వ్యక్తం చేశారు.

లోక్ సభలో కాంగ్రెస్ పార్టీ బలం ఇప్పుడు ఉన్న మెజారిటీని కోల్పోయినట్లయితే వ్యవస్థీకృత ప్రతిపక్షానికి "ఛాన్సు"కల పార్టీలతో సంప్రదించి ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి వారు సంసిద్ధులే అన్నారు.

ఇంటర్వ్యూలలో యు. ఎస్. ఐ. పిలిచి అడిగిన ప్రశ్నలకు ముగ్గురు నాయకులు ఈ విధంగా సమాధానాలు ఇచ్చారు.

ప్రశ్న:—వచ్చే ఎన్నికలలో కాంగ్రెసు పార్టీ వోడిపోయినట్లయితే దేశ సమైక్యతకు, సమగ్రతకు ముప్పు ఏర్పడుతుందన్న అభిప్రాయంతో మీరు ఏకీభవిస్తారా?

మధోక్:—కాంగ్రెసు పార్టీ మళ్లీ అధికారంలోకి వచ్చినట్లయితే దేశ సమైక్యతకు, సమగ్రతకు ప్రమాదం ఏర్పడుతుంది. 1947లో విభజనకు అంగీకరించి అది దేశ సమైక్యతను నాశనం చేసింది. సంగిలిసదానిని సర్దార్ వల్లభాయ్ పటేల్ సమైక్య పరచారు.

ఆయన అంత కష్టపడి సమీకరించిన దానిని, ఆయన మరణానంతరం నాశనం చెయ్యటంలో కాంగ్రెసు నాయకులు నిమగ్నులయ్యారు. కీలక పదవులలో మూడు లక్షల జనాభాలో కలిగిన ప్రాంతంలో నాగాలాండ్ వంటి రాష్ట్రాలను రూపొందించటం కాంగ్రెసు పార్టీ సాధిస్తున్న "సమైక్యత"కు తార్కాణం.

వాస్తవానికి జాతి సమైక్యత, సమగ్రత కోసం, కాంగ్రెసు పార్టీకి అధికార చ్యుతి కలిగించటం అవసరం.

లోహియా:—కాంగ్రెసుపార్టీ 85లక్షలఓటరాల భారత భూభాగాన్ని చైనా,బర్మా,పాకిస్తాన్ లకు స్వచ్ఛందంగా అప్పగించిన వేరం చేసింది. మరికొన్ని లక్షల ఎకరాల భూభాగాన్ని చైనా పాకిస్తాన్‌లతో వచ్చిన పోరాటంలో కోల్పోయారది.

తరానికి చర్మం ఎలాటిదో దేశానికి పరిస్థితులు అలాంటివి. దేశ పరిస్థితులను సంగటితే పరచటం పట్ల ఇంత నిర్లక్ష్యం చూపిన మరొక ప్రభుత్వం నాకు తెలిసి వంతలోలేదు.

సమైక్యత అంటే నాకు నవ్వు వస్తుంది. ఈ ప్రభుత్వం దేశ సమైక్యతకు భంగకరంగా ఉన్నాయని చెప్పబడుతున్న భాష లేక ప్రాంతం వంటి విషయాలకు సంబంధించినమౌఢ్య తరగతి భావాలకే విరుగుడు కనుగొన్నది కాని, అసైక్యతకు మూలకారణాలైన కులం, ఆదాయ ప్రమాణాలు వంటి విషయాలలో ఎలాంటి చర్య లేనుకోలేదు.

దేశ సమైక్యత, సమగ్రతల విషయంలో మనకు సంబంధించినంత వరకూ మరే ప్రభుత్వం కూడా ఇంత నిర్లక్ష్యం చూపలేదు.

మసానీ—కాంగ్రెసు పార్టీ రేపటి అధికారంలోకి వచ్చినట్లయితే, దేశ భద్రతకు ప్రమాదం పొలు అవుతుందని నా అభిప్రాయం. మొదటి విషయం పార్లమెంటుకు పాలెయ్యే వోట్లలో 40 శాతం కూడా కాంగ్రెసు పార్టీ సంపాదించలేదనేది స్పష్టమవుతోంది. దీని అర్థం వోట్లు వేసే ప్రతి ఐదుగురిలో ముగ్గురు కాంగ్రెసు పార్టీని తిరస్కరిస్తున్నారన్నమాట.

(పసిర్షనల్ రిప్రెసెంటేషన్ లేని ప్రాతిక ఎన్నికల పద్ధతి మూలంగాను, బహు ప్రతిపక్షాలు, అభ్యర్థులు ఉండటం మూలంగాను, ఇప్పటి లోక్ సభలో మాదిరిగానే తిరిగి కాంగ్రెసు పార్టికి జాబితాకు మెజారిటీ వస్తే దేశంలో ప్రజాస్వామ్యానికి ప్రమాదం ఏర్పడుతుందని నా అభిప్రాయం.

ఈ ప్రభుత్వం నైతికంగా అధికారాన్ని ఇది వరకే కోల్పోయింది. ఆహార కొరత, ధరల పెరుగుదల, ఆర్థిక దుస్థితి దుష్ప్రభావం వంటి ప్రభుత్వాన్ని ప్రజలు అసహ్యిస్తారు. కనుక ఇలాంటి పరిస్థితులలో కాంగ్రెసు ప్రభుత్వం తిరిగి ఏర్పడితే, గంద్రగోళాన్ని కొని తెచ్చుకున్నట్లు అవుతుంది.

ఈ పరిస్థితిని నివారించేందుకు కాంగ్రెసును వోడించి, మరింత విస్తృత ప్రాతిపదికపై ఏర్పడగల మార్పు ప్రభుత్వానికి అవకాశం ఇవ్వాలి.

ప్రశ్న:—పార్లమెంటులో కాంగ్రెసుపార్టికి మెజారిటీ లభించక పోతే, మీ పార్టీ నిర్వహించే పాత్ర ఏమిటి?

మధోక్:— ప్రత్యామ్నాయ ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి కాలమానాన గల పార్టీలతోను, వర్గంలోనూ మా పార్టీ సహకరిస్తుంది.

లోహియా:—ఇతర కాంగ్రేసేతర పక్షాలతో కలసి, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి మేము చిత్తశుద్ధితో కృషి చేస్తాం. ఎన్నికల అనంతరం కాంగ్రెసులో మరొక చీలిక వస్తుందని నేను విశ్వసిస్తున్నాను.

దేశ జనాభాలో సైకోటి మందికి అలిస్తున్న ఆదాయాలు, జీతాలు, సగటు పారితోషికాలు అగ్గువగా ఉండటం, పాలనలో ఉన్న భారీ కుంటితనం, ఇదేళ్లలో సిటీ పెరుగుదల సిద్ధపాయాలు సమకూర్చే విధానాన్ని రూపొందించడం, పన్నులు ఎగ్గొడుతూ ఏం వాటిని ఉత్పత్తి చేయడానికి అయ్యే ఖర్చుకు ఒకటి వుంటే తెట్టుకు మించకుండా ప్రజల బడ్జెట్ తయారు చేయడం వంటి విషయాలలో ఎలాంటి చర్య లేనుకోలేదు.

కాపీ చేసిన విద్యార్థులకు శిక్ష

సహచరులచే పరీక్షా పత్రాల బహిష్కరణ

హైదరాబాద్, ఫిబ్రవరి 12: పి. యు. సి. తరగతి అర్థవార్షికపరీక్షలలో కాపీ చేసిన నేరంపై యిరువురు విద్యార్థులను పన్నెండు చొప్పుండుకు నిరవధికంగా తరిమివేసారు. విద్యార్థులంతా మొత్తం ఏకీకరణలే బహిష్కరించిన ఉదంతం ఒకటి తెలుసు వచ్చింది. ఈ సంఘటన గుంటూరు జిల్లాలోని నూజెండ్ల కళాశాలలో జరిగింది. ఆ తరగతిలో 105 మంది విద్యార్థులున్నారు. అందరూ పరీక్షా ఎత్రాలను బాయ్‌కాట్ చేశారు.

మోటారు కార్లపై 'బ్రేజర్ హంట్' పోటీ

హైదరాబాదు, ఫిబ్రవరి 12 : హైదరాబాద్ జూనియర్ ఛాంబర్ వారు నిర్వహించిన మోటార్‌కార్లపై "బ్రేజర్ హంట్" పోటీలో హైదరాబాదీజేకి చెందిన ఆసిఫ్ అల్లాఉద్దీన్ బహుమతి చూరగొన్నాడు.

12 జేలేరు ప్రాంతాలలో ఎక్కువ్రత్నల ఆధారంగా మార్గాన్ని తెలుసుకుంటూ, 25 మైళ్ల దూరంలో కార్లమీద "వేటి వేట" సాగించారు. వారి ప్రయత్నంలో నగరంలోని చరిత్రాత్మకమైన చార్‌మినార్, గోల్కొండ మున్నగు ప్రాంతాలను తిరిగారు..

శ్రీ ప్రభ్లదిసింగ్ (పోలీసు కమీషనర్) బహుమతులు పంచి పెట్టారు.

రాష్ట్రంలో రైతులకు పంటలపై అప్పు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రసహకార బ్యాంకుచే మంజూరు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 12 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంకు 1966 జూన్ 30వ తేదీతో అంతమైన సంవత్సరంలో నిర్వహించిన కార్యక్రమాలు ఎంతో ప్రోత్సాహకరమైన పరిణామాలు అన్నవి. ఈ సంవత్సరంలో బ్యాంకు సాధించిన లాభాలు 22.82 లక్షల రూపాయలు, అంతకుముందు సంవత్సరంలో ఈ బ్యాంకు 16.71 లక్షల రూపాయల లాభాన్ని మాత్రమే అర్జించింది.

గత సంవత్సరంనుండి ఈ సంవత్సరానికి బదిలీ చేసిన ధనంతో కలిపి ఇప్పుడు పరపతి చేయటానికి బ్యాంకువద్ద 23.14 లక్షల రూపాయల సొమ్ము వుంది.

5.72 లక్షల రూపాయల రిజర్వు నిధికి జమకట్టాలనీ, వ్యవసాయ ఋణ నిధికి3.46 లక్షలు మోరుంచాలనీ, నాలుగున్నర శాతం డివిడెండు! ఇవ్వాలనీ, 3 శాతం (బోనస్) వాటా పెట్టుబడికి మోరుంచాలనీ డైరెక్టర్లు బ్యాంకు సాధారణ సమితికి సిఫారసు చేశారు.

1966 జూన్‌లో అంతమయ్యే సంవత్సరంలో డిపాజిట్లు రు. 489.52 లక్షలకు పెరిగినవి. 702—68 లక్షలకు పెరిగినవి. విద్యాసంస్థలకు, పబ్లిక్ సంస్థలకు, ఈ బ్యాంకు రెండు కార్యాలయాలను ప్రారంభించింది. ఈ రెండు కార్యాలయాలు సంతృప్తికరంగా పనిచేస్తున్నాయి. కాలక్రమేణా మరికొన్ని కార్యాలయాలను ప్రారంభించాలని ఈ బ్యాంకు నిశ్చయించింది.

వ్యవసాయాధారిత పెట్టుబడులకు పెద్దపీటగా ఆంధ్రప్రదేశ్‌లో పంటలపై అప్పులు ఇచ్చే పద్ధతి ప్రవేశపెట్టింది. ఈ పథకం కింద వ్యవసాయదారులు అవసరాలను ఈ బ్యాంకు ఆదుకుంటూ తీరుస్తున్నది.

ఆహారోత్పత్తి వ్యవసాయ కార్యక్రమాలకై రిజర్వు బ్యాంకు ఈ బ్యాంకుకు 155 లక్షల రూపాయల మేరకు ప్రత్యేక పరపతి సౌకర్యాలను మంజూరుచేసింది. రిజర్వు బ్యాంకు చే పరపతి సౌకర్యాలు పొందుచేయబడుతూన్న కొలది వ్యవసాయ కార్యక్రమాలకు తాము అధికంగా ఋణాలు మంజూరు చేయవచ్చు నని ఈ బ్యాంకు ఆశిస్తున్నది.

ప్రశాంతంగా పోలింగ్ నిర్వహణకై ఏర్పాట్లు

ప్రధానాధికారి సుందరం వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12 :

ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి 'వోటర్లు' స్వేచ్ఛగా వోటు చేయడానికి తగు ఏర్పాట్లు చేయడం. బద్రతా చర్యలు తీసుకోవడం జరిగిందని ఎన్నికల ప్రధానాధికారి శ్రీ కె. వి. కె సుందరం ప్రకటించారు.

ఇటీవల సంభవించిన ఉపద్రవాలు దేశంలో ప్రజలకు బలగాన్ని పెంచు చేస్తున్నట్లు శ్రీ సుందరం నేడు ఆకాశవాణిలో ప్రసారం చేసిన రుంటర్‌వ్యూలో వెల్కొన్నారు.

శాంతియుతంగా పోలింగు జరగాలని "ఆదర్శ విధి"గా ఉండే ఏర్పాట్లు చేయబడుతున్నాయి.

హింసాత్మక సంఘటనలు, ఎన్నికల సభలను ధ్వంసం చేయడం ఆవాంఛనీయమైన విషయమని శ్రీ సుందరం నిశితంగా ఖండించారు.

అభ్యర్థులు ఎన్నికలకు పెడుతున్న ఖర్చు దేశంలో పోలింగు జరిగే కాలంలో తగ్గింపు, స్వేచ్ఛగా వోటింగ్ జరిగేటందుకు తీసుకున్న భద్రతలు మున్నగునవి యీ ఇంటర్వ్యూలో శ్రీ సుందరం వర్ణించారు.

దేశం మొత్తం మీద ఒక రోజులోనే పోలింగ్ పూర్తి చేయడం ఇప్పట్లో సాధ్యం కాదేమో, ఎందుకంటే ముప్పాళగా పోలీసు బలగం చాలినంత మంది లేరు అని శ్రీ సుందరం జవాబు చెప్పారు.

ఒక్క రోజున దేశ వ్యాప్తంగా పోలింగ్ జరగాలి అంటే 260,000 పోలింగ్ కేంద్రాలకు ఒక్కొక్క పోలీసు మాత్రమే మిగులుతాడు అని ఎన్నికల ప్రధానాధికారి పేర్కొన్నారు.

'సుకర్ణో దేశం విడిచి పోరాదు'

ఆదం మాలిక్ వివరణ

జార్తా, ఫిబ్రవరి 12: ఇండోనేసియా అధ్యక్షుడు శ్రీ సుకర్ణో జపాన్ ప్రభుత్వాన్ని రాజకీయాశ్రయం అడుగుతాడనే వార్తల విషయం తమకేమీ తెలియదునిజకార్తా విదేశాంగమంత్రి ఆదంమాలిక్ చెప్పారు.

ఏది ఏమైనా డా. సుకర్ణో ఇండోనేసియా వదిలి వెళ్లడానికి అనుమతి ఉదాలని, ఆయన దేశం తమ యిష్టంప్రకారమే పదిలి పోటం అసంభవమని అన్నారు.

ఆయనకి సంబంధించిన అతి ముఖ్య విషయాలు పరిష్కారం అవుతేగాని ఆయన దేశం పదిలిపోవ్వరని శ్రీ ఆదం మాలిక్ అన్నారు.

—:o:—

న్యాయ విద్యార్థులకు శ్రీ కోకా సుబ్బారావు హెచ్చరిక

వారణాశి, ఫిబ్రవరి 12: వ్యాయశాస్త్ర కళాశాలలోనికి విద్యార్థులను చేర్చుకోడానికి కొన్ని నియమాలు 'అరతలు ఉంచాలని లేనియెడల కేంద్రం న్యాయవాదవృత్తిని జనంలో దించివేయడమే కాగలదనిసుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ కోకా సుబ్బారావు వేడుకున్న బెనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో కొత్త న్యాయకళాశాలను భవనానికి శంఖుస్థాపన చేస్తూ అన్నారు.

"నేడు న్యాయశాస్త్ర అధ్యయనానికై కళాశాలలకెగబడే అనేకమంది యువతరాన్ని మరేదీ చేయడానికి లేదనే వస్తున్నట్లున్నది కాని, వారికి యీ విద్యయందుగల, యీ వృత్తియందు గౌరవమూ ఉన్నట్లు కనబడడం లేదు" అని ఆయన విమర్శించారు.

సుకర్ణో తొలగింపు: పార్లమెంటు తీర్మానం

విద్యార్థుల సమర్థన

జకార్తా, ఫిబ్రవరి 12—ఇండోనేసియా అధ్యక్షుడు సుకర్ణోను పదవినుంచి తొలగించాలని పార్లమెంటుచేసిన తీర్మానాన్ని బలపరచేందుకు విద్య జకార్తాలో సుమారు వాలుగు వేలమంది విద్యార్థులు పెద్ద ప్రదర్శన జరిపారు.

పార్లమెంటు తీర్మానం కేవలం సిఫారసు మాత్రమే. సుకర్ణోను అధికారపదవినుంచి తొలగించడానికి ఈ తీర్మానం చాలదు. పార్టీ మార్కులో పీపుల్సు కాంగ్రెసు సమావేశమైనప్పుడు ఈ సమస్యపై ఒక నిర్ణయం వెలువడుతుంది.

ఇదిలా వుండగా అధ్యక్షుడు సుకర్ణో జనరల్ సుహార్తోను కలుసుకుని సంభాషించారు. పదవినుంచి తొలగింపబడాలన్న ప్రతిపాదనను అయన ఇంకా సూచాధానం చెప్పలేదు. అయన దేశాన్ని విడిచి వెళ్లే సూచనలు కూడా కనిపించడం లేదు.

—:o:—

మరి రెండు ఎరువుల కర్మాగారాలు

బీహార్, అస్సాంలలో ఏర్పాటుకు అనుమతి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12 : భారత ఎరువుల సంస్థకు మరి రెండు ఎరువుల కర్మాగారాలను భారతప్రభుత్వం కేటాయించింది. ఒకటి బీహార్‌లోని బరౌని, అస్సాంలోని నాంగ్రూప్ నిస్తరణ రెండవది. ఈ రెంటిలో ప్రతిఒక్కటి 151800 టన్నుల నైట్రోజన్ ఉత్పత్తిచేయగలుగుతాయి. పథకానికి వ్యయం ఇటలీ కరెంసీ సమకూరుస్తాయి. దుర్గాపూర్, కొచ్చిన్ కర్మాగారాలు విషయం కూడా వారు సూచనిస్తున్నారు.

ఎరువు సంస్థవారు ఈ రెండు కర్మాగారాలను తమ స్వశక్తితోనే నిర్మిస్తున్నారు. ఈ రెంటితో మొత్తము ఎరువు కర్మాగారాలు ఎనిమిది అవుతాయి. మామూలుగా వీటిని నిర్మించడానికి 36 నెలలు పడుతుంది. అందు వల్ల 1970—71 నాటికి ఇవి పనిచేయడం ప్రారంభిస్తాయి, అని సిద్ధంకాగలవు.

—:o:—

కటక్, ఫిబ్రవరి 12: ఇక్కడకు 60 మైళ్ల దూరంలోగల పొట్కురా అనే ప్రాంతంలో రాజ్యసభ సభ్యుడైన ప్రజాసోషలిస్టుపార్టీ కార్యకర్త శ్రీ బంకాబిహారీదాస్ జీవుపై దుండగులు కొందరు రాళ్లు రువ్వారు. శ్రీ జెపోకికి దెబ్బతగిలాయి.

హనోయ్‌పై బాంబుల దాడి తాత్కాలికంగా నిలుపుదల

శాంతి అన్వేషణదృష్ట్యా అమెరికా చర్య

వాషింగ్టన్, ఫిబ్రవరి 12.

పోరాట విరమణ గడువు ముగిసి, యుద్ధం తిరిగి ప్రారంభమైనా, శాంతి సంభాషణలకు హనోయ్‌కి మరోసారి అవకాశమిచ్చే దృష్టితో ఉత్తర వియత్నాంపై బాంబింగును తాత్కాలికంగా నిలిపివేయవలసిందిగా అమెరికా నేడు ఆదేశాలు పంపింది.

వేటి ఉదయం నుంచి వియత్నాంలో పూర్తి స్థాయిలో యుద్ధం తిరిగి ప్రారంభమైంది. కాని హనోయ్ నుంచి శాంతి సంకేతం రాగలదన్న ఆశాభావంతో ఉత్తర వియత్నాంపై బాంబు దాడులను తాత్కాలికంగా నిలుపుదల చేయవలసిందిగా అమెరికా ఆదేశించింది. ఈ నిలుపుదల ఒకటి రెండురోజుల వరకు బహుశః అంతకు మించి కూడా కొనసాగగలదని భావిస్తున్నారు.

ఈ అవకాశాన్ని ఉత్తర వియత్నాం సద్వినియోగ పరచుకో గలదని అమెరికా పై నిర్ణయాన్ని తీసుకున్నది.

అమెరికా, తమ దేశం మీద బాంబింగును నేపథ్యంగాను, శాంతిలంగాను వినియోగించిన పక్షంలో సంభాషణలు జరపడానికి తమకు అభ్యంతరం లేదని ఉత్తర వియత్నాం విదేశాంగ మంత్రి పక్షం రోజుల క్రితం ప్రకటించిన దృష్ట్యా, శాంతి చర్చలకు తిరిగి అవకాశం కలదన్న వదంతులు ఇక్కడ వ్యాపించాయి.

ప్రాంతీయ ఆహార డైరెక్టరేట్ సిబ్బంది సమ్మె

రేషను షాపు యజమానుల మూషణకు నిరసనగా

హైదరాబాద్, ఫిబ్రవరి 12— తప్పుడు తూకం తూస్తున్నారని అంటూ సివిల్ సప్లయ్ గోదాములవద్ద కొందరు రేషను దుకాణాల యజమానులు అతి రౌద్రమైన దోరణిలో దిగదించినందుకు నిరసనగా, ఆహార సంస్థ ప్రాంతీయ డైరెక్టరు కార్యాలయం సిబ్బంది హటాత్తు సమ్మె జరిపారు.

రేషనింగు అధికారులు, సిబ్బంది గౌరవం రక్షించేటానికి తగుచర్యలు తీసుకోటం జరుగుతుందని హామీ ఇచ్చిన మీదట సమ్మె మధ్యాహ్నంపుంచి వారు తిరిగి విధులకు హాజరు అవటం ప్రారంభించారు.

ఈ చట్ట బద్ధమైన రేషనింగు అమలులో వున్న హైదరాబాద్ పౌరులకు శిక్షబంది కలిగించరాదనే వుద్దేశ్యంతో సిబ్బంది తమ విధులను తిరిగి హాజరయారు.

'మన్‌హటన్' నౌక మద్రాసు రాక

అమెరికా గోధుమలతో

మద్రాసు, ఫిబ్రవరి 12: గోధుమల్ని తీసుకువచ్చిన లక్ష టన్నుల బరువుగల అమెరికా నౌక 'మన్‌హటన్' విశ్వ మద్రాసు రేవు చేరింది. ఈ నౌకలో 83,400 టన్నుల అమెరికా గోధుమలు ఉన్నాయి.

అమెరికానుంచి ఈ నౌక మొత్తం 103400 టన్నుల గోధుమలను మన దేశానికి తీసుకువచ్చింది. మొదట ఏకాశ పట్నంలో ఆగి అక్కడ 20 వేల టన్నులు దింపింది. పశ్చాత్తునుంచి మద్రాసు వచ్చింది. ఈ నౌక గల మే నెలలో మొదటిసారి మద్రాసుకువచ్చింది. మద్రాసులో 30 వేల టన్నుల గోధుమ దింపి ఈ నౌక బొంబాయి వెడుతుంది.

విద్యార్థి సమస్యల పరిష్కారానికై 'డీన్'

విశ్వ విద్యాలయాల్లో ఏర్పాటుచేయాలని పరిశీలక బృందం సిఫార్సు

హైదరాబాదు, ఫిబ్రవరి 12:

భోధనా శాఖలలో ఖర్చు పెరిగి పోతున్నందువల్ల విశ్వ విద్యాలయాల పరిపాలనా వికేంద్రీకరణ జరగాలని, అంతర్ విశ్వ విద్యాలయాల బోర్డు ఏర్పాటు చేసిన పరిశీలక బృందం ప్రధానంగా సిఫార్సు చేసింది.

విశ్వవిద్యాలయ పరిపాలనా యంత్రాంగ పరిశీలనకై యేర్పాటైన యీ బృందం వారు యిక్కడ తమ 5 రోజుల సమావేశాలను నేటితో ముగించుతూ కొన్ని సిఫార్సులు చేశారు. ఈ పరిశీలక బృందానికి ఢిల్లీ విశ్వవిద్యాలయ వైస్‌చాన్సలర్ శ్రీ సి. డి. దేశ్‌ముఖ్ అధ్యక్షత వహించారు.

ఉపాధ్యాయ శాఖలోని జూనియర్‌లకు కూడా కొంత పరిపాలనా నిర్వహణ బాధ్యతను అప్పజెప్పే పద్ధతిలో పరిపాలనా వికేంద్రీకరణం జరగాలని యీ పరిశీలక బృందం సూచించింది.

విశ్వవిద్యాలయాలలో ఒక ప్రత్యేక విద్య శాఖాధికారిగా స్పెషల్ ఆఫీసర్‌నుగాని లేదా 'డీన్' నుగాని ఏర్పాటు చేయాలని వీరు విద్యార్థుల సమస్యలను పరిష్కరించేటందుకు ప్రయత్నం చేయాలని యీపరిశీలక బృందం సూచన చేసింది.

దేశంలో విశ్వవిద్యాలయ విద్య బాగా విస్తృతమైంది. ఈ దృష్ట్యా విద్యార్థుల సంక్షేమానికి 'డీన్' పేరిట ఒక ప్రత్యేక అధికారినిచేసి విద్యార్థులకుగల సమస్యలను సానుకూలపరిచేటందుకు కృషి చేయాలని యీ పరిశీలకబృందం వారు వక్కాణించారు.

ఇలా ఆడిటింగ్ సమస్యలు యితర అంశాలపై కూడా వీరు అనేక సూచనలు చేశారు.

యీ బృందంవారు విశ్వవిద్యాలయ పరిపాలన విద్యార్థి సమస్యలు సంక్షేమం వీటన్నిటికి సంబంధించిన విషయాలు చర్చించారు. తగు సూచనలు చేశారు.

అంతర్ విశ్వవిద్యాలయ సండరిగారువచ్చే నెల యీ సిఫార్సులపై చర్చించుతారు.

దేశంలో విశ్వవిద్యాలయ విద్య బాగా విస్తృతమైంది. ఈ దృష్ట్యా విద్యార్థుల సంక్షేమానికి 'డీన్' పేరిట ఒక ప్రత్యేక అధికారినిచేసి విద్యార్థులకుగల సమస్యలను సానుకూలపరిచేటందుకు కృషి చేయాలని యీ పరిశీలకబృందం వారు వక్కాణించారు.

ఇలా ఆడిటింగ్ సమస్యలు యితర అంశాలపై కూడా వీరు అనేక సూచనలు చేశారు.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్

ప్రకటన నెం: (15)/1966.67

ఈ క్రింద తెలుపబడిన ఉద్యోగములకు, ఖాళీల సంఖ్య నేరకు, వలసిన రిక్రూట్ మెంటుద్వారా అభ్యర్థులను ఎన్నుకొనుటకై తేది. 10—3—1967 సా. 5 గంటల వరకు దరఖాస్తులు కోరబడుతున్నవి.

ఉద్యోగము పేరు, సర్వీసు	జీతము స్కేలు	ఖాళీల సంఖ్య
1. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ హెల్త్ సర్వీసునందు స్టాటిస్టీషియన్	325—15—400—20—500	6
2. ఆంధ్రప్రదేశ్ హిందూ మత మరియు ధర్మాదాయముల (పరిపాలన) సర్వీసునందు అసిస్టెంటు కమీషనర్.	325—20—425—25—600	1
3. ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషనల్ సర్వీసునందు స్టేట్ బ్యూరో ఆఫ్ ఎడ్యుకేషనల్ అండ్ ఒకేషనల్ గైడెన్స్ కౌన్సిలర్.	325—20—425—25—700	1

అర్హతలు : ఈ క్రింద తెలిపిన లేక దానికి సమానమైన అర్హతలు కలిగి ఉండవలెను.

స్టాటిస్టీషియన్ ఉద్యోగమునందు నియమింపబడుటకు : గుర్తింపబడిన యూనివర్సిటీ నుండి, స్టాటిస్టిక్స్ (మెయిన్) లేక స్టాటిస్టిక్స్‌లో లెక్కలు, లేక స్టాటిస్టిక్స్‌లో ఎకనామిక్స్ ఒక ప్రత్యేకమైన సబ్జక్టుగా (పరీక్షద్వారా) పొందిన బి. ఏ. (ఆనర్సు), లేక బి.ఎస్.సి. ఆనర్స్ లేక ఎం.ఏ. లేక ఎం.ఎస్.సి., డిగ్రీ పొందియుండవలెను. పబ్లిక్ హెల్త్ డిపార్టుమెంటులో స్టాటిస్టికల్ అసిస్టెంట్టుగా 3 ఏండ్లు అనుభవముగల అభ్యర్థులకు ప్రాధాన్యత చూపబడును.

అసిస్టెంటు కమీషనరు ఉద్యోగమునకు నియమింపబడుటకు : హిందూమతమును అనుసరించువారే దరఖాస్తు చేయవలెను. కనీసము 5 ఏండ్లు వ్యాయవాదిగా కోర్టులందు ప్రాక్టీసు చేసియున్న అనుభవము కలిగియుంటూ, ఆర్ట్సు, సైన్సు లేక కామర్సునందు డిగ్రీయు మరియు లా డిగ్రీయు గుర్తింపబడిన యూనివర్సిటీనుండి పొందియుండవలెను. కౌన్సిలర్ ఉద్యోగమునకు నియమింపబడుటకు : గుర్తింపబడిన యూనివర్సిటీనుండి, సైకాలజీ, ఎడ్యుకేషన్ లేక సైకాలజీలో సెకండ్‌క్లాస్ ఎం.ఏ. డిగ్రీ ఉండవలెను. గుర్తింపబడిన యూనివర్సిటీనుండి బి.ఇడి. డిగ్రీయు మరియు లేక్షేవల్ గైడెన్స్‌నందు డిప్లొమా లేక సర్టిఫికేటుకూడా పొందియున్నవారికి ప్రాధాన్యత ఉండగలదు.

వయస్సు : తేది 1—7—1967 నాటికి (i) 18 ఏండ్లకు పైన మరియు (ii) (ఎ) స్టాటిస్టీషియన్ ఉద్యోగమునకు 35 ఏండ్లకు తక్కువగాను (బి) అసిస్టెంటు కమీషనరు ఉద్యోగమునకు 32 ఏండ్లకు తక్కువగాను మరియు (సి) కౌన్సిలర్ ఉద్యోగమునకు 30 ఏండ్లకు తక్కువగాను ఉండవలెను. పైచెప్పు వయోపరిమితిలో సడలింపులు చూపబడు వ్యక్తుల తరగతులు, "అభ్యర్థులకు, కమీషన్‌వారు ఇచ్చు సలహాలు వగైరాలు" యందు వివరించబడియున్నవి.

ఫీజు : చెల్లించవలసిన ఫీజు రూ. 15/— యుద్ధములో పనిచేసినవారికి (ఎ.ఎస్.ఎ. సైనికులతోసహా) మరియు షెడ్యూలు కులము/తెగలు మరియు ఆంధ్రప్రదేశ్ ఏజెన్సీ ప్రాంతములోనినివసించిన జాతులపై ఫీజు చెల్లించనక్కరలేదు.

దరఖాస్తు ఫారములను మరియు పూర్తి వివరములను సెక్రెటరీ, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, హైదరాబాద్‌వారిచే రాయబడిన ఉద్యోగ వివరములు తెలుపుచూ—అభ్యర్థనపై పొందవచ్చును. ప్రతి అభ్యర్థనలో రు. 1/— విలువగల స్టాంప్ ఇండియన్ పోస్టల్ ఆర్డరును అసిస్టెంట్ కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌వారి పేరున 30—1—1967 తేదీకి లేక అంతమ్మట తీసివేయబడు స్వంత అడ్రసుగల 25 cm x 10cm కొలతలలో 0—25 పైసల స్టాంపు అంటించిన కవరున్ను పంపి పొందవచ్చును. సరియైన పద్ధతిలో పంపని అభ్యర్థనలు గమనింపబడవు.



స్విస్ సహాయముతో తయారుచేయబడుతున్న ఆక్వామెట్రో-రెమ్‌కో వాటర్ మీటర్లు మీరు కొనగలిగే వాటిలో ఉత్తమమైనవి. జాగ్రత్తగా ఎన్నికచేయబడిన పరికరములతో తయారుచేయబడుతున్న యీ మీటర్లు నాణ్యత, ఎచ్చితము మరియు దృఢత్వమునకు సాటిలేనివి. ఆక్వామెట్రో-రెమ్‌కో వాటర్ మీటర్లను ఎన్నుకోండి – జాగ్రత్తమైన వాటిని ఎన్నుకొన్నారన్న మాట!

తయారుచేయువారు: రెమ్‌కో ఇంజినీర్స్ హైదరాబాద్ పేర్కొనుటకు కం. టి. తెలుగుభాష RE-87 TL.

REMCO Remco for Reliability

అమ్మకము మరియు సేవ్రీసుచేయువారు: వాల్టాస్ లిమిటెడ్ బొంబాయి, కలకత్తా, మద్రాసు, న్యూఢిల్లీ, సికింద్రాబాద్, బెంగుళూరు, కాన్పూర్, అహ్మదాబాద్, పిలిబంధరాజ్ అగర్తలా, లోహార్, కొచ్చిన్, విజయవాడ.

అధికారము పొందిన డీలర్లు:

పిఠిందరాబాదు: జె. ఆర్. దినోడ్ అండ్ కంపెనీ, రాష్ట్రపతి రోడ్ – హైదరాబాదు: తెనరల్ వాటర్ మీటర్స్ అండ్ సానిటరీ వర్క్స్, గోషామహల్, ఖుంబా రోడ్

కాంగ్రెసు మద్దతుదార్లపై రాళ్ల వర్షం: 80 మందికి గాయాలు

— మహారాష్ట్రలో సంఘటన

ఫల్టాన్ (మహారాష్ట్ర), ఫిబ్రవరి 12 :

కాంగ్రెసు మద్దతుదారులతో క్రిక్కిరిసిఉన్న 66 ట్రక్కులపై ఎడిన రాళ్ళవర్షం మూలంగా 80 మంది గాయపడ్డారు వారిలో 15 మందికి బలమైన గాయాలు అయ్యాయి

తీవ్రంగా గాయపడిన కొందరు వ్యక్తులను సతారా సివిల్ ఆస్పత్రిలో చేర్చారు.

అసెంబ్లీ సీటుకు పోటీ చేస్తున్న శ్రీ శివాజీ నింబాల్కర్ అభ్యర్థిత్వాన్ని బలపరచేందుకు ఏర్పాటు అయిన ఒక బహిరంగ సభకు వెడుతుండగా ట్రక్కులపై ఈ దాడి జరిగింది. ఇటీవల కాంగ్రెసుకు రాజీనామా ఇచ్చి ఫల్టాన్ రాజా శ్రీ ఎం. ఎం. నాయక్ నింబాల్కర్, కొల్హాపూర్‌కు చెందిన శ్రీమతి విజ తురాజే ఈ సభలో ప్రసంగించేర్పాటు జరిగింది. అభ్యర్థి శ్రీ శివాజీ నింబాల్కర్ రాజాగారి కుమారుడు.

సభాస్థలికి సమీపంలో ట్రక్కుకు తప్పుకుని జారాలేక పోవటం వల్ల ట్రక

గంటల పంచాంగం

శ్రీ వికారినామ సం. మాఘ మాసము పంచమి మంగళవారం

1967 సం. ఫిబ్రవరి 14 మంగళవారం సంగ పంచమి రా. 3.44, రేవతి : 11.22. వర్జ్యం : ప. 9.47 మొదలు 11.3 వరకు.

1967 సం ఫిబ్రవరి 15 బుధవారం.బుధ షష్ఠి: తె. 6.20, అశ్విని: రా. 2.26 వ్యం: రా. 9.55 మొదలు 11.44 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము తన మనబునకు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మ పథముల కెల్లన్. (మహాభారతము)

శ్రీ వికారినామ సం. మాఘమాసము: పంచమి మంగళవారం

జనరల్ ఎన్నికలు

జనరల్ ఎన్నికలు వచ్చాయి ఇంకో 24 గంటలలో పోలింగు ప్రారంభం అవుతుంది

ఈ ఎన్నికలలో కాంగ్రెసు ఒక్కటే ఒక్కటి.

ప్రతిపక్షాలవారు వేరువేరు ప్రాంతాలలో వేరువేరు విధాలుగా ఎన్నికల ఏర్పాట్లు చేసుకొన్నారు.

ఇక్కడ వీరి అంతస్సూత్రం కాంగ్రెసును దెబ్బతీయడమే

అంతకు మించి వీరి మధ్య సమాన ధర్మం ఏమీ లేదు

దీనితోడు కాంగ్రెసు అంతఃకలహాలతో కృంగిపోతున్నది.

కాంగ్రెసు వాదులే ప్రత్యక్షంగాను, పరోక్షంగను, ప్రతిపక్షాలతో కలిసి, కలియకుండా, కాంగ్రెసుతో పోరాటం సాగిస్తున్నారు.

ఇంత ఎత్తున ఇట్టి పరిస్థితి కాంగ్రెసుకు సంబంధించి ఏర్పడడం ఇదే మొదటి సారి.

ఈ అంతఃకలహాలకు కారణం ఏమిటి?

కాంగ్రెసును ఒక రాజకీయ సంస్థగా దిద్దకుండా, దాన్ని సర్వసత్తాక, సర్వవర్గ సముద్రంగా కుంచివేశారు.

అధికారంలో ఉండేట్లు చూచుకునేందుకు ఏ ప్రాంతానికి ఆ ప్రాంతంలో తమకు ఇష్టం వచ్చిన వారిని చిత్తం వచ్చినట్లు కాంగ్రెసులో చేర్చుకున్నారు

వారు కాంగ్రెసులో నమ్మకం ఉన్నవాళ్లా కారా? అన్న ప్రశ్న అక్కడ పట్టలేదు.

ఇందువల్ల కాంగ్రెసు కిష్టులతక్కెడ యిరోయింది

ఇతర రాజకీయ పక్షాలలో ఏవో లోపాలు ఉన్నాయని కాంగ్రెసువారు విమర్శిస్తున్నారు

ఆ లోపాలు ఇప్పుడు కాంగ్రెసులోను ప్రవేశించాయి.

ఇదివరకు కాంగ్రెసులో నీ బద్ధమైన సిద్ధాంతమే ప్రధానమై ఉండేది.

ఇప్పుడు ఆ సిద్ధాంతానికి, ఆ సిద్ధాంతానికి అధికారము అధికారములో ఉండటము అన్నవే కాంగ్రెసు స్థితికి, ఉనికికి ప్రధానమై పోయినాయి.

ఈనాడు అధికారంమీద ఉన్న వ్యామోహం చరిత్రలో ఇదివరకు ఎప్పుడూ లేదు

పూర్వం కాంగ్రెసునాయకులు తమ సిద్ధాంతానికి చేతి దైనందిన ప్రజా జీవితాన్ని గూడా అక్కడదిద్దేవారు. ఇప్పుడు అది లేదు.

కాంగ్రెసు బలహీనంగా ఉంటున్నదంటే అందుకు కాంగ్రెసే కారణం అందుకు ఇతరులను నిందించే హక్కు, అర్హత కాంగ్రెసువారికి లేవు

నేడు ఈనాటి వాళ్లు ఇంకా కొంతమంది ఉండటం ఇప్పటి నాయకులలో కొందరిలో కాంగ్రెసు సిద్ధాంతాలపట్ల అచంచలమైన విశ్వాసం నెలకొనిపి ఉండడము. ప్రజలలో కాంగ్రెసు అంటే అనూదాసంగా ఉన్న విశ్వాసము సడలకపోవడము మొదలైనవి ఉండి కాంగ్రెసును ప్రజలలో నిల్పుతున్నాయి

అంతేగాక కాంగ్రెసులో లోపాలు ఎన్నివున్నా, ఆ పార్టీ దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థను నిల్పి, ఆ ప్రకారం నడుస్తున్నది.

ఇదే కాంగ్రెసు బలం

ప్రతిపక్షాలు ఉన్నాయంటే వానిలో ఏ ఒక్క పక్షానికీ సార్వత్రికమైన బలంగాని, కాంగ్రెసు స్థానే అధికారంలోకివచ్చి ఆ అధికారాన్ని నిర్వహించగల దక్షతగాని లేవు.

ప్రజాస్వామ్యంలో ముఖ్యంగా పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షము క ప్రతిపక్షాలు ఉండటం. అవి అధికారంలోనికి రావటంకోసం ప్రయత్నం చెయ్యడం సహజం.

కాని మన దేశంలో ప్రతిపక్షాలకు కాంగ్రెసును ఓడించడం మినహా వేరే లక్ష్యం లేదు

ఈ ప్రతిపక్షాలలో ఏ ఒక్కటిగాని, లేక అన్ని కలిసిగాని సర్వ సమర్థమైనవి కాదనడానికి, ఈ ప్రతిపక్షాలు చేసుకొన్న ఎన్నికల ఏర్పాట్లే ఉదాహరణం.

ఈ ప్రతిపక్షాలలో ప్రజాస్వామ్యంలో విశ్వాసం ఉన్నవి కొన్ని, లేనివి కొన్ని ఉన్నాయి.

ప్రజాస్వామ్యంలో విశ్వాసంఉన్న పార్టీలన్నీ ఒక పద్ధతిలో ఉండి, ప్రజాస్వామ్యంలో విశ్వాసం లేని పార్టీలతో పొత్తు పెట్టుకోకుండా ఉంటే అది ధర్మంగా ఉండేది.

కాంగ్రెసును అధికారంలోంచి తొలగించటమే ముఖ్యం, తక్కినవి కాదు అనే వాదం ప్రమాదభూయిష్టమైంది.

సర్వ సమర్థమైన ఇంకొక్కటి రూపుకట్టని పరిస్థితిలో ఈ రకమైన ఆలోచన అవ్యవస్థకు దారితీస్తుంది. అరాచకానికి పునాది వేస్తుంది.

కాంగ్రెసు గెలవవల్ల దేశంలో సుస్థిరతఉంది, లేకపోతే లేదు అన్నవాదం ఇంకొకటి ఉంది ఇది సమంజసం కావచ్చు; కాకపోవచ్చు కాని సుస్థిరత, కాంగ్రెసును అధికారంలోంచి తొలగించడము ఒక్కటికాదు అంటే, అది ఒక విధంగా సబబు; ఒక విధంగా జే సబబు

ప్రజాస్వామ్యం కోసం కాంగ్రెసును అధికారంలోంచి తొలగించాలి అనడం ఎంత సబబో, ప్రజాస్వామ్యం కోసం కాంగ్రెసును అధికారంలో వుంచా లనడంకూడా అంతే సబబు.

ఇప్పటి ఇప్పుడు ప్రజాస్వామ్యము, ఆ ప్రజాస్వామ్యాన్ని రక్షించడము అన్నవి ప్రధానమైన విషయాలు.

ఇదే ఇప్పుడు దేశం చూడవలసిన, మనస్సుకు పట్టించుకోవలసిన విషయం.

ఇప్పుడు దేశంలో ప్రజాస్వామ్యాన్ని రక్షించ గలిగింది కాంగ్రెసు ఒక్కటే అన్న మాటను కాదనడం కష్టం.

దేశం అంతటా వ్యాప్తిగల పార్టీ కాంగ్రెసు.

దేశాన్ని ఏకాకారంగా ఉంచగలిగిన పార్టీ ఇప్పుడుగూడా కాంగ్రెసే.

ఈ కారణాలనుబట్టి ప్రజలు కాంగ్రెసును మన్నించడం అవసరం.

ప్రజాస్వామ్యం మనుగడకు వ్యక్తి శీలము, నిజాయితీ, నీతి ముఖ్య ధర్మాలు.

ప్రజలు ఇప్పుడు అట్టి శీలము, నిజాయితీ, నీతిగల అభ్యర్థులను కూడా మన్నించవచ్చు.

అంతేగాని ప్రజాస్వామ్యమనే ఆయుధంతో ప్రజాస్వామ్యాన్నే నాశనంచేయ బూనుకొన్నవారిని మాత్రం ప్రజలు ఏ సందర్భములోను మన్నించకూడదు.

ఈ ఎన్నికలలో దేశానికి ఇటువంటి ప్రమాదం ఏర్పడకుండా ప్రజలు చూచుకోనవలసి ఉంది.

ఇదే ఇప్పుడు ప్రజల బాధ్యత.

ఉయ్యూరు - కాకాని

ఈ ఎన్నికలలో కృష్ణాజిల్లాలోని ఒక లక్ష్యంలో కూడా కీలకమైన నియోజక వర్గంగా ఉయ్యూరు నియోజక వర్గం రూపొందింది. "చిక్కు కాకాని" అని ప్రసిద్ధి పొందిన శ్రీ కాకాని వెంకటరత్నం ఇక్కడ కాంగ్రెసు అభ్యర్థి. కాంగ్రెసులోని ఒక వర్గములోనూ అన్ని ప్రయత్నాలు జరుగుతున్న ఇండిపెండెంటు శ్రీ కడియాల వెంకటేశ్వరరావు వారికి ప్రత్యర్థి. ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి పోటీచేస్తున్న పర్చూరు (గుంటూరుజిల్లా) నియోజకవర్గం తర్వాత, రాష్ట్ర, నలుమూలల ఈనాడు నలుగురి నోట విన వస్తున్నమాట "ఉయ్యూరులో కాకాని గంగరి ఏమిటి ?" అని.

ఉయ్యూరులో శ్రీ కాకాని ప్రత్యేక పోటీని ఎదుర్కొనటం కొత్తకాదు. 1955 లోను 1962 లోనుకూడా ఆయనకు ప్రత్యేక పోటీ ఉంది. అయితే అది కమ్యూనిస్టు, స్వతంత్రపార్టీలనుంచి వచ్చింది. అయితే ఆ పార్టీలకు విడివిడిగాను, ఉమ్మడిగాను ఆయన గట్టిగానే పోటీ ఇచ్చారు. అప్పుడు పోటీ పార్టీలు మాత్రమేకాక, స్థానికంగా పంచాయితీలో సమితి సొసైటీ బ్యాంకు వ్యవహారాలలో ఆయన చేతుల్లో చిత్తు అయినవారుకూడా కలిసి ఒక ఇండిపెండెంటును ముందు పెట్టుకొని ఇప్పుడు ఈ పోటీకి తలపడ్డారు.

ప్రతిపక్షాలు ఎన్నికలసంఘంలో పదకొండవ స్థానానికి జరిగిన గొప్ప పోటీలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రతినిధిగా కాకాని ఎన్నిక కావడంతో జిల్లాస్థాయిలోనేకాక, రాష్ట్రస్థాయిలో శ్రీ కాకాని ప్రతిష్ట పెరిగింది. దానిని విరగగొట్టడం రాష్ట్రస్థాయిలోనేకాక, జిల్లాస్థాయిలోకూడ ప్రస్తుత పక్షములోని వ్యతిరేక వర్గంవారి లక్ష్యం అయింది.

ఈ 11 వ స్థానానికి ఎన్నిక జరిగినప్పుడు కృష్ణాజిల్లా వారైన మంత్రులు ముఖ్యమంత్రి ప్రత్యర్థి పక్షంలోవుండి శ్రీ కాకానికి వ్యతిరేకంగా వోటుచేశారు. పార్టీ వ్యవహారాలకు అతీతంగా వుండి వ్యవహరించుచున్నన శాసన పరిషత్తు అధ్యక్షులవారు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగారు కూడా ఆ 11 వ స్థానం ఎన్నిక ముమ్మరంలోనే కాక, వోటింగులో కూడా పాల్గొని శ్రీ కాకానిని గెలవకుండా చేద్దామని చూచారు. ఆ ఎన్నికలో రెండు సార్లు వోటింగు జరిగింది. రెండు సార్లూ బ్రహ్మయ్యగారు తమ వోటును శ్రీ కాకానికి వ్యతిరేకంగానే ఉపయోగించారు.

ఆ ఎన్నిక వారిలో శ్రీ కాకానిపై కసిని పెంచింది. ఇప్పుడు ఈనియోజక వర్గంలో అప్పుడు తమకు సంభవించిన కసిని, ఉడుకు మోతుతనాన్ని తీర్చుకోవాలని చూస్తున్నారని పదిమంది అనుకుంటున్నారు.

ఈ నియోజక వర్గంలో శ్రీకాకాని గెలిస్తే, జిల్లాలోను, ఎన్నికల అనంతరం కాంగ్రెసు ఏర్పరచబోయే మంత్రి వర్గంలోను తమ భవిష్యత్తు ఏమై పోతుందోనన్న భయంకూడా వీరికి పట్టిందని కొందరు అంటున్నారు. ఆ భయం కలగడంవల్లనే, వీరు తమ మండీ మార్బాలాలతో కాంగ్రెసు ప్రత్యర్థి వర్గాలు నిలిపిన అభ్యర్థిని పరోక్షంగా బలపరచడం జరుగుతూ వుందని చెబుతున్నారు.

ఈరకమైన అభిప్రాయాలతోనే వారు తమ పార్టీ అయినటువంటి కాంగ్రెసు యొక్క ప్రతిష్ట ఏమై పోతుంది అనే వెరపు కూడా లేకుండా ప్రతిపక్షాలతో కలిసి వ్యవహరిస్తున్నారని అంతా బహిరంగంగానే వ్యాఖ్యానిస్తున్నారు.

ఈ విధంగా ఈ నియోజక వర్గంలో బాహ్య శత్రువులేకాక, అంతఃశత్రువులను కూడా ఎదుర్కొని పోరాటం సాగించవలసిన అవసరం శ్రీ కాకానికి ఏర్పడిపోయిందన్నమాట పదిమందినోట వినవస్తున్నది.

అసలు అదిసరే శ్రీ కాకానికి అధ్యక్షం దురదృష్టంలేదా ఇదే. జిల్లాలో కాంగ్రెసు సంఘ అధ్యక్షపదవి మొదలు జిల్లాబోర్డు ప్రెసిడెంటు గిసిదరకు ప్రత్యేకమైన ప్రతిఘటన లేకుండా ఆయన ఎన్నిక అయినపరిస్థితి లేదు. తీవ్ర ప్రతిఘటనలోకూడిన ప్రతి ఎన్నిక ఆయన కీర్తి ప్రతిష్టలను పెంచింది. కృష్ణాజిల్లాలో కమ్యూనిస్టులను ప్రతిఘటించిన ఘనత, వారిని వోడించి, జిల్లాలో కాంగ్రెసు ప్రతిష్టను పెంచిన ఘనతకూడా శ్రీ కాకానిదే. అంతేకాదు.కాంగ్రెసులోకూడా పెద్దలుగా ముద్ర వేసుకున్నవారికి ఎదురుగానిలిచి ప్రజల ప్రతినిధి, "ఉక్కు మనిషి" అని పించుకున్న వ్యక్తి శ్రీ కాకాని. అందువల్లనే పదవులులేకపోయినా,కృష్ణాజిల్లాలో పదవిలోకి

[ఆంధ్రపత్రిక ప్రత్యేకప్రతినిధి]

రాగల ప్రతి సందర్భంలోనూ శ్రీ కాకానికి తీవ్రమైన పోటీ తప్పదేమో అని విధంగా ఆయన తన చరిత్రను తానే సృష్టించుకున్నాడు.

కృష్ణాజిల్లాలో శ్రీ కాకాని చరిత్ర విచిత్రంగా కనిపిస్తుంది. కమ్యూనిస్టులను ఆయన పనికట్టుకుని వోడించాడు. కాని కమ్యూనిస్టులకు బలం ఛస్తే బీదప్రజలేకాన్ని ఆయన విస్మరించలేదు. వారిని తనకు అండగా చేసుకొన్నాడు. ప్రజల మనిషి అనిపించుకున్నాడు. అదే కొందరిలో ఆయనపట్ల అసూయతను, ద్వేషాన్ని పెంచింది. స్వతంత్రపార్టీ రూపం పొందింది. ఇప్పుడు కాంగ్రెసులోని కొందరు కూడా దీనికి తోడ్పడినారు. కాని గతఎన్నికలలో ఆ రీతి అవజయంపొందింది.పదవిలోఉన్నవారికంటే ఎక్కువగా పదవిలో లేని శ్రీ కాకానివల్ల ప్రభుత్వములో ప్రజోపయోగకరమైన పనులు జరగడం కొంచెం కంటగింపుకు కారణం అయింది. ఆయనలోని భల్లూకపు పట్టుదల్యం వ్యతిరేకులను పెంచింది. అదే ఇప్పుడు ఇండిపెండెంటు అభ్యర్థి రూపంగా దాల్చింది. శ్రీ కాకానిని తిరిగి అగ్నిపరీక్షకు గురిచేసింది.

ఈ అగ్ని పరీక్షలో నెగ్గగలడా ? లేదా ? అన్న ప్రశ్నకు అనుకూల, వ్యతిరేక సమాధానాలు ఆయన నియోజకవర్గంలో వినవస్తున్నవి. గ్రామపంచాయితీ వివాదాలు, సమితిలో అభిప్రాయభేదాలు, చెరుకు ఉత్పత్తిదారుల సంఘం తగాదాలు, టీచర్ల ట్రాన్స్ఫర్లు, పారిజాతాలకు ఇండ్ల స్థలాలు, పాఠశాలల నిర్మాణం, రోడ్లు వేయించడం, బస్సు పర్మిటు దార్లఅభిమానం, కొందరు భూస్వాముల అందదండలను గురించి శ్రీ కాకానిపై ఆక్షేపణలు అభిప్రాయభేదాలు అనేకం వినవస్తాయి. కాని ప్రజాస్వామ్యంలో పార్టీ కట్టనివాడు వాడుకుడుగా నిలవలేడు. పార్టీ కట్టాలంటే అనుయాయులతోపాటు వ్యతిరేకులుకూడా ఉండితీరగలరు,అధిమహాజనుని శ్రీ కాకానిని నమ్మించెవారు అంటారు. అయితే ఆయన పట్టుదలగల కార్యకర్త అని, ఇరవైనాలుగు గంటలు పనిలోఉంటే పని చేస్తున్నారు. మధ్యాహ్నం 2 గంటలప్పుడు ఎండ బాగా కాస్తున్నా ఒక స్త్రీ తన యింటి గోడకు రంగు నీళ్లు గీస్తూ కుంచెతో శ్రీ కాకానికి అనుకూలంగా వ్యాఖ్యలు ప్రాయటం చాలా ఆశ్చర్యంగా కనిపించింది.

ఏవైనా ముప్పుమూలు గ్రామం వెళ్లితే ఆ గ్రామంలోకి వెళ్లే రోడ్డంతా రెండు మూడు ఫర్లాంగుల దూరం కనిపించే విధంగా జెండాలు ప్రదర్శనం చేస్తూ ఆ గ్రామంలో కాంగ్రెసుకు ఒక్క వోటైనా పడ్డదా అని సందేహం కలగకతీరదు. కాని నిజం ఆలోచిస్తే ఆ గ్రామంలో అత్యధిక భాగం వోట్లు కాంగ్రెసుకేపడి స్పష్టమవుతుంది. గత ఎన్నికలలోనే ఎంతో మెజారిటీ సాధించిన కాంగ్రెసు ఈసారి ఎంతకు అధిక మెజారిటీ సాధించగలదు అని ఆ గ్రామానివాసి శ్రీ శ్రీనివాసరావు స్పష్టం చేశారు.

మొత్తం మీద ఉయ్యూరు నియోజక వర్గంలో శ్రీ కాకానికి పోటీగా కుల, మత, ధన, పార్టీ శక్తులు సంఘటితం కావటమే కాక, బాహ్య శత్రువులు లాగ కాంగ్రెసువారులే కొందరు లోపలికాళ్లు చూచుకొని ఆయనను గట్టి దెబ్బ తీయాలని ఎంతో ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పుడు ఈ నియోజకవర్గంలో పోటీ ఇంత విచిత్రంగా పోటీ అవుతుందని ఎవరూ ఊహించలేదు. ఈ నియోజకవర్గంలో 52 గ్రామాలలోను ఈనాడు ఇండిపెండెంటు అభ్యర్థి వైపునకు మొగ్గు చూపే గ్రామాలు పన్నెండు వున్నాయి. వీనిలో కపిలేశ్వరపురం, పీరంకి, కూడేరు, కృష్ణాపురం, నందమూరు, కల్వపాముల, బోళ్ళపాడు, చిన వోగిరాల, యాదేమూరు, కొమ్మమూరు, కనుపర్తి, పింటాడ వగైరా గ్రామాలు వున్నాయి. అంతేకాదు. ఇందుపల్లి, మర్రివాడ, కాటూరు, దావులూరు, చుండేంద్రపాలెం, ఉయ్యూరు, తాడంకి, గోపువానిపాలెం, పుల్లపూడి, మామిళ్లపల్లి, పమిడిముక్కల, అమీనపురం గురువిందపల్లి ముసలకపర్లి, అయితాలూరు, అయినపూర తెమ్మాలు వారి పాలెం, తేలగుడి వగైరా గ్రామాలలో శ్రీకాకానితోపాటు ఇండిపెండెంటు అభ్యర్థికి కూడా చెరి సమానంగా వోట్లు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. పోతే శ్రీ కాకానికిందు మెజారిటీ ఇచ్చే గ్రామాలు సుమారు 22 వరకు వున్నాయి. అందులో ఏడు చిన్న గ్రామాలు వందకు లోపు మెజారిటీ ఇవ్వవచ్చు. రెండు వందలకు పైగా మెజారిటీ ఇవ్వగల గ్రామాలలో మామిడికొండ, గురజాడ, గండిగుంట, ఆకుమూరు, పెదవోగిరాల, కడపకొల్లు, ముదునూరు, వంగమూరు, పామర్రుతుపురం, అగ్నివర్రు, పైడికొండలపాలెం, పేమూరు, పలేలంక, లంకఎర్లి, పెనుమర్లు వగైరాలు వున్నాయి.

గ్రామాల వారీగా చూస్తే శ్రీ కాకాబలానికి "పరిధవాలు" కొన్ని కనిపిస్తున్నాయి. అవే ఆయన హంగు, ఆర్గనైజేషన్, చిన్న పని అయినా, పెద్ద పని అయినా ఆయనకు "తలలో నాలుక" వంటి వ్యక్తులు కార్యకర్తలు అన్ని గ్రామాలలో వున్నారు. వారితో ఆయనకు పన్నిహిత పరిచయం, ఆత్మీయతవుంది. అదే ఈ నియోజక వర్గాన్ని "కాకాని కంచుకోటగా" తయారు చేసింది.

1962 లో ఎన్నికలలో ఈ నియోజక వర్గంలో కాంగ్రెసు అభ్యర్థిగా పోటీ చేసిన శ్రీ కాకాని వెంకటరత్నానికి 21800 వోట్లు వచ్చాయి. కమ్యూనిస్టు అభ్యర్థి కడియాల గోపాలరావుకు 18,673 వోట్లు వచ్చాయి. స్వతంత్ర పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన శ్రీ కొడాలి ఉమా మహేశ్వరరావుకు 4053 వోట్లు వచ్చాయి. అయితే గత ఎన్నికలలో స్వతంత్ర పార్టీకి వచ్చిన 4053 వోట్లలో చాలా భాగం మూడింట రెండు భాగాలకు పైగా కాంగ్రెసు అభ్యర్థికే రాగలవనిఆశింపబడుతోంది.తమఅభ్యర్థి పనిరూపోటీలో లేరు కాబట్టి, పెద్ద పెద్ద భూస్వాములు ఈ పర్యాయం కూడా ప్రధాన అభ్యర్థికి వోటు చేసినా మధ్య తరగతి, రైతాంగం హరిజనులు కాంగ్రెసుకే వోటు చేస్తారు. కమ్యూనిస్టు వోట్లలోకూడా చీలిక వుంది. నికనకనే శ్రీ కాకాని విజయంతథ్యమని చాలామంది నమ్ముతున్నారు.

ప్రచార స్వరూపం

ఈ నియోజక వర్గంలో ప్రచారం ఎక్కువగా అండాల ద్వారా జరుగుతున్నట్లు కనిపిస్తోంది. ఉయ్యూరు పట్టణం ఒకజెండా నగరంలాగా రూపొందింది. ప్రతి ప్రతి యింటికీ ఏదో ఒక జెండా ఉండటం కాదు యిక్కడి విశేషం. అనేక చెట్లకు యిండ్లకు అనేక పార్టీల జెండాలు కలిసి కనిపిస్తాయి. ఇందులో మధ్యస్థపక్ష కాంగ్రెసు త్రివర్ణ పతాకం కూడా కనిపించి ఆశ్చర్యంతో అడగ్గా ఒక వోటరు మహాశయుడు ప్రంటులో కాంగ్రెసు కూడా ఉంది కదా అని అన్నారు. ప్రత్యర్థిపక్ష ప్రచార శకటానికి అయిదారు రకాల జెండాలు కట్టి తిరగటంతో కాంగ్రెసు ప్రచారంలో కూడా కాబుకు అయిదారు కాంగ్రెసు జెండాలు కట్టటం జరుగుతోంది.

చిన్న వోగిరాల, పెద్ద వోగిరాల గ్రామాలు కమ్యూనిస్టు ప్రాబల్య కేంద్రాలు. ఈ గ్రామాలకు దారితీసే వంతెనకు యిరువైపులా కనీసం ఫర్లాంగు దూరమైనా ప్రంటు జెండాల ప్రదర్శనం కనిపిస్తోంది. కాని గ్రామాలలోకి పోతే గ్రామాల మీద కాంగ్రెసు పతాకం ధీమాగా ఎగురుతోంది.

కాటూరు గ్రామంలో ఒక చిన్న తం కనిపిస్తోంది. ఒక తాటి చెట్టుకు ప్రంటు జెండా కట్టబడి ఉంది. ఆ చెట్టుకు యింకా ఎత్తుగా మరో తాటిమాను కట్టి, కాంగ్రెసు జెండా కట్టబడింది. దానికి పోటీగా ప్రంటువారు యీ రెండు మానుకు మరో తాటిమాను కట్టి యింకా ఎత్తుగా తమ జెండాను ఎగురవేసుకున్నారు. కాని కొద్ది రోజులకే ఆ మానును పడిపోవడంతో మళ్లీ కట్టుబిట్టం చేసి కట్టించి వేశారు. ఈ మూడవ తాటిచెట్టుకు మరల మరో తాటి మాను కటి కాంగ్రెసు జెండా కట్టాలని ఆ గ్రామ ప్రజలు పట్టుదలగా ఉన్నారు.

పందిమూరు కమ్యూనిస్టుల కేంద్రం. ఈ పర్యాయం చెరిసమానం అయినా చెయ్యాలని అక్కడి కాంగ్రెసు కార్యకర్తలు అమితంగా ప్రజాసేవకు వినియోగించే "పిలుపు" అని అందరూ అంగీకరిస్తారు.

ఇలాంటి "వీర కాకాని" ఎన్నికొనబడిన ఉయ్యూరు నియోజక వర్గంలో మొత్తం 52 గ్రామాలు వున్నాయి. ఇందులో కొన్ని చిన్నవి, కొన్ని పెద్దవి. రాజకీయపార్టీలకు, వ్యక్తి కులుంబ పరమైన కక్షలకు ఛిద్రప్రసిద్ధి చెందాయి. ధనిక—పేద వ్యత్యాసాలు కూడా మెండుగా వున్నాయి. ఇన్నీ ఉయ్యూరు పంచాయితీ సమితి, ఉయ్యూరు భూమి తనఖా బ్యాంకి వ్యవహారాలలో ప్రతిబింబిస్తూ వుంటాయి.

ఉయ్యూరు సమితిలోని 45 పంచాయితీ బోర్డులలో కమ్యూనిస్టుల కింద పన్నెండు బోర్డులు అయినవి. మిగిలినవన్నీ కాంగ్రెసువి. కాని ఇందులో 11 పంచాయితీ బోర్డులు శ్రీ కాకానిని స్థానికంగా ఎదిరించే కాంగ్రెసు వర్గీయులకు చెందుతాయి. గ్రామాల వారీగా చూస్తే ఉయ్యూరు నియోజక వర్గంలోని 52 గ్రామాలలోను ఈనాడు ఇండిపెండెంటు అభ్యర్థి వైపునకు మొగ్గు చూపే గ్రామాలు పన్నెండు వున్నాయి. వీనిలో కపిలేశ్వరపురం, పీరంకి, కూడేరు, కృష్ణాపురం, నందమూరు, కల్వపాముల, బోళ్ళపాడు, చిన వోగిరాల, యాదేమూరు, కొమ్మమూరు, కనుపర్తి, పింటాడ వగైరా గ్రామాలు వున్నాయి. అంతేకాదు. ఇందుపల్లి, మర్రివాడ, కాటూరు, దావులూరు, చుండేంద్రపాలెం, ఉయ్యూరు, తాడంకి, గోపువానిపాలెం, పుల్లపూడి, మామిళ్లపల్లి, పమిడిముక్కల, అమీనపురం గురువిందపల్లి ముసలకపర్లి, అయితాలూరు, అయినపూర తెమ్మాలు వారి పాలెం, తేలగుడి వగైరా గ్రామాలలో శ్రీకాకానితోపాటు ఇండిపెండెంటు అభ్యర్థికి కూడా చెరి సమానంగా వోట్లు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. పోతే శ్రీ కాకానికిందు మెజారిటీ ఇచ్చే గ్రామాలు సుమారు 22 వరకు వున్నాయి. అందులో ఏడు చిన్న గ్రామాలు వందకు లోపు మెజారిటీ ఇవ్వవచ్చు. రెండు వందలకు పైగా మెజారిటీ ఇవ్వగల గ్రామాలలో మామిడికొండ, గురజాడ, గండిగుంట, ఆకుమూరు, పెదవోగిరాల, కడపకొల్లు, ముదునూరు, వంగమూరు, పామర్రుతుపురం, అగ్నివర్రు, పైడికొండలపాలెం, పేమూరు, పలేలంక, లంకఎర్లి, పెనుమర్లు వగైరాలు వున్నాయి.

గ్రామాల వారీగా చూస్తే శ్రీ కాకాబలానికి "పరిధవాలు" కొన్ని కనిపిస్తున్నాయి. అవే ఆయన హంగు, ఆర్గనైజేషన్, చిన్న పని అయినా, పెద్ద పని అయినా ఆయనకు "తలలో నాలుక" వంటి వ్యక్తులు కార్యకర్తలు అన్ని గ్రామాలలో వున్నారు. వారితో ఆయనకు పన్నిహిత పరిచయం, ఆత్మీయతవుంది. అదే ఈ నియోజక వర్గాన్ని "కాకాని కంచుకోటగా" తయారు చేసింది.

1962 లో ఎన్నికలలో ఈ నియోజక వర్గంలో కాంగ్రెసు అభ్యర్థిగా పోటీ చేసిన శ్రీ కాకాని వెంకటరత్నానికి 21800 వోట్లు వచ్చాయి. కమ్యూనిస్టు అభ్యర్థి కడియాల గోపాలరావుకు 18,673 వోట్లు వచ్చాయి. స్వతంత్ర పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన శ్రీ కొడాలి ఉమా మహేశ్వరరావుకు 4053 వోట్లు వచ్చాయి. అయితే గత ఎన్నికలలో స్వతంత్ర పార్టీకి వచ్చిన 4053 వోట్లలో చాలా భాగం మూడింట రెండు భాగాలకు పైగా కాంగ్రెసు అభ్యర్థికే రాగలవనిఆశింపబడుతోంది.తమఅభ్యర్థి పనిరూపోటీలో లేరు కాబట్టి, పెద్ద పెద్ద భూస్వాములు ఈ పర్యాయం కూడా ప్రంటు అభ్యర్థికి వోటు చేసినా మధ్య తరగతి, రైతాంగం హరిజనులు కాంగ్రెసుకే వోటు చేస్తారు. కమ్యూనిస్టు వోట్లలోకూడా చీలిక వుంది. నికనకనే శ్రీ కాకాని విజయంతథ్యమని చాలామంది నమ్ముతున్నారు.

ప్రచార స్వరూపం

ఈ నియోజక వర్గంలో ప్రచారం ఎక్కువగా అండాల ద్వారా జరుగుతున్నట్లు కనిపిస్తోంది. ఉయ్యూరు పట్టణం ఒకజెండా నగరంలాగా రూపొందింది. ప్రతి ప్రతి యింటికీ ఏదో ఒక జెండా ఉండటం కాదు యిక్కడి విశేషం. అనేక చెట్లకు యిండ్లకు అనేక పార్టీల జెండాలు కలిసి కనిపిస్తాయి. ఇందులో మధ్యస్థపక్ష కాంగ్రెసు త్రివర్ణ పతాకం కూడా కనిపించి ఆశ్చర్యంతో అడగ్గా ఒక వోటరు మహాశయుడు ప్రంటులో కాంగ్రెసు కూడా ఉంది కదా అని అన్నారు. ప్రత్యర్థిపక్ష ప్రచార శకటానికి అయిదారు రకాల జెండాలు కట్టి తిరగటంతో కాంగ్రెసు ప్రచారంలో కూడా కాబుకు అయిదారు కాంగ్రెసు జెండాలు కట్టటం జరుగుతోంది.

చిన్న వోగిరాల, పెద్ద వోగిరాల గ్రామాలు కమ్యూనిస్టు ప్రాబల్య కేంద్రాలు. ఈ గ్రామాలకు దారితీసే వంతెనకు యిరువైపులా కనీసం ఫర్లాంగు దూరమైనా ప్రంటు జెండాల ప్రదర్శనం కనిపిస్తోంది. కాని గ్రామాలలోకి పోతే గ్రామాల మీద కాంగ్రెసు పతాకం ధీమాగా ఎగురుతోంది.

కాటూరు గ్రామంలో ఒక చిన్న తం కనిపిస్తోంది. ఒక తాటి చెట్టుకు ప్రంటు జెండా కట్టబడి ఉంది. ఆ చెట్టుకు యింకా ఎత్తుగా మరో తాటిమాను కట్టి, కాంగ్రెసు జెండా కట్టబడింది. దానికి పోటీగా ప్రంటువారు యీ రెండు మానుకు మరో తాటిమాను కట్టి యింకా ఎత్తుగా తమ జెండాను ఎగురవేసుకున్నారు. కాని కొద్ది రోజులకే ఆ మానును పడిపోవడంతో మళ్లీ కట్టుబిట్టం చేసి కట్టించి వేశారు. ఈ మూడవ తాటిచెట్టుకు మరల మరో తాటి మాను కటి కాంగ్రెసు జెండా కట్టాలని ఆ గ్రామ ప్రజలు పట్టుదలగా ఉన్నారు.

పందిమూరు కమ్యూనిస్టుల కేంద్రం. ఈ పర్యాయం చెరిసమానం అయినా చెయ్యాలని అక్కడి కాంగ్రెసు కార్యకర్తలు అమితంగా

అమెరికాతో శాంతి చర్చలకుహనోయ్ సమ్మతి

హనోయ్‌కి లభించినట్లు 'న్యూస్‌వీక్' పత్రిక వెల్లడి: మాస్కో జోక్యంపనికిరాదని షరతు

న్యూయార్కు, ఫిబ్రవరి 13 : పరిస్థితి అనుకూలంగా వున్నట్లు కనిపించినప్పుడు, అమెరికాతో నేరుగా శాంతి సంభాషణలు ప్రారంభించవచ్చునని ఉత్తర వియత్నామ్ ప్రభుత్వానికి మావో సే టుంగ్ అనుమతి లభించినట్లు తూర్పు యూరపియన్ వర్గాల ద్వారా తెలియవచ్చిందని 'న్యూస్‌వీక్' అనే ఎత్రిక నిన్న ప్రకటించింది.

అయితే మావో ఇందుకు ఒక షరతు విధించాడని ఈ పత్రిక పేర్కొన్నది. "ఎట్టి పరిస్థితిలోనూ హనోయ్ ప్రభుత్వం మాత్రం సంభాషణలు జరపరాదు. నేరుగా అమెరికాతోగాని, లేక పెకింగ్‌కు లంకెకారయులవైన మరే తటస్థ దేశంద్వారాగాని, సంభాషణలు జరగాలి" అని మావో షరతు విధించాడు.

తూర్పు యూరపియన్ వర్గాలద్వారా వెల్లడయిన ఈ సమాచారం అమెరికా విదేశాంగ శాఖకు గతవారములోనే అందింది. తీన్ని విదేశాంగ శాఖవారు జాగ్రత్తగా పరిశీలిస్తున్నారనికూడా 'న్యూస్ వీక్' తెలిపింది.

ఉత్తర వియత్నాం, అమెరికాల మధ్య కెయిరోలో పరికోతకాలంపాటు రహస్

ఎన్నికల చిత్రం 16

నెల్లూరు జిల్లాలో "రెండు ఆవుల దూడలు"

రాష్ట్ర రాజకీయాలలో నెల్లూరు జిల్లాకు "రెండు ఆవులదూడ" అనే ప్రసిద్ధి వుంది. అటు రాయలసీమకు, ఇటు సర్కారు జిల్లాలకు మధ్యగా వున్నందున ఈ జిల్లాకు ఈ జిల్లా నాయకులకు ఆ పేరు వచ్చింది. ఇలా వచ్చిన పేరుకు తగ్గట్టుగానే, ఈ ఎన్నికలలో ఆ పార్టీ ఈ పార్టీ అనే భేదం లేకుండా "రెండు ఆవుల దూడలు" వంటి అభ్యర్థులు చాలమంది పోటీ చేస్తున్నారు. జిల్లా మొత్తం మీద ఏ పార్టీ వారు ఏ అభ్యర్థిని ఎక్కడ బలపరుస్తున్నారుఅనేది తెలుసుకోవడం కష్టంగా వుంది. నూట్లూరుపేటనుంచి బుచ్చిరెడ్డి పాళెం, నెల్లూరువరకు బస్సులో ప్రయాణం చేస్తే ఎడ్ల కాంగ్రెసు, సైకిల్ కాంగ్రెసు అనే మాటలు తరుచుగా వినవస్తున్నవి. ఇక్కడ ఎడ్ల కాంగ్రెసు అంటే కాంగ్రెసు అధికార అభ్యర్థులు అని అర్థం. సైకిల్ కాంగ్రెసు అంటే అధికార అభ్యర్థులకు పోటీగా నిలబెట్టిన కాంగ్రెసు ఇండిపెండెంట్లు అని అర్థం. నెల్లూరునుంచి సీగనపల్లి, కందుకూరు వైపుకు బస్సు ప్రయాణం చేస్తే మరి రెండు మాటలు వినవస్తాయి. ఒకటి కోడెల కాంగ్రెసు. రెండు నక్షత్రం కాంగ్రెసు. ఇందులో కోడెలకాంగ్రెసు అంటే అధికార అభ్యర్థులు. నక్షత్రం కాంగ్రెసు అంటే, కాంగ్రెసులో ఒకవర్గం వారు బలపరుస్తున్న స్వతంత్ర పార్టీ అభ్యర్థులని అర్థం.

నెల్లూరు జిల్లాలో ఈ విపరీత స్థితికి కారణం కొన్ని ప్రసిద్ధ కుటుంబాలు, వ్యక్తులు వదవులు. పెన్నసీమకి ఉత్తరాన వున్న కావలి కందుకూరు డివిజన్‌లో కమ్మవారి ప్రాబల్యం హెచ్చు. వల్లమోతు వారు, ఎనివారు, ఐట్టిపాటివారు, ధనెంకులవారు రావిపాటివారి. ఈ ప్రాంతంలో బలుకుబడి. శ్రీ చెంచు రామానాయుడు, శ్రీ జి. సి. కొండయ్య, స్వతంత్ర పార్టీలో శ్రీ దివి కొండయ్య చౌదరి, శ్రీ ధనెంకుల నరసింహం ప్రభృతులు ప్రముఖులు. జిల్లా స్థాయిని కాంగ్రెసులో వున్న రెండు గ్రూపులలోను ముఖ్యమంత్రి వర్గానికి, చెందిన మంత్రి చెంచురామానాయుడు, శ్రీ జి. సి. కొండయ్యల వలుకుబడి ఈ ప్రాంతంలో హెచ్చు. శ్రీ కిదారి దశరథరామిరెడ్డి, శ్రీ వెంకురెడ్డి ప్రభృతులు పోరి వచ్చిన వున్నారు. 1955 వ్యతిరేకరాగా వ్యతిరేకులు ఈ ప్రాంతంలో స్వతంత్ర పార్టీ అభ్యర్థులుగా నిలబడేవారు. కొందరు ఇండిపెండెంట్లకు నక్షత్రం మార్కు (స్వతంత్ర పార్టీ సిద్ధాంతం) ఇచ్చేవారు. మొత్తం మీద కమ్యూనిస్టు పార్టీ ప్రభావం కొన్ని చోట్ల అనుకూలంగాను కొన్ని చోట్ల అనుకూలంగా పనిచేస్తున్నాయి.

అందులో మొదటిది. వ్యక్తుల స్వార్థానికి, స్వప్రయోజనానికి అన్ని పార్టీలు బలియేవుడం. పార్టీలనీతి, క్రమశిక్షణ, సిద్ధాంతాలు బలికావడం. అధికారఅభ్యర్థి "లూనాడు" కాస్తుడు వ్యతిరేకతను రెచ్చగొట్టడం సర్వత్రా కనబడే వర్గరాగా వుంది. కాని నెల్లూరు జిల్లాలో ఇది మరొక మెట్టు పైకి వెళ్ళింది. అధికారఅభ్యర్థి తన వర్గవాడేయినా(నర్సపల్లి)గెలవకపోతే నా రగలడమే అనుకునే స్థితి. గెలిచే యితర అభ్యర్థి తనకు ఇష్టుడుకాదు కనక, ఆ అభ్యర్థిని కాదని గెలిచే అవకాశాలున్న మరొక అభ్యర్థిని (అల్లూరు) గెలిపించడానికి ప్రయత్నించడమనేది కూడా నెల్లూరుజిల్లాలో విపరీతంగా కనవస్తున్నది. అంటేకాదు నిన్నటి వరకు తనకు అప్పుడుగావున్నవారు (సూడాకు) రాజకీయంగా తనలో వుండడంలేదు కనక వోడించాలన్నదికూడా ఈ జిల్లాలో వుంది.

ఈ విధంగా ఆ పార్టీ— ఈ పార్టీ అని కాక నెల్లూరు జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీలు వ్యక్తుల స్వప్రయోజనానికు ఈ ఎన్నికలలో బలి అయినట్టు ఇదివరకు ఎన్నడూ బలికాలేదన్నది తీజిల్లాలో జనప్రాయంగా వుంది. అందువల్లనే ఈ ఎన్నికలలో నెల్లూరు జిల్లాలో జయాపజయాలు వ్యక్తులవేకాని పార్టీలవి కావని సర్వత్రా వినవస్తున్నది. వ్యక్తుల విజయంలోకూడా కమ్యూనిస్టులలో ఫలానా వ్యక్తి, స్వతంత్ర పార్టీలో ఫలానా వ్యక్తి విజయం— అపజయం అని వినిపించకపోవడం, ఫలానా వర్గంవల్ల'' గెలుస్తాడు ఫలానావారు వ్యూహం వ్యూహం వల్ల వోడిపోతాడు అనిచెప్పుకోవడం ఈ జిల్లా ఎన్నికల చిత్రంలోమరింత విచిత్రమైన సంగతిగా ఉంది.

నెల్లూరుకు 1955 లోను 1962 లోను 17 అసెంబ్లీ సీట్లు ఉండేవి. ఇప్పుడు 16 సీట్లు అయ్యాయి. పేదూరులు తెగల నాలుగు (కావలి, వెంకటగిరి, గూడూరు, బుచ్చిరెడ్డి పాళెం) ఉండేవి. ఇప్పుడు మూడు (నర్సపల్లి, సూళ్ళూరుపేట,వెంకటగిరి) అయినాయి. ఇలా ఒక సీటు తగ్గడం షెడ్యూల్‌తెగల సీట్లుమారువల్ల ఆయా ప్రాంతాల నియోజకవర్గాల స్వరూప స్వభావాలలో మార్పులు వచ్చాయి. మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి పోటీ చేస్తున్న రాపూరులోను, ఆయన సోదరుని కుమారుడు శ్రీ ఆనం సంజీవరెడ్డి పోటీచేస్తున్న ఆత్మకూరులోను ఈ మార్పుల ప్రభావాలు కొన్ని చోట్ల అనుకూలంగాను కొన్ని చోట్ల అనుకూలంగా పనిచేస్తున్నాయి.

1955 లో 47 మంది 1962 లో 50 మంది అభ్యర్థులు పోటీచేయగా1967 లో 44 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. వారిలో కాంగ్రెసువారు 16 మంది స్వతంత్ర పార్టీ ఆరు, కమ్యూనిస్టులు ఆరుగురు 4, మిత్రపాలులు 4, జనసంఘం రెండు, ఇండిపెండెంట్లు 12 మంది ఉన్నారు. పార్టీలరీత్యా చూస్తే జిల్లా మొత్తంమీద పోటీ కాంగ్రెసు— స్వతంత్ర— కమ్యూనిస్టు పార్టీ మధ్య జరుగుతున్నదని చెప్పుకోవచ్చు.

1955 లో నలుగురు కమ్యూనిస్టులు ఒక ప్రజాపార్టీ నెల్లూరు జిల్లాలో ఒక ఇండిపెండెంటు, 11 మంది కాంగ్రెసువాదులు గెలుచుకున్నారు. 1962 లో 14 మంది కాంగ్రెసువారు ఇద్దరు కమ్యూనిస్టులు ఒక ఇండిపెండెంటు గెలిచారు. ఈ ఎన్నికలలో కాంగ్రెసుకు 9, స్వతంత్రపార్టీకి 2, ఇండిపెండెంట్లు ఇద్దరు, ఒక కమ్యూనిస్టు గెలవవు భాయం అంటున్నారు. ఎటొచ్చి దాదాపు నిలువదని సీట్లు రెండు (నెల్లూరు, కనిగిరి) ఉన్నాయి.

పోటీల స్వరూపం చూస్తే మూడు ముఖాముఖిపోటీలు 1955 లో 8, 1962 లో 8. ఇప్పుడు 6, ముక్కోణం పోటీలు 1955 లో 4, 1962 లో 5, ఇప్పుడు 8, బహుముఖ పోటీలు 1955 లో 5, 1962 లో 4. ఇప్పుడు 2. అంటే ఇప్పుడు ముక్కోణంపోటీలు హెచ్చుగానే ఉన్నాయి. ఇది ఇండిపెండెంట్లద్వారా ఏదు చోట్ల, జనసంఘం నుంచి ఒక చోట ఉన్నాయి. పోటీల స్వభావం చూచినప్పుడు స్థిరమైన వోట్లు బలంకలిగిన కాంగ్రెసుకు హెచ్చు మేలు జరగాలి. కాని కాంగ్రెసులో సంభవించిన విభేదాలు మేలును కీడుగా పరిణమించినవి. అదీ కాక 1962 లో వెయ్యికి లోపు మెజారిటీతో దర్శి, కొవ్వూరు, నెల్లూరు, సీట్లు కాంగ్రెసు గెలిచింది. స్వల్ప మెజారిటీతో గెలిచిన నర్సపల్లి ఇండిపెండెంటు అభ్యర్థి కాంగ్రెసులో చేరారు. ఇప్పటి ఎన్నికలలో కూడ స్వల్ప మెజారిటీతో నే కనీసం ఎనిమిది సీట్లు కాంగ్రెసు గెలుస్తుందనిపెక్కుమంది భావిస్తున్నారు. దీనికి తగ్గట్టుగా కాంగ్రెసు ఎన్ని సీట్లు గెలుస్తుంది? అన్న ప్రశ్నకు జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖరరెడ్డి ఏడెనిమిది అని, జిల్లా ప్రముఖ కాంగ్రెసు నాయకుడు శ్రీ ఆనం సంజీవరెడ్డి "పస్తే వన్నెండు, లేదా రెండు" అని సమాధానం చెప్పారు.

అన్ని పార్టీలవారిని అన్ని వర్గాలవారిని విచారించి వివరాలు సేకరించి చూచినప్పుడు కాంగ్రెసు పోటీపడిన సీట్లు నాలుగు ముందుగా కనిపించాయి. అవి ఇవి: (1) నర్సపల్లి (2) అల్లూరు (3) ఆత్మకూరు (4) వెంకటగిరి. వీనిలో ఆత్మకూరునుంచి ఆనం సంజీవరెడ్డి పోటీ చేస్తున్నారు. కాంగ్రెసు విజయ అవకాశాలు ఉన్నట్టు ఇవి. (1) దర్శి (2) [illegible] (3) [illegible] 4) కందుకూరు (5) [illegible] కందుకు ఎనుంచి మంత్రి [illegible]

శ్రీ చెంచు రామానాయుడు. కావలినుంచి శ్రీ జి. సి. కొండయ్య పోటీ చేస్తున్నారు.

స్వతంత్ర పార్టీ గెలుచుకొనగల సీట్లు ఉదయగిరి (శ్రీ ధనెంకుల నరసింహం) అత్మకూరు (పి. రామచంద్ర రెడ్డి), కమ్యూనిస్టు లకుబక్కేది నర్సేపల్లి (స్వర్ణమయ్య) ఇండిపెండెంట్లు గెలిచేవి. అల్లూరు (బెజవాడ గోపాలరెడ్డి) వెంకటగిరి (ఎ.వెంకటసుబ్బయ్య) పోటీకాంగ్రెసులో వచ్చిన చిలికల ప్రభావం నాయకులలోను, పొంగూరు రులలోను కనవచ్చు నట్టవోటర్లలో పనిచేయునని, కాంగ్రెసుకు 9 తక్క 12 సీట్లు రావచ్చునని శ్రీ బెజవాడ గోపాలరెడ్డి ప్రభృతులు అభిప్రాయపడుతున్నారు. కథ అదనంగా రాగల సీట్లతో నెల్లూరు, కనిగిరి, వెంకటగిరి చేరవచ్చునని కొందరి అభిప్రాయంగా ఉంది.

జిల్లా మొత్తంమీద తీవ్రమైన పోటీలు రాపూరు, ఆత్మకూరు, కందుకూరు, కావలిలో జరుగుతున్నాయి. జిల్లా కాంగ్రెసులోని ఉభయ వర్గాల నాయకులు ఈ నియోజకవర్గాలనుంచి పోటీచేస్తున్నారు.

రాపూరులో కాంగ్రెసు అభ్యర్థిగా శ్రీ మంత్రి శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి, ఇండిపెండెంటు అభ్యర్థిగా శ్రీ బట్టిపాటి రామిరెడ్డి పోటీ చేస్తున్నారు. నిన్న, మొన్నటివరకుఈరు మిత్రులని వినికిడి. శ్రీ ఎ.సి. ఇంటిరకు తన నియోజకవర్గంలో విరివిగా పర్యటించింది కదవి చెప్పారు. "నేను ఒక్కడిని గెలిచి ప్రయోజనం ఏమిటి ? నలి జిల్లాలు తిరగాలి. మీ పని మీరు చేయండి'' అని అనుచరులకు చెప్పి వెళ్ళారట. ఇక్కడి పెంచాయితీరాజ్యం వ్యవస్థ వీరికి అండగా ఉంది, అయితే కాంగ్రెసులో చీలికల బలహీనతకు దా దానికి తోడుగా ఉంది. రాత్రిపూట వచ్చిపోయే పెద్దలు కలరని ఆలోచనలు ఉన్నాయి. పోటీ అభ్యర్థి తక్కువవాడుకాదు. లక్ష్మల పోటీ అనే మాట సర్వత్రా వినిపిస్తున్నది. ఎ.సి. వ్యతిరేక శక్తుల విజృంభణ హెచ్చుగా ఉంది. నియోజకవర్గ స్వభావం మారింది. ఆత్మకూరులోని వీరి అనుభవిర్కా కొత్తగా కలిసినది. ఈ పిర్కాలోని ఇండిపెండెంటు అభ్యర్థి రామిరెడ్డి. ఆయన బంధువులు పొద్దుగా పొడలకూరుపిర్కాలో వున్నారు. పోటీసవాలు ఉజ్జీ అని, జయాపజయాలు పొదలకూరు, వీరిపూరు పిర్కాలలో నిర్ణయం కాగలదని గట్టిగా చెబుతున్నారు. ఎవ్వరు గెలిచినా పందల వ్యత్యాసమే అంటున్నారు. ఫిబ్రవరి 21వ ఇక్కడ ఎన్నిక జరుగుతుంది కనుక జిల్లా యావత్తు వచ్చి పడుతుందని చెప్పుకుంటున్నారు. ఈ సారి ఇచ్చట శ్రీ ఎ. సి. విజయం శిల్పిలుగుర్తిపడక కాదు అంటున్నారు.

ఆత్మకూరులో పోటీచేస్తున్నదివిసి. పోదరుని కుమారుడు శ్రీ ఆనం సంజీవరెడ్డి, మిత్రులను, శత్రువులుగా మార్చుకున్నారు. గెలుపు అనుకున్నంత సులభంకాదని అందరూ అంగీకరిస్తున్నారు.

కందుకూరులో మంత్రి శ్రీ చెంచురామానాయుడుతో డాక్టర్ వి.ఎం. కోటారెడ్డి స్వతంత్రపార్టీగా పోటీకున్నాడు. పేరుకు స్వతంత్రకాని యథార్థానికి కాంగ్రెసులోని పరార్థి వర్గ ప్రతినిధి అని అందరికీ తెలుసు. వారికి అండగా ఉన్న సమితి అధ్యక్షులు వారి రాజకీయాలుకూడా స్థానికులకు విదితమే. కాని చెంచురామానాయుడుగారి సంచితమును, నెమ్మది, సరళత పేరుప్రతిష్టలు ఆయనకు విజయచిహ్నాలుగా ఉండడమేకాక, ఈ ప్రాంతంలోని ఎరి పూడు సీట్లలో ఆప్రభావం పనిచేస్తున్నది. ఒక్క మాటలో చెప్పాలంటే ఇది సంచితవానికి ధనానికి మధ్య పోటీగా ఉంది.

కావలిలో పోటీచేస్తున్న కాంగ్రెసు అభ్యర్థి శ్రీ జి.సి. కొండయ్య. నియోజకవర్గానికి కొత్త వ్యక్తి. కాని జిల్లా పరిషత్తు ఉపాధ్యక్షులు శ్రీ గొట్టిపాటి కొండనాయుడు స్థానికులు. వింజమూరు సమితి అధ్యక్షులు శ్రీ కొండయ్యకు కుడిభుజంగా నిలిచారు. స్థానిక యువకులలో శ్రీ కొండయ్యకు గెలిపించుకోవాలనే పట్టుదల ఉంది. పల్లెలలో కాంగ్రెసు బలం ఉంది. కాని కాలితాకాకా సమితి కాంగ్రెసు ప్రత్యర్థివర్గం చేతిలో ఉంది. కనుకనునుమే కాంగ్రెసు వ్యతిరేకత లేకపోలేదు. పోటీ తీవ్రంగా ఉన్నా, గత ఎన్నికలలో నెల్లూరులోవలెనే ఇప్పుడు కావలిలో శ్రీ కొండయ్య గెలవు భాయమని పెక్కుమంది భావిస్తున్నారు.

జిల్లాలో పదిమందికి ఆకర్షిస్తున్న మరొక సీటు గూడూరు. ఇక్కడ ఇద్దరు ఇండిపెండెంట్లతో శ్రీ సిద్ధయ్యనాయుడు పోటీచేస్తున్నారు. ఇందులో స్థానిక ఎం.ఎల్.సి. కాంగ్రెసు వ్యతిరేకంగా శ్రీ వి. రామచంద్రారెడ్డికి అనుకూలంగా పనిచేస్తున్నారు. జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖరరెడ్డి వారినిపూర్తిగా వ్యతిరేకిస్తున్నారు. శ్రీ సిద్ధయ్యనాయుడు గారికి ప్రజల సానుభూతి అనే సమాధానం విశేషంగా ఉంది. ఇక్కడ పోటీ కులాల స్థాయిలో ఉంది. లక్ష్మీ పనన్నానికి తక్కువ కలదు. గూడూరు టవున్‌పోలింగులోను పల్లెల వూర్లుచేరుగులవని, మంచి మెజారిటీతో నాయుడుగారి విజయం తథ్యమని చాలామంది భావిస్తున్నారు.

జిల్లాలోని మిగిలిన నియోజక వర్గాలను గురించి విడివిడిగా చెప్పడంకంటే, పంచాయితీ సంస్థలకు— స్థానిక ప్రముఖులకు మధ్య పోటీ జోరుగా వుండని చెబితే సరిపోతుంది. పంచాయితీ అధ్యక్షున్ని గ్రామం, సమితి అధ్యక్షున్ని బట్టి ఆ సమితి ప్రాంతంలో బలం తూగుతుందని అంటూనే వేసి చెప్పడం ఉభయత్రా వుంది. కాని అందులో నిజానిజాలు స్థానికులు పార్టీప్రతినిధులుగా చెలామణి అయ్యే [illegible] అయినాయి. శ్రీ త్రివేది అక్కడి [illegible] అయ్యారు.

పోలీసులు జోక్యం చేసుకొని యిద్దరినీ [illegible] లతో, నక్కా, 17 మందిని అరెస్టు చేశారు. పడిన వారిని ఆసుపత్రికి చేర్చారు.

మరొక వార్తాప్రకారం పెట్నాలోని పి. ఎస్.పి. అధ్యాయాన జరుగుతున్న ఎన్నికల సభలో దుండగులు రాళ్ళు రువ్విన ఫలితంగా 34 మందికి గాయాలు తగిలినట్లు తెలిసింది. ప్రజా సోషలిస్టు వర్గాల వారు చెబుతున్నారు.

పై దుండగులు కాంగ్రెసు తాలు చేసుకున్నారనీ, దీని వలన కాంగ్రెసు పార్టీ బాగా దెబ్బ తినగలదనీ పి. ఎస్.పి. వర్గాలు చెబుతున్నారు.

తాలూకా కాంగ్రెసు అధ్యక్షుని మృతి

పొరంగాబాద్, ఫిబ్రవరి 13 : కాంగ్రెసు కార్యకర్తలను తీసుకువెడుతున్న ట్రక్కు పైగా పొయిన ప్రమాదములో తాలూకా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ శివదత్త త్రివేది నిన్న ఇక్కడ మరణించారు. మరి ఇద్దరికి [illegible] అయినాయి. శ్రీ త్రివేది అక్కడి [illegible]

ప్రధాని నియోజకవర్గం

(వ పేజీ తరువాయి)

చేసిన నిర్ణయం ప్రభావము సరోజ ముగ్గురు మంత్రులు పెనుగొండ ప్రాంతాలపై ఉంటుందని అనుకుంటున్నారు. ఇటీవల ప్రధానులను పత్రికా పేరడాన్ని తగ్గి అటు రేడియో ఇకవర్గంలో పర్యటించలేకపోయారు. ఈ పర్యటన రద్దు కావడంవల్ల కాంగ్రెసు వాదులలో కొంత నిస్పృహ కలిగింది.

ఇదేం శ్రీమతి గాంధీ ఈ నియోజక వర్గములో చేసిన పర్యటనవల్ల అసెంబ్లీ అభ్యర్థుల ప్రతిష్ఠత కొంత మెరుగయింది. ఇక్కడి అయిదు అసెంబ్లీ స్థానాలలోను కాంగ్రెసు రెండు, జనసంఘం ఒకటి రెండు, ఎస్.ఎస్.పి.కి ఒకటి ఉన్నాయి.

షాజహాన్‌పూర్‌లో ప్రముఖ హిందూ మహాసభ నాయకుడు అయిన శ్రీ బిష్ణుహరిడాక్టర్ శ్రీమతి గాంధీకి మంచి పోటీ.

నేతాజీ జీవించి ఉన్నాడా, లేదా అనే సమస్యపై శ్రీమతి గాంధీతో కలకత్తా న్యాయవాది శ్రీ గోవే పోటీచేస్తున్నారు. ఈయనకాక మరో నలుగురు ఇండిపెండెంటు అభ్యర్థులు, మహాసభ కమ్యూనిస్టు శ్రీ జగన్‌నీష్‌పోర్ కూడా ఉన్నారు. కాని వీరివల్ల ఎక్కువ చీలిక ఉండదనే భావిస్తున్నారు.

లాల్ బహదూర్ శాస్త్రి పుత్రునికి తీవ్రపోటి

పూర్వాంచల్ నియోజకవర్గంలో శ్రీమతి విజయలక్ష్మీపండిట్ సులభంగానే నెగ్గగలదను కుంటున్నారు. కాని లాల్ బహదూర్‌శాస్త్రి కుమారుడు శ్రీ పరితిష్ శాస్త్రి, అలహాబాద్‌లోఎస్.ఎస్.పి.పాయకుడు శ్రీపారిగాంతో తీవ్రమైన పోటీ ఉంది.

కేంద్రంలో సహాయమంత్రులు, ఉపమంత్రులు ఏడుగురు ఈ రాష్ట్రంనుంచి పార్లమెంటుకు పోటీచేస్తున్నారు. వారణాసి జిల్లా దాంగీపి నియోజకవర్గములో ఉక్కు మంత్రి శ్రీ టి.ఎన్. సింగ్‌తో ఏడుగురు పోటీచేస్తున్నారు. రూపాన్సీలో డాక్టర్ సుశీల నయ్యర్‌తో ముగ్గురు పోటీచేస్తున్నారు.వీరిలో ఒక కమ్యూనిస్టుకూడా ఉన్నారు. ఈ ప్రాంతం కమ్యూనిస్టులకు బలమైనది కావడంవల్ల ఇక్కడ పోటీ తీవ్రంగా ఉంటుంది. గత ఎన్నికలలో డాక్టర్ నయ్యర్‌కు 89,446 వోట్లు రాగా ఆమె ప్రత్యర్థి కమ్యూనిస్టుకు 78,686 వోట్లు వచ్చాయి.

ప్రతాప్‌గఢ్‌నుంచి అయిదుగురిలో పోటీ చేస్తున్న వీదేశారగశాఖ సహాయమంత్రి శ్రీ దినేష్‌సింగ్ తెలికగానే నెగ్గవచ్చునని కుటంటున్నారు.

ఉపమంత్రులలో శ్రీ అహమ్మద్‌మొస్తాఫా రంపూర్‌లో నవాబ్ జాసిజుల్‌ఫికర్‌అలీఖాన్‌తో గట్టి పోటీ ఉంది. మీరట్‌లో సోహన్‌లాల్ కూడా అంత తేలికగా జయపడబడలేదు.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీమతి సుచేత కృపలానీ గోండ పార్లమెంటరీ సీటుకు పోటీ చేస్తున్నారు. తనకు స్వతంత్ర అభ్యర్థి శ్రీ కె. శరీంద్రదత్ రాంపాండేతో పోటీ తాలా జోరుగా ఉంటుంది. రాష్ట్రప్రభుత్వ విధానాలపై గల మిమర్శ, స్థానిక పలుకుబడివల్ల ఇక్కడ ఈమెకు చిక్కులు మరింత హెచ్చుగా ఉన్నాయి.

ముగ్గురు మాజీ కేంద్రమంత్రులు శ్రీ కె.డి. మాలవీయ (దేవరియా—గంజ— బస్తీ) శ్రీ మహావీర్‌త్యాగి (డెహ్రాడూన్), శ్రీ ఎ.పి. జైన్ (కైరానా—సహారన్‌పూర్) కూడా పోటీ చేస్తున్నారు. శ్రీ మాలవీయ స్వతంత్ర నాయకుడు శ్రీ భానుప్రతాప్‌సింగ్‌తో గట్టి పోటీని ఎదుర్కొనాలసి ఉంది. గత ఎన్నికలలో శ్రీ ఎ.పి. జైన్‌పై పోటీచేసిన శ్రీ యశ్‌పాల్‌సింగ్‌తో శ్రీ త్యాగి పోటీచేస్తున్నారు. శ్రీ జైన్‌తో మొత్తం 13 మంది పోటీ చేస్తున్నారు. ఇందువల్ల శ్రీ జైన్‌కు మంచి అవకాశం కనిపిస్తోంది.

జీతంతో డి. ఎ. పోలీసులపై త్వరలో కేంద్రం పరిశీలన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12 : 1957లో జరిగిన భారత కార్మిక 15వ మహాసభలో ఆమోదించిన సూత్రావళి ప్రకారం కేంద్ర ప్రభుత్వోద్యోగులకు వేతనాలు పెంచాలని చేసిన అంశాన్ని, కరవు భత్యాన్ని జీతంతో కలిపే అంశాన్ని త్వరలో ప్రభుత్వం పరిశీలించగలదని తెలుస్తున్నది.

ఈ సమస్యలను యింటిపల జరిగిన జాతీయ సంయుక్త సంప్రదింపుల సంఘం సమావేశంలో చర్చించారు. వీటిని పరిశీలించటానికై వేరు వేరు సంఘాలకు వీటిని సమర్పించారు. ఈ సంఘాలలో కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులు గూడా వున్నారు. సమీప భవిష్యత్తులో జీవన ప్రమాణం తగ్గే అవకాశం ఎంతమాత్రమూ లేనందున కేంద్ర ప్రభుత్వాన్ని జీతంతో కలిపి వేయటం సబబు అని ఉద్యోగుల ప్రతినిధులు భావిస్తున్నారు. కరవు భత్యాన్ని జీతంతో కలుపనందుకు ఉద్యోగులకు పింఛను సౌకర్యాలు తగ్గుతున్నాయని అని గూడా వారివాదం.

ఉద్యోగుల వాదన సబబుగానే వున్నదని ప్రభుత్వం అంగీకరించి నప్పటికీ, ఆర్థిక పరిస్థితి అదుపులోనిచ్చిన మేరకే కరువు భత్యాన్ని జీతంతో కలిపే సమస్యను పరిశీలించాలని భావిస్తున్నది.

వేతనాల గురించి ఉద్యోగుల ప్రతినిధులు వాదిస్తూ, ప్రయోజనం రంగంలో కార్మికులకు లభిస్తున్న వేతనాలకంటే ప్రభుత్వోద్యోగులకు చాలా తక్కువగా వేతనాలు లభిస్తున్నాయని పేర్కొన్నారు. తమ వాదనకు ఉదాహరణగా వారు జువుళికార్మికులను ప్రస్తావించారు. ప్రభుత్వోద్యోగులకు మనూరు 40 రూపాయలు తక్కువగా జీతం లభ్యమవుతున్నదన్నారు.

ఇది యిలా వుండగా ప్రతివారు 3000 కేలరీలు ఆహారాన్ని తీసుకోవాలని యింటిపల తమ అభిప్రాయం వెల్లడించింది.

సంవత్సరానికి ఒక్కొక్కరికి18గజాలవస్త్రాలు అనవరం వున్నదని కార్మికమహాసభ సిఫార్సు చేసింది. పైగా ఆయా ప్రాంతాలలోఅనులలో వున్న యింట్ల అద్దెల దృష్ట్యా కూడా ఆ మహాసభ సిఫార్సు చేసింది.

పి. ఎస్. పి. సభలో రాళ్ళ వర్షం

శ్రీమతి సవితాబాజ్‌పాయ్‌కి తీవ్రంగా గాయాలు

భోపాల్, ఫిబ్రవరి 13 : కార్హాల్ నియోజకవర్గంలోని సెమరియావద్ద ఎన్నికల సభలో [illegible] పై రాయి తగులగా మధ్యప్రదేశ్ ప్రజా సోషలిస్టుపార్టీ సంయుక్త కార్యదర్శి శ్రీమతి బాజ్‌పాయ్‌కి తీవ్రంగా గాయమైంది. రాళ్ళవల్ల మరి అయిదుగురు పి.ఎస్.పి. కార్యకర్తలుకూడా గాయపడ్డారని తెలుస్తున్నది.

అనేక మంది సంఘ విద్రోహశక్తులు కొంత మంది కాంగ్రెసువారితో కలసి పి.ఎస్.పి. నాయకుల ప్రసంగిస్తున్న బహిరంగసభను భగ్నంచేయడానికి యత్నించారని అది విఫలం కాగా రాళ్ళు రువ్వారని తెలుస్తున్నది. శ్రీమతి బాజ్‌పాయ్‌నివెంటనేసికుపతిలోనికి తీసుకుపోయారు. నల్గొండజిల్లా కుంపూర్ నియోజకవర్గంలోని వాల్వాపద్ద పి. ఎస్. పి. పురోగింపుపై సాగుతున్న రాళ్ళదాడి కూడా ఒక మహాసభ సిఫార్సు చేసింది.

తొలిరోజు పోలింగ్

(1 వ పేజీ తరువాయి)

నురు పోటీ చేస్తున్నారు.

పోటీచేసే అభ్యర్థులు: పార్టీవారిగా వివరాలు

111 అసెంబ్లీ స్థానాలలో జరుగుతున్న స్థానాలకి శ్రీ కనుగంటి లక్ష్మీ నరసింహారావు (కాంగ్రెసు) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మిగిలిన 110 అసెంబ్లీ స్థానాలకు పార్టీవారిగా ఈ క్రింది విధంగా అభ్యర్థులు పోటీ చేస్తున్నారు:

కాంగ్రెసు	110
స్వతంత్రపార్టీ	33
ఇండిపెండెంట్లు	149
వామపాద కమ్యూనిస్టు పార్టీ	38
అతివాద కమ్యూనిస్టుపార్టీ	34
జనసంఘం	33
రిపబ్లికన్ పార్టీ	8
ఎస్. ఎస్. పి.	6
పి. ఎస్. పి.	1
మొత్తం	412

రాష్ట్ర పార్టీలు శ్రీ వి. వి. గురుమూర్తి పోటీ చేస్తున్న కైరతాబాద్ నియోజకవర్గం శ్రీ మాకల రామచంద్రారెడ్డి పోటీ చేస్తున్న పోస్టల్ నియోజకవర్గం శ్రీ జేరు రామానాయుడు పోటీ చేస్తున్న కందుకూరు నియోజకవర్గం ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పెద్దిరెడ్డి తమ్మారెడ్డి పోటీ చేస్తున్న వాయిల్లాడు నియోజకవర్గం చేపు 15న పోలింగ్ జరిగే నియోజకవర్గాల జాబితాలో వున్నాయి. కాంగ్రెసు పార్టీకి సంబంధించిన సంతవరకు పై సీట్లు ప్రకటనకు చెందినవే కాంగ్రెసు పార్టీకి గాని, ఇతరులకు గాని కీలక నియోజక వర్గాలుగా పేర్కొన్న జడే పార్వతీపురం, అమలాపురం, నర్సాపురం కావలి, తిరువరం పెదగొండ, అత్తిలి, గన్నవరం, చీరాల,కందుకూరు, కోడుమూరుమొదలైన చోటులకూడా ఆనాడు పోలింగ్ జరుగుతుంది. పార్వతీపురంలో శ్రీ చీకటి వరకు రామానాయుడు కాంగ్రెసు అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. ఆయన రుపాలి వరలో లోక్ పార్టీ నాయకులతో వుండి పిదప కాంగ్రెసులో చేరినట్టి వారు. ఆయనతో ఇండిపెండెంటుగా శ్రీ పరుకాపల్లి లక్ష్మీరాయుడు పోటీ చేస్తున్నారు. ఇంకా కొత్తపల్లి వెంకట రమణారావు (జనసంఘం) వెంకటిరామానాయుడు (స్వతంత్ర), పోటీలోవున్నారు. అనుకాపురంలో శ్రీ సదిం పల్లి రామభద్రరాజు కాంగ్రెసు అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. ఆయనతో పాటు మరి అయిదుగురు అభ్యర్థులు కూడా రంగంలో వున్నారు.

నర్సాపురంనుంచి శ్రీ పరకాల శేషావతారం కాంగ్రెసు అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. ఆయనతో కార్మిక నాయకుడు శ్రీ శేషాద్రి వరదేంపాల ఇండిపెండెంటుగా పోటీ చేస్తున్నారు. శ్రీ వి. వెంకటరత్నం (ఇం) శ్రీ జ. వెంకట సుబ్బారావు (ఇం) శ్రీ బుడితిశేషయ్య (తిప) (శ్రీ రుద్రరాజు సత్యనారాయణరాజు (అతివాద కమ్యూనిస్టు), కూడా ఈ సీటుకు జరుగుతున్న పోటీలో వున్నారు. శ్రీ నాదు వెంకట్రావయ్య పోటీ చేస్తున్న తిరువరం నియోజకవర్గంలోను, శ్రీ ఉప్పాటి లక్ష్మయ్యనాయుడు పోటీ చేస్తున్న పెనుగొండ నియోజకవర్గంలోను నుంచి పోటీ వున్నది.

గన్నవరం సీటు ఇసీవరకు అతివాద కమ్యూనిస్టులది. మారిక్సిస్టు కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య ఇక్కడ నుంచే గెలిచారు. యిప్పుడు అక్కడ శ్రీమతి మానికొండ సూర్యావతి అతివాద కమ్యూనిస్టు అభ్యర్థిగా పోటీ చేస్తోంది. కాంగ్రెసు అభ్యర్థిగా శ్రీ వెలివల సీతారామయ్య పోటీ చేస్తున్నారు. ఇక్కడ కాంగ్రెసు, కమ్యూనిస్టు పార్టీల మధ్య ముఖాముఖి పోటీ జరుగుతోంది. శ్రీ కాకాని వెంకట రత్నం (కాంగ్రెసు), శ్రీ కడియాల వెంకటేశ్వరరావు (ఇండి) పోటీ చేస్తున్న ఉయ్యూరు నియోజక వర్గంలో కూడా ముఖా ముఖి పోటీ ఎర్పడింది.

మంత్రి శ్రీ వెండు రామానాయుడు పోటీ చేస్తున్న కందుకూరు నియోజక వర్గంలో కూడా ము

కృష్ణా జిల్లాకు ఇది పరీక్షా సమయం

ఎన్నికల పరటనలో ముఖ్యమంత్రి హెచ్చరిక
ఇండిపెండెంట్లపై నిశితంగా విమర్శలు

(''ఆంధ్రపత్రిక'' ప్రతినిధి)

విజయవాడ, ఫిబ్రవరి 13— ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి కృష్ణా జిల్లాలో వివిధ నియోజక వర్గాలలో చేసిన పర్యటన నియోజక వర్గ వోటర్లలో అవిశ్వాసం కలిగించి కాంగ్రెసు విజయానికి విఘాతంగా దోహదం చేసింది. అసెంబ్లీకి కాని లోక్ సభకు కాని కాబోయేవారు ఒక్కటే వోటు చేయాలని ప్రబోధించి కాబోయేవారు ఒక్కటే కాంగ్రెసుకు గుర్తు అని స్పష్టం చెయటంలో కాంగ్రెసులోని అనైక్యత కూడా చాలవరకు సడలి కాంగ్రెసు అభ్యర్థుల విజయానికి అనుకూల వాతావరణం కల్పించింది. ముఖ్యమంత్రి కంకిపాడు, గుడివాడ, బందరు, మల్లేశ్వరం నిడుమోలు నియోజక వర్గాలలో పర్యటించారు.

కంకిపాడు

కృష్ణానదికి ప్రక్కగా ప్రవహించే బంగారు కాలువ గట్టుమీద ముఖ్యమంత్రి బృందం కారులో పర్యటన కార్యక్రమం సాగింది. అయితే గ్రామాలన్ని కాలువకు ఆవతిగట్టు మీద ఉండటంతో అందువల్ల పెదపులిపాక, చోడవరం, కేసరదేవిపాలెం, పెద్దూరు, వల్లూరిపాలెం గ్రామాల ప్రజలు బల్ల కట్టు మీదుగా కాలువదాటి ముఖ్యమంత్రికి స్వాగతం ఇవ్వాల్సి వచ్చింది. ముఖ్యమంత్రి రాకకు చాలా ముందుగానే గ్రామ పెద్దలు కార్యకర్తలు ఇరతలి గట్టుకువేరి బారులుగా తీరి త్రివర్ణ పతాకాలతో ముఖ్యమంత్రికి స్వాగతం చెప్పారు. అయితే ముఖ్యమంత్రి వస్తుండగా చూచిన జనసందోహం అవతలి గట్టునుండి చెరువాలికి బల్ల కట్టులో చోటు దొరక్క అనేక మంది పురుషులు స్త్రీలు, వృద్ధులు, యువకులు, బాలబాలికలు కాలవలోనుంచి నడుచుకుంటూ ఎంతో ఉత్సాహంతో వచ్చారు. కొంతమంది పిల్లలను బుజాలమీద కూర్చోపెట్టుకుని కొన్ని గ్రామాలలో కంటూవరకు పిల్లలో కొన్ని గ్రామాలలో బొడ్డువరకు పిల్లలో నడిచి వచ్చారు. ఎండు మిరపకాయల గంపలు నెత్తివపెట్టుకుని నునలమ్మలు రావడం ఆశ్చర్యంగా వుంది. బాలురనేకులు యీలాలు వేసుకుంటూ కేరింతలతో ఈతలు కొట్టుకుంటూ ఇవతలిగట్టు చేరుకుంటే వృద్ధులు కొందరు బర్రెల మీదనే ఎక్కి గట్టుకు చేరుకున్నారు.

తోట్లవల్లూరు

ఎనమలకుదురు, పెదపులిపాక, వల్లూరిపాలెం, వల్లూరు గ్రామాలలో ముఖ్యమంత్రి ప్రసంగించారు.

వల్లూరులో కాలవకు బ్రిడ్జి వుండటం వల్ల ముఖ్యమంత్రి సపరివార సమేతంగా పెద్ద వూరేగింపుతో బ్యాండు మేళాలతో, అవుట్లు మోతలతో ముఖ్యమంత్రి గ్రామాన్ని ప్రవేశించారు.

అక్కడ జరిగిన పెద్ద బహిరంగసభలో శ్రీ తాడికొండ వెంకట సుబ్బారావు స్వాగతం పల్కారు. శ్రీ గుత్తా సత్యనారాయణ ముఖ్యమంత్రికి స్వాగత పత్రం సమర్పించి లంకలో 3000 యకరాలు సాగుకు విద్యుచ్ఛక్తి సరఫరా అవసరమని విశదం చేశారు. కాంగ్రెసు అభ్యర్థికి అఖండ విజయం చేకూర్చగలమని హామీ యిచ్చారు.

అయితే ఈ గ్రామాలలో స్వతంత్ర పార్టీ ప్రభావం కొంచెం ఎక్కువగానే కనిస్తోంది. కాంగ్రెసు పతాక తోరణాలతోపాటు, నక్షత్రం బెండాలు కూడా గ్రామాలంతటిలోను రెపరెపలాడుతూ ఎదురువచ్చాయి. కొన్ని గ్రామాలలో ఉభయ కమ్యూనిస్టుల ప్రభావం తక్కువగానే కనిపించింది. కాంగ్రెసు బెండాలు పట్టుకొని జరుగుతున్న వూరేగింపులు అనేకం చూచి, దీని అర్థం ఏమిటని గ్రామస్తులను అడిగితే అసెంబ్లీకి కాంగ్రెసు లోక్ సభకు స్వతంత్ర అని వివరం చేశారు. ఇక్కడినుండి కరుమూరు, కురుమద్దాలి మీదుగా పామర్రు చేరి అక్కడ మధ్యాహ్నం 2 గంటలకు జరిగిన పెద్ద సభలో ప్రసంగించారు. గుడివాడ అసెంబ్లీ కాంగ్రెసు అభ్యర్థి శ్రీమతి యిరునూరి కమ్మారి ముఖ్యమంత్రికి స్వాగతం యిచ్చింది. లోకసభ అభ్యర్థి శ్రీ వడ్లమాని అంజిబాబు ముఖ్యమంత్రి వెంటనే రోజంతా పర్యటిస్తున్నారు.

బహిరంగ సభలో శ్రీ ఘంటాకృష్ణమూర్తి (ఎం. ఎల్. సి.) స్వాగతం పలికారు. ప్రముఖ అతిథుల కమ్యూనిస్టు శ్రీ పోలారావు పార్టీకి తమ రాజీనామా ప్రకటించారు.

ముఖ్యమంత్రి తమ ప్రసంగంలో ''ఎంతవాడ కమ్యూనిస్టు పార్టీ పాత్ర ఎనిమిదంగా వుంది. భూస్వాములు లేని నెమ్మదే స్వతంత్ర పార్టీతో పొత్తు చేసుకున్నారు. సిద్ధాంతంలో ఆదర్శాలలో కార్యక్రమాలలో అంతా విభిన్నమే. కేవలం వోట్లకొసం కక్కుర్తి తప్పురేయుటే. ఈ అవకాశవాదాన్ని ప్రజలు గుర్తించే వున్నారు. నైనా చైనాలో ఏమి జరుగుతోంది. ఒకరిగొంతులు ఒకరు కోసుకోటం. అభివృద్ధిని కుంటుపడచాలని, ప్రజలలో అనుమానాలు రేపి అరాచకత్వం సృష్టించాలని, అరాచకత్వంలోనుండి నియంతృత్వం. నియంతృత్వం ద్వారా ప్రజలగొంతుకు ఉచ్చులు బిగించాలని వారి ప్రక్రియ అందువల్ల అతివాద కమ్యూనిస్టులను దరికి రాని వ్వనద్దు''

''ఇక మితవాదులున్నారు. వారికొంచెం నయం. రష్యాలో ప్రజలు కష్టపడుతున్నారు. అభివృద్ధిని సాధించుకోగల్గుతున్నారు. అయినా ఏ రాయి లయితే నేం పండ్లూడ కొట్టుకుందేందుకు? ఇతర దేశాలపై అభిమానమను, విశ్వాసమను గల పార్టీకి క్షేమకరి మన దేశంలో స్థానం లేదు. ఇతర దేశాల ఒత్తిళ్లకు లొంగకుండా స్వయం స్వతంత్రంతో ప్రజాస్వామ్య పద్ధతులలో దేశ పురోభివృద్ధిని సాధించగల్గేది కాంగ్రెసు ఒక్కటే. అందువల్ల అసెంబ్లీకి శ్రీమతి కన్నాంబికి, పార్లమెంటుకు శ్రీ వూగంటి అంకినీడుకు వోట చేయవలసిందిగా అర్థిస్తున్నాను.'' అన్నారు.

పెడన

పామర్రునుండి ముఖ్యమంత్రి కొంతసేపు బందరులో ఆగి సాయంత్రం 6 గంటలకు మల్లేశ్వరం నియోజక వర్గంలోని పెడన గ్రామంలో బహిరంగ సభలో ప్రసంగించారు. అభ్యర్థి శ్రీ పి. పద్మజేశ్వరరావు స్వాగతం పలికారు.

బందరు

తరువాత బందరులో జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. దాదాపు పదిహేను, ఇరవై వేల మంది ప్రజలు హాజరైన ఈ సభకు రాజ్యసభ సభ్యులు శ్రీ పూర్ణచంద్రిఖారున్నుడు అధ్యక్షత వహించారు. కాంగ్రెసు అభ్యర్థి శ్రీ లక్ష్మణరావు స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి తమ ప్రసంగంలో ''ఇండిపెండెంటు అభ్యర్థులు అనేక మంది పోటీ చేస్తున్నారు. వీరికి ఒక సిద్ధాంతం, ఆశయం, కార్యక్రమంలేదు. సర్వ స్వతంత్రులు వీరు. వీరికి అనేకమంది ఇతర పార్టీలు అండదండలు అందచేస్తున్నాయి. వీరు గెలిచి ఏమి చేస్తారు. పార్లమెంటులో దేశ భద్రతవంటి ప్రధాన సమస్యలకు వస్తే చైనా దురాక్రమణంటి సమస్య మీద వారేమి చెబుతారు? 5 నిమిషాలు దురాక్రమణ కాదని, మరో 5 నిమిషాలు దురాక్రమణ అని చెబుతారా? లేక 5 నిమిషాలు ఒక పార్టీ సీటులో, ఇంకో 5 నిమిషాలు మరో పార్టీ సీటులో, మరో 5 నిమిషాలు మరో పార్టీ సీటులో కూర్చుంటారా? ఎందుకు వీరు పోటీ చేయటం? వీరిలో ఒక్కరు కూడా గెలవరు'' అని స్పష్టం చేశారు. వీరు తాడు బొంగరంలేని వూడగొట్టిన నాళ్లుగా చిత్రించారు.

నిడుమోలు

తరువాత నిడుమోలు నియోజక వర్గంలోని నిడుమోలు గ్రామంలో ప్రసంగించారు. అసెంబ్లీ అభ్యర్థి శ్రీ కె. సోమేశ్వరరావు స్వాగతం పలికారు. శ్రీ పురి జగన్నాధరావు అధ్యక్షతి వహించారు. శ్రీ మండలి వెంకట కృష్ణారావు ప్రసంగించారు. ముఖ్యమంత్రి తమ ప్రసంగంలో ''గత ఎన్నికలలో కమ్యూనిస్టులు గెలిపించి ఏమి సాధించినవారో? వోటర్లకు తెలుసు. ఈ పర్యాయం కాంగ్రెసుకు అవకాశం ఇవ్వండి. ఏమి సాధించగలడో చూడండి. ఏమి సాధించకపోతే వచ్చే పర్యాయం ఇవ్వవద్దు. యువకుడు, సౌమ్యుడు శ్రీ సోమేశ్వరరావు ఉత్సాహంతో ముందుకు వచ్చారు. ఆయన్ని, పార్లమెంటుకు శ్రీ సైదా అంకినీడు ప్రసాద్‌ను గెలిపించండి'' అని విజ్ఞప్తి చేశారు.

ఉయ్యూరు

కృష్ణా జిల్లా పర్యటనలో ముఖ్యమంత్రి ప్రసంగించిన చివరి సభ ఉయ్యూరు సభ. అన్నిటికన్నా పెద్ద సభ, ప్రధానమైన సభకు దా. ముఖ్యమంత్రి ప్రసంగంలో ''ఉయ్యూరు నియోజకవర్గపు ఎన్నిక ఎప్పుడూ ప్రమాదకరంగానే జరుగుతూ వుంది. శ్రీ కాసాని వోడించాలని గతంలో మూడు పర్యాయాలు ప్రయత్నించి విఫలులయ్యారు. ఇది వరలో ప్రతిపక్షాలు పోటీ చేసేవి. ఇప్పుడు అవన్నీ కలిసి ఒక ఇండిపెండెంటు అభ్యర్థిని అడ్డం పెట్టుకొని చేయని కాదాని పని చాలనేటి అర్థ్యంతో రీతి కృషి చేస్తున్నారు. దీనికి కాంగ్రెసు వారులే కొందరు కంకణం కట్టుకున్నారు. వోటేసే అభ్యర్థి ఒక పార్టీకి చెందినవాడైతే సంతోషిస్తాను. ఆ పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలు, కార్యక్రమాలు ప్రజలకు చెప్పగల్గుతుండేవారు. పాపం రాజకీయ చైతన్యం కల వ్యక్తికైనా వుట్టరేదు. గ్రామ సర్పంచ్ లేదో కూడా అరుగుకు సరిగా తెలియదు.

ఈ ఇండిపెండెంటులకు ఒక్కగుర్తు కాదు. కొబ్బరిచెట్ల పుష్పాలు, పరి కొబ్బరిచెట్ల గుర్తం, పరి కొబ్బరిచెట్ల సైకిల్ ఉన్నాయి. కొబ్బరిచెట్ల మొదలే చెప్పు వుంది. ఒకచోట గుర్తం వుంది. గుడివాడ అయితే బాగా మోసగాళ్లందని ప్రజలభావం అంతా మోసాలనే భావంతో ఈ గుర్తు తెచ్చుకున్నారు. మచిలీపట్నం ఈగుర్తులన్నిటికి గాడిదలు పద్దు. మనకాడిద్దులనేసుకుంటుందాం. ఈ కాడిద్దులే కాంగ్రెసు గుర్తు. ఈ గుర్తు వుంటేనే కాంగ్రెసు. లేకపోతే కాంగ్రెసుకాదు. అందువల్ల వ్యక్తుల ప్రమేయం అనవసరం. రాత్రి వ్యవహారాలు ఎవరికి రావు. కులం, మతం, బంధుత్వం పని చేయని నిష్పక్షపాతం. చెవు కొరికి వ్యవహారం అన్నట్లు

Printed and Published for Nageswara Rao Estates Private Ltd by S Radhakrishna at the Andhra Pateiko Press Gandhi Nagar, Vijayawada-3 Editor : S Sambhu Prasad, Phone : Vijayawada 5667, 5226.

రాజాజీకి గిరాకీ

హైదరాబాద్, ఫిబ్రవరి 13 : రాజాజీ కాంగ్రెసుపై చేసే ఆకర్షణీయమైన విమర్శను ప్రతిపక్షాల అభ్యర్థులు పూర్తిగా వినియోగించుకుంటున్నారు. స్వతంత్రపార్టీ నాయకుని విమర్శనా వాక్యాలను తుదకు కమ్యూనిస్టులు, పబ్లిస్ పార్టీలు, ఇండిపెండెంట్ అభ్యర్థులకూ తమ తమ కరపత్రాలలోను, పోస్టర్లలోను పేర్కొంటున్నారు.

ఒక పోస్టర్‌లో ఒక కుచ్చుటోపీ ధరించుడయిన ఒక ముసలివాని బొమ్మ వేసి, ''కాంగ్రెసుకు వ్యతిరేకంగా చేసే ప్రతి వోటూ, కరువుకాటకాలకు వ్యతిరేకంగా వేసిన వోటే'' అని వ్రాశారు.

మరో పోస్టర్‌లో శ్రీ రాజగోపాలాచారి పోటోవేసి, దానిపై ''భారత దేశంలోని వృద్ధ రాజకీయ నాయకుడు చెప్పేమాటలు ఎదవండి'' అని వ్రాసి, రాజాజీ చేసే విమర్శను ఉదహరించారు.

స్వరాజ్య వార పత్రికలో శ్రీ రాజగోపాలాచారి వ్రాసే వ్యాసాలలోని భాగాలను ప్రతిపక్షాలవారు తమ సభలలో ఉపయోగిస్తున్నారు. గాంధిజీ అనుచరులలో జీవించియున్నవారు ఈయన ఒక్కరే అని ప్రతిపక్షాలవారు రాజాజీని అభివర్ణిస్తున్నారు.

ఫిబ్రవరి 15 న కేంద్ర సచివాలయ సిబ్బంది నిరశనవ్రతం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13: కేంద్ర సచివాలయం తదనుబంధ కార్యాలయాల సిబ్బంది ఫిబ్రవరి 15 వ తేదీనాడు ఉద్యోగం చేస్తూనే ఒక రోజు ఉపవాసం చేయదల్చుకున్నారు. తమ సమస్యలను గుర్తించాలనే కోర్కెపై ఒత్తిడి తెచ్చే నిమిత్తం వారు యీ నిరశనవ్రతం చేస్తున్నారు.

చైనాలో సోవియెట్ వ్యతిరేక ప్రదర్శనలు

రష్యా ప్రస్తుత నాయకత్వంపై తీవ్ర విమర్శ

పెకింగ్‌కాంగ్, ఫిబ్రవరి 12 :

చైనా విద్యార్థులు, దౌత్య ప్రతినిధులపై సోవియట్ ''అత్యాచారాన్ని'' ఖండిస్తూ చైనాలోని పెక్కు ప్రాంతాలలో నేడు సభలు జరిగినవని పెకింగ్ రేడియో నేటి రాత్రి తెలిపింది.

చైనీయులపై సోవియెట్ ప్రభుత్వం అత్యాచారాలకు ప్రతీకారం జరిగి తీరుతుందని ఈ సభలలో ప్రసంగించిన వక్తలు పేర్కొన్నారు.

ఏదో ఒకరోజు సోవియెట్ ప్రజలు విప్లవం జరిపి ప్రస్తుత ''రివిజనిస్టు'' నాయకులను పదవీచ్యుతులను చేయగలరనికూడా వారన్నారు.

ఇది ఇలా ఉండగా తన ముఖ్య అనుచరులైన మదాం మావో, ''పదవోల సంఘం'' అధ్యక్షుడయిన చెన్‌పోటాల విమర్శలకు గురి అయినవారినే మావో సే టుంగ్ ఇప్పుడు చైనా కమ్యూనిస్టుపార్టీ కేంద్ర సైనిక వ్యవహారాల సంఘం, దాని రాజకీయ విభాగంలో సభ్యులుగా నియమించుకున్నట్లు పెకింగ్‌నుంచి జపాన్ పత్రికా విలేఖరులు టోక్యోకు పంపిన వార్తలు తెలుపుతున్నవి.

ఎర్ర సైన్యం ''అంధకారంగా పేర్కొనదగినదాడు, చైనా పీపుల్స్ కాంగ్రెసు అధ్యక్షుడు అయిన మార్షల్ చుహెను, ఉపప్రధాని మార్షల్ వోలుంగ్‌లను పదవీచ్యుతులను చేసిన మావోసెటుంగ్ ఈ పద్ధతిద్వారా మిగిలిన ఎర్ర సైన్యాన్ని కూడగట్టుకోవాలని ప్రయత్నిస్తున్నారు.

అధికారంకోసం ప్రస్తుతం జరుగుతున్న పోరాటంలో ఏ పక్షంనైపు ఉండదానికికూడా ఎర్ర సైన్యం నిరాకరించింది. తమ పక్షం వహించవలసినదిగా మావో సే టుంగ్, ఆయన వర్గానికి చెందిన ప్రముఖ నాయకులు విజ్ఞప్తి చేసినప్పటికీకూడా, శాంతిభద్రతల పునరుద్ధరణ విషయంలో మాత్రమే వారు ఇంతవరకు జోక్యం చేసుకున్నారు.

ఎర్ర సైన్యాన్ని తన ఆదీనం చేసుకునే ఉద్దేశంతో మావోసెటుంగ్ పార్టీ కేంద్ర సైనిక వ్యవహారాల సంఘం ఉపాధ్యక్షుడుగా సియావోహాను నియమించారు. మావో యే ఈ సంఘం అధ్యక్షుడు. తాత్కాలికంగా సైనికాధిపతి లిన్‌పావ్, సైనికసాంస్కృతిక విప్లవ సంఘం డిప్యూటీ డైరెక్టర్‌కాంగ్ షెంగ్‌లకు కూడా పార్టీ కేంద్ర సైనిక వ్యవహారాల సంఘంలో ఉన్నత పదవులిచ్చారు. తమ్మియూ చుకాలవల్ల మావో సే టుంగ్ వారసుడు అయిన రక్షణమంత్రి లిన్‌పియావోకు మరింత బలం చేకూరుతుంది.

సైనిక కేంద్ర రాజకీయ వ్యవహారాల సంఘం డైరెక్టర్ సియావోహు, మరికొందరు సైనికోద్యోగులపై మదాంమావో, వడదేశ సంఘం అధ్యక్షుడు చెన్ పోటాలు ఇటీవల చేసిన విమర్శలకు సైన్యం నిరసన తెలిపింది. ఇందుకుగాను ప్రధాని చౌ ఎన్ లై ఎర్ర సైన్యానికి క్షమాపణ చెప్పుకోవలసివచ్చింది కూడా.

ఇది ఇలా ఉండగా మావో వ్యతిరేకవర్గం వారు టిబెట్ రాజధాని అయిన లాసాలోమావో వర్గ శక్తులను నిరాయుధులను చేశారు. మావోవర్గం తన సైనిక, రాజకీయాధికారాన్ని కోల్పోయిన టిబెట్‌లో, మావో వర్గంవారు తీవ్రమైన ఇక్కట్లకు గురి అవుతున్నటు పెకింగ్‌నుంచి జపాన్ విలేఖరులు పంపిన వార్తలు తెలుపుతున్నవి. ఈ పరిస్థితినుంచి రక్షణకుగాను అదనపు బలగాలు పంపవలసినదిగా లాసా రేడియో కోరుతున్నది.

గత కొద్ది రోజులలోను, సాంఘైలో పోటాప్రభుత్వస్థాపనతప్పనిపించి, చైనాలో మరెక్కడా మావోవర్గంవారు అధికారం స్వాధీనం చేసుకున్నట్లు వార్తలు రాలేదు.

—:o:—

కాంగ్రెసువారి సహకార వ్యవసాయం

లోహియా విమర్శ

ఆగ్రా, ఫిబ్రవరి—13 కాంగ్రెసువారి సహకార వేరే వ్యవసాయం పథకం పూర్తిగా అమలులోకి రాదానికి అయిదువేల సంవత్సరాలు పడుతుందని ఎస్. ఎస్. పి. నాయకుడు రామ్‌మనోహర్ లోహియా మొన్న పేర్కొన్నారు. ఆ పథకం అమలు ఇంతవరకు జరిగిన విధానాన్ని అనుసరించి తాను ఈ విధమైన నిర్ణయానికి రావడం జరిగిందన్నారు.

ఎన్నికల సభలో ప్రసంగిస్తూ, ఒకప్పుడు పండించిన దానికంటే రైతు వేడు పాలు తక్కువగా పండిస్తున్నాడని, అతడు ప్రకృతిపై ఇంకా ఆధారపడి ఉన్నాడని ఆయన పేర్కొన్నారు.

ఎచ్చెర్ల అసెంబ్లీ నియోజకవర్గం

కాంగ్రెస్ అభ్యర్థికి పలువురు ప్రముఖుల మద్దతు

శ్రీకాకుళం, ఫిబ్రవరి 12: ఎచ్చెర్ల శాసన సభాని యోజకవర్గంనుంచికాంగ్రెసు అభ్యర్థిగా పోటీచేస్తున్న శ్రీ నడిమింటి అప్పల నరసు నాయుడును బలపరుస్తూ శ్రీ కాకుళం జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ గొర్లె శ్రీరాములు నాయుడు, షేక్ పుపొమ్మదీపురం సమితి అధ్యక్షుడు శ్రీ టంకాల అక్కలనాయుడు, రణస్థలం సమితి అధ్యక్షుడు శ్రీ జి. సూర్యనారాయణ, ప్రదేశ్‌కాంగ్రెస్‌సభ్యుడు శ్రీ పీల్లా అప్పారావుపాత్రుడు, శ్రీయుతులు గొర్లె అసిరి నాయుడు (పంచం), లక్కిడిపల్లి సూర్యనారాయణదొర (లాదేరు) రెడ్డి తవిటినాయుడు (పంచం), కె. గోపాలకృష్ణ (కమ్మశిగడం) కోనేటి సత్యనారాయణ (కొత్తపల్లి), జి. సత్యనారాయణ (అక్కివలస), పిల్లా సత్యం (చిలకలపాలెం) పిన్నింటి అప్పలనాయుడు (బెజ్జిపురం), పెదనాలిని అచ్చి నాయుడు (బుడుమూరు), రాజాబత్తుల వెంకటేశ్వర్లు (రేపల్లి రాయునిపాలెం), దంటులూరి కృష్ణమూర్తి రాజు (భీమవరం), మరిపెద్ది కూర్మనాయకులు (మురపాక), ముప్పిడి జగన్నాధదొర (తాళ్లవలస), దొండపాటి నారాయణప్పదొర (కుంచెం), గుర్రాల శ్రీరామమూర్తి (బంటుపల్లి), కింతాడి గద్దెయ్య (బుడవలస), తరికుప్పలరామదాసపంతులు (వెంకటాపురం), మాదుగుల ప్రసాదరావు (బొంతల కోమూరు), మాతాఅప్పారావు (ఎర్రవరం), పరవులయ్యన్న రెడ్డి (అజ్జర), బల్లాడ సీతయ్యరెడ్డి, తవిటినాయుడు మూర్యనారాయణ (కుప్పిలి), మజ్జి నాయుడు (కొవ్వలి) మాతాగురుమూర్తి (ఎర్రవరం), రెడ్డి లచ్చినాయుడు (పత్తివాడిపాలెం), బగ్గు అప్పారావు (కొత్తపల్లి) జనపాల లక్ష్మీనారాయణ (గురలపాలెం) వీరభద్రుత్తు కూర్మారావు (కొత్తకోట) పిపిం సూరినాయుడు(కోటి)కొవ్వదలంకసీతారాంనాయుడు ఆర్ల అసిరినాయుడు, లంకస్వామినాయుడు, మహంతి సూర్యనారాయణ, వళ్లి వెంకటప్పడు, కోల్లిరామకృష్ణ పెద్ది వెంకయ్యదొర, వందన దాలినాయుడు, కర్రి సూరన్నాయుడు, మినల సత్యనారాయణ, లంక సూరన్నాయుడు(అందరూ పంచాయితీ అధ్యక్షులు) బక (పకటవలేశారు. తమ గ్రామాలలో కాంగ్రెసు అభ్యర్థి విజయానికి ప్రచారం చేస్తున్నారు.

ఎచ్చెర్ల నియోజకవర్గంనుంచి గత ఎన్నికలలో ఇండిపెండెంట్‌గా గెలిచిన అభ్యర్థి కాంగ్రెస్‌లో చేరి కాంగ్రెసు టికెట్‌కోసం దరఖాస్తుచేశారు. అయితే కాంగ్రెసు టిక్కెట్ రాకపోవడంతో తిరిగి ఇండిపెండెంట్‌గా పోటీచేస్తున్నారు.

ఎచ్చెర్లలో శ్రీ అప్పలనాయుడుతోపాటు డాక్టర్ గుంపనన్నాసిలింగం (జనసంఘం) శ్రీ బల్లాడ హరి అప్పలదొర (ఇండి) శ్రీ దాట్ల అప్పల సూర్యవరవాలరాజు (ఇం) పోటీ చేస్తున్నారు.

ప్రమాదవశాత్తు ప్రధానికి రాయితగిలింది

— హరేకృష్ణ మెహతాబ్ వివరణ

భువనేశ్వర్, ఫిబ్రవరి 13

ఎన్నికల బహిరంగసభలలో ప్రసంగించే వారు ఎన్నికల్ సభలలో దవుర్జన్య చర్యలు జరపడాన్ని జనకాంగ్రెసు నాయకులు డాక్టర్ హరేకృష్ణమెహతాబ్ ఖండించారు.

బహిరంగసభలలో అల్లరులు చేయరాదని, ఎలాంటి జోక్యం లేకుండా ఎన్నికలు జరగాలని కోరారు.

శ్రీమతి ఇందిరాగాంధికి రాళ్లు ప్రమాదవశాత్తు తగిలాయని, అవి ఆమెకు గురిపెట్టి విసరినవికావని ఆయన అన్నారు. అనేక మంది ప్రముఖ నాయకులు ప్రసంగించిన బహిరంగసభలలో రాళ్లు రువ్వడం జరిగిందని, ఇదే మొదటిసారి కాదని ఆయన అన్నారు.

శ్రీ బిజూపట్నాయక్‌పల్ల నిరసనను వ్యక్తపరచడానికి రాళ్లు రువ్వడం జరిగి ఉండవచ్చునన్నారు.

ఒరిస్సాలో ఎన్నికల సందర్భంగా పర్యటించవద్దని తాము జనవరి 26వ తేదీన ప్రధానికి లేఖ వ్రాశామని ఇక్కడ కాంగ్రెసు ఎన్నికల ప్రచారం అదనలయిన వారి చేతులలో ఉందని తెలియజేయడంకూడా జరిగిందని అన్నారు. అయితే తమ సలహాను విస్మరించి శ్రీ బిజూ పట్నాయక్‌కు ఆమె ఆధ్యర్యం ఇచ్చారు.

రాళ్లు రువ్వడం ముందు అనుకున్నవిధంగా జరిగింది. బందోబస్తు ఏర్పాట్లను గురించి తనకు తెలిసినంతవరకు ప్రదర్శకులు రువ్విన రాళ్లు ఏవీ ప్రధానికి అంతగురిగా తగిలేవికావని అన్నారు. రాళ్లు రువ్వడానికి తాను బాధ్యుడ వన్నకాంగ్రెసువాదనను ఆయన త్రోసిపుచ్చారు. ఈ సంఘటనను అదనుగా తీసుకోవడానికి వారు యత్నిస్తున్నారని డాక్టర్ మెహతాబ్ అన్నారు. ఏమీలేనిదే ఎక్కువ ఉద్రిక్తతను నెలకొల్పాలని యత్నించారు. ఈ సంఘటనవల్ల కాంగ్రెసువారు అనుమర్దులని తేలుతున్నది. ప్రధాని ప్రతిపక్షాల దయాధర్మంపై మనజాలవలసి వస్తే ఆమె రాజీనామా చేయాలన్నారు.

సంఘటనను మీరు ఖండిస్తారా అనగా కేవలం ఖండించడం పరిస్థితి చక్కబడదు కాంగ్రెసును ఖండించదలచే ప్రజలను ఖండించే హక్కు తమకు లేదని అన్నారు.

కొంతమంది రాష్ట్ర కాంగ్రెసు నాయకులు రాళ్లు రువ్విన సంఘటనను నిర్వహించారని, దానిని విద్యార్థులపై పెట్టడానికివారు యత్నిస్తున్నారని, వివిధ కళాశాలల విద్యార్థి నాయకులు విస్తృత భువనేశ్వర్ సభలో పేర్కొన్నారు.

అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందం

పశ్చిమజర్మనీ వైముఖ్యం

హాంబర్గ్, ఫిబ్రవరి 13 : అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందానికి, రాజకీయంగా ఐక్యతలో ఉన్న యూరప్ ఖండం కట్టుబడి ఉండవలసిన అవసరములేదని పశ్చిమ జర్మనీ విదేశాంగమంత్రి విల్లీబ్రాండ్ నేడిక్కడ ఒకఇంటర్వ్యూలో స్పష్టంచేశారు.

అణ్వాయుధ వ్యాప్తి నిరోధక ఒప్పందం యూరప్‌కు ఏ విధంగా వర్తించగలదన్న ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ, రాజకీయంగా సమైక్యంతో ఉన్న యూరప్ ఈ ఒప్పందాన్ని కట్టుబడి ఉండవలసిన అవసరంలేదనటంలో తనకెటువంటి సందేహంలేదని ఆయన చెప్పారు.

తాసుఇటీవలవాషింగ్టన్‌లో సంభాషణలు జరిపిన సందర్భంలో అమెరికా రష్యాలు,తలపెట్టిన ఈ ఒప్పందాన్ని గురించి కొంతవరకు తెలుసుకున్నానని, ఒప్పందం పూర్తి వివరాలు తెలిసేంతవరకు పశ్చిమ జర్మనీ దనిపై ఎట్టి నైతికతనిగాని అనుసరించలేదని విల్లీబ్రాండ్ తెలిపారు.

అణుశాస్త్రరంగంలో తాము సాంకేతికముగా చాలావరకు పురోగమించామని, ఒప్పందం తమ కృషికి అవరోధం కలిగించేదిగా ఉండరాదని, ఈ విషయం అమెరికన్లకు కూడా తెలుసునని ఆయన అన్నారు.

—:o:—

మావో పుత్రుడు

టోక్యో, ఫిబ్రవరి 13 : మావో—సే—టుంగ్ మూడవ కుమారుడు 45 సంవత్సరాల మావో ఎన్—లీ సూచే రాష్ట్రంలోని ఒక గ్రామ కమ్యూన్‌లో అగుపించినట్లు పెకింగ్ గోడ వార్తాపత్రికలో ఒకటి పేర్కొన్నది.

మావోకు జీవించిఉన్న కుమారుడు ఇతడు ఒక్కడే అని తెలుస్తోంది. ఈతని తల్లి మావోకు రెండవ భార్య, శ్రీమతి యాంగ్‌కై హువిమోను 1932లో కుమింటాంగ్‌వారు చంపి వేశారు.

పై విషయాలు తెలియజేసిన గోడ వార్తా పత్రికను సాంకేతింబన్ ఉదహరించింది.

ఈ గోడ వార్తా పత్రికలోని పై వార్త పెకింగ్‌లో తీవ్రసంచలనం కలిగించింది.—

ఇంతవరకు మావో కుమారుడు మావో ఎన్—లీ ఆచూకీ బయటపడలేదు.

శ్రీనగర్, ఫిబ్రవరి 13 : కాశ్మీర్‌ప్లెబిసైట్ ఫ్రంట్‌లో ఇరువర్గాల మధ్యన ఇక్కడకు 20 మైళ్ళదూరంలోని త్రాల్ వద్ద నిన్న జరిగిన సంఘర్షణలో అనేక మంది గాయపడినట్లు తెలుస్తున్నది.

టివియస్ వారు అమ్మే ఆటో ఎస్‌సరీలు నమ్మకమైనవి



టివియస్ వారు అమ్మే విడిభాగాలు దీర్ఘకాలపు పరీక్షకు తట్టుకున్నాయని, బస్ లారీ వ్యాపారస్థులకు కారు స్వంతదారులకు తెలుసు.
మీ నిర్వహణ ఖర్చులు తగ్గించుకోండి బాగా పరీక్ష చేయబడి టివియస్ వారు అమ్మే విశిష్టమైన విడిభాగాలను ఉపయోగించండి.

టి. వి. సుందరమ్ అయ్యంగార్ & సన్స్ ప్రైవేట్ లిమిటెడ్
మధురై – తిరుచి – తిరునల్వేలి – పుదుక్కోట్టై – శేలమ్
కోయంబత్తూరు – టవేండ్రమ్.

సుందరం మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్
మద్రాసు – బెంగళూరు – శికింద్రాబాదు (A.P.)

మద్రాస్ ఆటో సర్వీసు ప్రైవేట్ లిమిటెడ్
మద్రాసు – బెంగళూరు.

TVS

టివియస్ వారు అమ్మే నమ్మకమైన విడిభాగాలు :

LUCAS TVS Automobile electrical equipment
Standard Battery
Canara Springs and Leaves
W/L Commercial Wheels
MICO Fuel Injection Parts
BORG & BECK Clutch Spares
TRANCO VALVES
SIRUBBER Engine Mountings and Bushing Kits
TVS Hydraulic Brake System
KAP AUTO PARTS
DOUBLE Precision Parts
ROLON Timing Chains
FRITZ Filter Elements
SMR Tie Rod Ends
BANCO Gaskets and Radiators
Sunfit Machined Auto Parts
CD TVS Compressor and Servos
allite Bulbs
ABC Roller Bearings
FinOlex Auto Cables
HELLA Horns
NBC Ball Bearings
Ap Lubrication Fittings
SUNKAST Clutch Housings and Brake Drums

mas-3959